

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 163, పేజీలు : 12 వెల : 6.50



ఫ్రాన్స్ 'నేషనల్ డే' వేడుకలకు ప్రధాని మోడీ

ప్రపంచ వేద విజ్ఞాన కేంద్రంగా ఎస్‌కెయు 5లో


## లంక భూములపై హక్కు

# సాగుదారులకే

● కేబినెట్ సమావేశంలో నిర్ణయం ● అమరావతి ఆర్-5 జోన్‌లో 47 వేల ఇళ్లు ● వర్సిటీ అధ్యాపకుల రిటైర్మెంట్ 65కు పెంపు ● గండికోట రిజర్వాయర్ నిర్వాసితులకు ప్యాకేజి ● శ్రీసిటీలో కోకోబటర్, పౌడర్ ఫ్యాక్టరీ నిర్మాణం

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** భూమిలేని నిరుపేదలకు అసైన్డ్‌ల్యాండులు, లంక భూములను వాటి సాగుదారులకే కేటాయింపుకు మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. కృష్ణా,గోదావరి లంకభూముల్లో ఇప్పటికే వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు వాటిపై హక్కు కల్పించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కేబినెట్ సమావేశ మందిరంలో మంత్రిమండలి భేటీ జరిగింది. సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌లో 47వేల ఇళ్ల నిర్మాణాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొత్తం 55 అంశాలు అజెండా మంత్రి మండలి సమావేశం జరిగింది. ఆయా అంశాలపై మంత్రిమండలి క్షుణంగా చర్చించింది. మొత్తం 63,191,84 ఎకరాల అసైన్డ్‌మెంట్ ల్యాండ్స్, లంకభూముల విషయంలో 66,111 మందికి పూర్తి హక్కులు కేటాయిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదనపై సిఎం జగన్ మాట్లాడుతూ లంకభూముల సాగుదారులకు పట్టాలు అందిస్తామన్న మన మాటను నిలుపుకుంటున్నామన్నారు. అసైన్డ్ భూములకు సంబంధించి మనం గతంలోఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగానే చర్యలు తీసుకుంటున్నామన్నారు. లంక భూముల సాగుదారులకు పట్టాలను అందించే కార్యక్రమాన్ని త్వరలో అమలు చేస్తామన్నారు. లంకభూములకు సంబంధించి రెవెన్యూ యంత్రాంగం 9,062.39 ఎకరాలకు సంబంధించిన 19,176 దరఖాస్తులను అర్హమైనవిగా గుర్తించింది. ఎ-కేటగిరిలో 475.93 ఎకరాలను, 1,178 మందికి, బి.- కేటగిరిలో 848.22 ఎకరాలను 2,333 మందికి, సీ- కేటగిరిలో 7,73,25 ఎకరాలు 15,665 మందికి ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ భూములకు జిల్లా కలెక్టర్ సంతకంతో పట్టాలు ఇస్తారు. లంకభూముల పంపిణీలో అత్యధికంగా కృష్ణాజిల్లాలో 3,570 ఎకరాలకు సంబంధించి 6,257 మందికి పట్టాలు ఇవ్వనున్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం లంకభూములకు పట్టాలను అందజేస్తోందని సిఎం జగన్ గతంలోనే స్పష్టం చేసారు. ఈ వారంలో మంత్రి మండలి సమావేశం సిఎం జగన్ అధ్యక్షతన జరుగుతుంది, ఈ సమావేశంలో లంకభూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చే దిశలో ప్రతిపాదన ప్రవేశపెట్టి తీర్మానం చేస్తారు. త్వరలో లంకభూములకు సంబంధించి రైతులకు పట్టాలనుఇచ్చే కార్యక్రమాన్ని సిఎం జగన్ చేపడతారు. లంక భూములసాగుదారులకు గతంలో మనం ఏమైతే హక్కులు ≫2



## ఎన్నికలు వస్తున్నాయి..

## సిద్ధంకండి: సిఎం

**విజయవాడ,జులై12 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో తొమ్మిదినెలల్లో ఎన్నికలు వస్తున్నాయని, సిద్ధపడాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. బుధవారం మంత్రి మండలి సమావేశం తరువాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ జగన్న సురక్షణను గమనించాలన్నారు. రాష్ట్రంలో నిర్దేశిత షెడ్యూల్ మేరకు ఎన్నికలు జరుగుతాయన్నారు. మన లక్ష్యం 175/175 ఇందుకుఅనుగుణంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలన్నారు. ఎన్నికలకు ఇంకా మిగిలి ఉన్నది తొమ్మిది నెలలేనన్నారు. ఈ తొమ్మిది నెలలు మనం కష్టపడితే మన అనుకున్న లక్ష్యాలకుఅనుగుణంగా పూర్తిస్థాయి గెలుపు మన దేనన్నారు. ఉద్యోగుల వేతనాల సవరణ కోసం కమిటీ వేసామన్నారు. లంక భూములు, అసైన్డ్ ≫2

## అధికారంలోకి వచ్చాక

# సంపద సృష్టిస్తాం సంక్షేమం సాధిస్తాం..



రాష్ట్రానికి విభజన నష్టం కంటే వైఎస్సార్సీతో జరిగిన నష్టం ఎక్కువ

జల్లికట్టుకోసం తమిళనాడు ఏకమైంది రాష్ట్రంకోసం మనం కాలేమా?

రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడతా..

మీడియాతో ఇష్టాగోష్టిలో మాజీ సిఎం చంద్రబాబు

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన సమయంలో ప్రజలు బాధను అనుభవించారి, రాష్ట్రం కూడ నష్టపోయిందని, కానీ రాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టం కంటే వైఎస్సార్సీ పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని టిడిపి అధినేతచంద్రబాబునాయుడు అన్నారు. సిఎం జగన్ మూర్ఖపు నిర్ణయాలకు రాష్ట్రం బలైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. జగన్ తన అసమర్థతతో పోలవరంను, కక్షతో అమరావతిని నాశనం చేశారని అన్నారు.. దీని వల్ల అంతిమంగా నష్టపోయింది రాష్ట్రం, ప్రజలే అన్నారు.. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, పాలనా పరమైన వ్యవహారాలు, ప్రజల సమస్యలు, టిడిపి నిర్వహించబోయే కార్యక్రమాలపై తన ఆలోచనలను పంచుకున్నారు..

**మహిళ జీవితాలు మార్చేలా మహాశక్తి':**

మహానాడులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ప్రకటించిన పథకాలను మరింతగా ప్రజల్లో తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. ఇప్పటికే బస్సు యాత్ర నడుస్తోందని, మహిళలకు ప్రకటించిన పథకాలపై ప్రత్యేకంగా ప్రచార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈనెల14న పార్టీకార్యాలయంలో మహాశక్తి కార్యక్రమంపై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చంద్రబాబు తెలిపారు.. బస్సులు, కార్లు ద్వారా మహిళా నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు పర్యటనలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగా వేలాది గ్రామాల్లో డోర్‌టుడోర్ ప్రచారం ఉంటుందని అన్నారు. అన్ని అంశాలు చర్చించి మహిళలకు సంబంధించిన 'తల్లికి వందనం', 'మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం', 'ఆడబిడ్డ పథకం కింద నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాలు ప్రకటించినట్టు ≫6

## వలంటీర్ల జీతం రోజుకు

# 164 రూపాయలా?

వారి పరిస్థితిపై విచారం వ్యక్తం చేసిన పవన్

వలంటీర్లలో కొందరు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారు

లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారు

తాడేపల్లిగూడెం బహిరంగసభలో జనసేనాని

**తాడేపల్లిగూడెం, జులై12,ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లను వదలలేదు. వారాహి విజయ యాత్ర రెండో విడతలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ఎస్.వి.ఆర్. సర్కిల్‌లో బుధవారం రాత్రి జరిగిన బహిరంగ సభలో వారాహి వాహనంపైనుంచి పవన్ ప్రసంగించారు. వలంటీర్‌కు ప్రభుత్వం ఇచ్చే ఒక రోజు జీతం 164 రూపాయలు 38 పైసలు బూమ్ బూమ్‌కు ఎక్కువ...ఆంధ్రా గోల్డ్‌కు తక్కువ... అంటూ మద్యం ధరలతో పోల్చి చెప్పారు. వలంటీర్లు తనకు సోదర సమానులని అన్నదమ్ములు, అక్కా చెల్లెలు లాంటివారు, ఇపుడు వస్తున్న రూ.5 వేలకు మరో రూ.5 వేలు వేసి ఇచ్చే మనసున్న వాడిని...అంటూనే మరోవైపు వలంటీర్లలో పుచ్చులు, కుళ్లిపోయిన వ్యక్తులు, క్రిమినల్స్ ఉన్నారంటూ తీవ్ర స్థాయిలో విమర్శించారు. వలంటీర్లు అనే గద్దల కాళ్లు కింద జనం కోడి పిల్లల్లా నలిగిపోతున్నారని పేర్కొన్నారు. ఏ వలంటీరు అయినా ఇబ్బంది పెడితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లండి, జనసేనను ఆశ్రయించండి అంటూ పిలుపు ఇచ్చారు. వలంటీర్లు ఇళ్లలో రెక్కీ చేస్తున్నారంటూ పవన్ తీవ్రమైన వ్యాఖ్యలు చేసారు. ఒంటరి ఆడ పిల్లలను టార్గెట్ చేస్తున్నారని, పెద్దలు ఇంట్లో లేని సమయంలో వెళ్లి వాళ్లను లొంగదీసుకుంటున్నారని, లొంగకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారని వాలంటీర్లునుద్దేశించి పవన్ తీవ్రమైన



తాడేపల్లిగూడెం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్

ఆరోపణలు చేసారు. తిరుపతిలో ఎర్ర చందనం స్మగ్లింగ్, గుంటూరులో రౌడీయిజం, మద్యం అక్రమ రవాణా వంటి కేసుల్లో వలంటీర్లు పట్టుబడ్డారని ఉదహరించారు. జగన్ మాట్లాడితే నేను హైదరాబాద్‌లో ఉంటున్నానంటాడు, మరి వలంటీర్లు ద్వారా సేకరించిన ఈ రాష్ట్ర ప్రజల మొత్తండేటా హైదరాబాద్ నానక్ ≫2

## ఎపి పిఆర్సీ చైర్మన్‌గా మన్మోహన్‌సింగ్

**విజయవాడ,జులై12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు 12వ పేస్కేలు సవరణకు సంబంధించి కమిటీని నియమిస్తామని వాగ్దానం చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు 12వ పీఆర్సీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ కమిటీకి చైర్మన్‌గా విశ్రాంత ఐఎఎస్ అధికారి మన్మోహన్‌సింగ్‌ను నియమిం చింది. ఏడాదిలోగా పీఆర్సీసీ వివిధ అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొంది, వివిధ ప్రభుత్వశాఖలు, కేటగిరిలకు చెందిన ఉద్యోగులందరి వివరాలు, వారికి సంబంధించిన అంశాలతో పాటు స్థానికంగా ఉన్న పరిస్థితులు, కరువు భత్యంపై అధ్యయనం చేసిన తరువాత సిఫార్సులు చేయాలని పీఆర్సీకి ప్రభుత్వం సూచించింది.

ఉద్యోగుల వేతనాల పెంపు ఇతర సదుపాయాల కల్పన తదితరంశాలపై పీఆర్సీ పరిశీలన చేస్తుంది. 12వ పీఆర్సీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చేసారు. ఈ క్రమంలో వారిని మంత్రుల కమిటీ ద్వారా చర్చలకు పిలిచిన ప్రభుత్వం పీఆర్సీ ఏర్పాటుకు అంగీకరించింది. ఈ కమిటీకి సంబంధించిన పలు వివరాలను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.



అందించేందుకు కేంద్రం వ్యూహం

మిగులు రాష్ట్రాలు ఎపి, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా

కొన్ని రాష్ట్రాల్లో రూ. 250 దాటిన ధర

## తక్కువ ధరకే టమాటా!

**న్యూఢిల్లీ, జులై 12:** దేశవ్యాప్తంగా టమాటా ధరలు మండిపోతున్నాయి. అన్ని రాష్ట్రాల్లో దాదాపు కిలో టమాటా ధర రూ.150 నుంచి రూ.200 పలుకుతోంది. కొన్ని ప్రాంతాల్లో అయితే రూ. 250 కంటే అధిక ధరకు టమాటాను విక్రయిస్తున్నారు. అయితే ఇటీవల భారీగా పెరిగిన చికెన్ ధరలు, నేల చూపులు చూడటంతో కిలో చికెన్ రూ.150 నుంచి రూ.180 మధ్య అమ్ముతున్నారు. దీంతో చికెన్ కన్నా టమాటానే ఎక్కువ ధర ఉందని నెటిజన్లు ట్రోల్స్ చేస్తున్నారు. అటు ప్రతిపక్షాల నుంచి కూడా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టమాటా ధరలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం, టమాటా ధరలను తగ్గించి అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతోంది. అయితే ఈ టమాటా పంటను ప్రభుత్వం అధిక సంఖ్యలో సేకరించి సబ్సిడీ మీద వినియోగదారులకు అందించాలని కేంద్రం నిర్ణయం తీసు ≫2



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్

## 'చంద్రయాన్'కు

# కౌంట్‌డౌన్

రేపే ముహూర్తం, షార్‌లో తుది ఏర్పాట్లు

పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), జులై 12 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని వైపు దూసుకెళ్లే సమయందగ్గరపడింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇక్కడి సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి గురువారం మధ్యాహ్నం 2.35 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. ఈ కౌంట్‌డౌన్‌లో అన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలను సరిచూసుకొని ఇంధనాన్ని నింపే ప్రక్రియ కొనసాగిస్తారు. ద్రవ ఇంధన దశ, అతి శీతల క్రయో ఇంధన దశను నింపడం ముగించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు.

ఇందుకు సంబంధించి శాస్త్రవేత్తలు షార్‌లో ఎంఆర్ఆర్, ఎల్ఎబి సమావేశాలు నిర్వహించారు. లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి జితేంద్రప్రసాద్‌తో పాటు పలువురు విఐపిలు వస్తున్నట్లు తెలిసింది. ఇస్రో చైర్మన్ ఎస్. సోమ నాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలావుంటే ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఇస్రో విడుదల చేసిన వీడియోలో అత్యద్భుత దృశ్యాలు ఉన్నాయి. రైలు పట్టాల వంటి దారిలో రాకెట్ లాంచ్ ప్యాడ్‌కు వెళ్లే సమయాన దూరంగా ఉన్న తాటిచెట్లు కూడా ఈ దృశ్యాలలో కనిపించి కనువిందు చేశాయి.

చంద్రయాన్-3లో ప్రయోగించే ల్యాండర్, రోవర్‌లు చంద్రునిపై దిగినప్పుడు జరిగే ప్రక్రియను కూడా ఊహాచిత్రాలలో పొందుపరిచారు. రాకెట్ శీర్షభాగాన చంద్రయాన్-3ని అమర్చిన ప్రదేశాన్ని కూడా గ్రాఫిక్స్‌లో ఉంచారు. మొత్తంమీద రాకెట్ ప్రయోగ సన్నాహాలలో శాస్త్రవేత్తలు తలమునకలై ఉంటే, ఇప్పటికే ప్రసార మాధ్యమాల ద్వారా చంద్రయాన్-3 గురించిన సమాచారం ఎప్పటిక ప్పుడు దేశ ప్రజలు తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీహరికోటలో ఈ రాకెట్ ప్రయోగానికి ≫2

## మదనపల్లెలో రైతు దారుణ హత్య

కాళ్లు, చేతులు కట్టేసి హతమార్చిన వైనం

నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు


**మదనపల్లెక్రైం, జులై 12 ప్రభాతవార్త :** రైతు దారుణ హత్యకుగురైన సంఘటన మదనపల్లెలో మంగళవారం రాత్రి చోటు చేసుకొంది. రైతుకు కాళ్లు, చేతులు కట్టేసి గొంతు నులిమి హత్య చేశారు. వివరాలిలావున్నాయి. మండలంలోని కొండామర్రిపల్లె పంచాయితీ బోడిమల్ దిన్నెకు చెందిన మంచూరి రాజారెడ్డి అలియాస్ రాజశేఖర్‌రెడ్డి(60)రైతు ఇతనికి భార్య జ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా మంగళవారం సాయంత్రం పాలు పితికి సమీపంలోని పాల కేంద్రానికి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో డిపోలో పాలు పోసిన అనంతరం రాత్రి 8గంటల సమంయలో తిరిగి ఇంటికి బయలుదేరాడు. దారిలో చెరువు మొరవ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కాళ్లు, చేతులు కట్టేసి గొంతుకు టవల్ బిగించి హత్య చేసి ఉండడాన్ని స్థానికులు గుర్తించి బాధిత కుటుంబ సభ్యులకు, తాలూకా పోలీసులకుసమాచారంఅందించారు. సిఐ సత్యనారాయణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ≫2

## ఆలయ అర్చకులకు

# ఇక 'నో' రిటైర్మెంట్

కేబినెట్ సమావేశంలో నిర్ణయం

**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలో భూముల కుంభకోణంపై మరో మారు విచారణ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకు న్నట్లు ఏపీ సమాచార,పౌర సంబంధాల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్పష్టం చేసారు. ఏపీ మంత్రి మండలి సమావేశా లను ఆయన బుధవారం మీడియాకు వివరిస్తూ విశాఖ ల్యాండ్ స్కామ్‌కు సంబంధించి సిట్ ఇచ్చిన నివేది కను మంత్రి మండలి ఆమోదించిందన్నారు, దేవాలయాల్లో అర్చకులకు శాశ్వతంగా పనిచేసే అవకాశం కల్పించామన్నారు. వారికి ఇక ఉద్యోగ విరమణ ఉండదన్నారు. అందుకు అనుగుణంగా చట్టాన్ని సవరించనున్నామన్నారు. దీంతో పాటు కొన్ని ఆలయాల అర్చకులకు వేతనాలు పెంచుతామన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావాసం కోసం ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విభాగం ఏర్పాటు చేసామన్నారు. అంతేకాకుండా ఈ విభాగంలో పోస్టుల భర్తీ చేస్తామన్నారు. సిఎం జగన్ ప్రతిపాదించిన తీర్మానాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లాల్లో 13 డిప్యూటీ కలెక్టరుల పోస్టులను ఏర్పాటు చేస్తామన్నారు. ఎపి లోని అయిదు కొత్త వైద్య కళాశాలల్లో



706 పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బోధన కోసం 480 పోస్టుల భర్తీచేస్తామన్నారు. ఇందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. సున్నా వడ్డీ కింద రూ.1,350కోట్లు, జగనన్న విదేశీ విద్య తదితర పథకాలకు ఆర్థిక సాయం అందించేందుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు,.20 యేళ్ల హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 22ఏలో ఉన్న ఇనాం భూముల విషయంలో హక్కులు కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 20 ఏళ్లగా హక్కులు లేని అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూన్నట్లు తెలిపారు.



భారత్‌లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెటి బుధవారం కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌తో భేటీ దృశ్యం

# సుప్రీంకోర్టు జడ్జిలుగా జస్టిస్ భూయాన్, జస్టిస్ భట్

**న్యూఢిల్లీ, జులై 12:** తెలుగు రాష్ట్రాలతో సంబంధం ఉన్న ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులు సుప్రీంకోర్టు జడ్జిలుగా నియమితులయ్యారు. ప్రస్తుత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఎస్.వెంకటనారాయణ భట్‌లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం కొలీజియం చేసిన సిఫారసు మేరకు వీరి నియామకాన్ని రాష్ట్రపతి ఖరారు చేశారు. వీరి నియామకంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ బుధవారం ట్వీట్ చేశారు. తాజా నియాకాలతో సుప్రీంకోర్టుకు మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 34 కాగా, ప్రస్తుతం 30 మంది జడ్జిలు మాత్రమే పనిచేస్తున్నారు. ఇంకా నాలుగుపోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే వీరిద్దరూ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత సుప్రీంకోర్టులో పనిచేసే న్యాయమూర్తుల సంఖ్య 32కి చేరుకోనుంది. జస్టిస్ ఉజ్జల్ భూయాన్ 2011 అక్టోబర్ 17న గువాహటి హైకోర్టు న్యాయ మూర్తిగా నియమితులయ్యారు. ఆ హైకోర్టు నేపథ్యం ఉన్న న్యాయమూర్తుల్లో ఆయన అత్యంత సీనియర్. 2022 జూన్ 28 నుంచి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తు న్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం సేవలు అందించిన జస్టిస్ భూయాన్ న్యాయరంగా నికి సంబంధించిన విభిన్న అంశాలపై విశేష అను భవం సంపాదించారు. ట్యాక్సేషన్‌లాలో ప్రత్యేక నైపుణ్యం పొందారు. ఆయన బాంబే హైకోర్టు న్యాయమూర్తిగానూ సేవలందించి ట్యాక్సేషన్‌తో పాటు విభిన్నరంగాలకు సంబంధించిన కేసులను విచారించారు. మంచి గౌరవం, నిబద్ధత, సమర్థత ఉన్న న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అని ఇటీవల సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. జస్టిస్ వెంకటనారాయణ భట్ 2013 ఏప్రిల్ 12న ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆ హైకోర్టు నేపథ్యం ఉన్నవారిలో ఆయన అత్యంత సీనియర్ న్యాయమూర్తి. 2022 ఆగస్టు నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సుప్రీంకోర్టులో ప్రాతినిథ్యం లేదు. 2019లో మార్చిలో జస్టిస్ భట్ కేరళ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2023 జూన్ 1 నుంచి ఆ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తూ వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, కేరళ హైకోర్టుల న్యాయమూర్తి, ప్రధాన న్యాయమూర్తిగా ఆయన న్యాయరంగానికి సంబంధించిన వివిధ శాఖల్లో విస్తృత అనుభవంగడించారు. విభిన్న కోణా లను స్పృశిస్తూ రాసినతీర్పులు ఆయన న్యాయ చతురత, సామర్థ్యాన్ని చాటిచెబుతాయి.

# సాగుదారులకే

≫ కల్పిస్తామన్నామో వాటినన్నింటిని అమలు చేస్తామన్నారు. శ్రీకాకుళం జిల్లా భావనపాడు- మూలపేట పోర్టు నిర్మాణం కోసం రూ.3,880 కోట్లు రుణాన్ని పవర్ ఫైనాన్ కార్పొరేషన్ ద్వారా తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదించింది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రిమండలి అనుమతినిచ్చింది. ఇందులో కడప జిల్లాలో 3314,93 మిలియన్ యూనిట్లు కరెంటు ఉత్పత్తి లక్ష్యంగా జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జిలిమిటెడ్ పరిశ్రమ,కడప జిల్లాలో 3314,93 మిలియన్ యూనిట్లు కరెంటు ఉత్పత్తి లక్ష్యంగా జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జిలిమిటెడ్ పరిశ్రమ,నంద్యాల జిల్లా కోటపాడులో హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ 225 మెగా వాట్లసోలార్,150 మెగా వాట్ల విండ్ పవర్ ఉత్పతి పరిశ్రమలు , అన్నవరంలో రూ.525కోట్లు పెట్టుబడితో మేఫెయిర్ హోటళ్ళు నిర్మాణం తిరుపతి పేరూరులో రూ.218 కోట్లతో హయత్ ఇంటర్ నేషనల్ హోటళ్ళు,విశాఖ అచ్యుతాపురం సమీపంలో హిందుస్తాన్ కోకాకోలా బెవరెజెస్ ,తిరుపతి వరదాయపాలెం మండలం కువ్వకోలిలో సీసీఎల్ ఫుడ్స్,నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో రూ.230కోట్లు ఎడిబుల్ ఆయిల్ ఫ్యాక్టరీ,తిరుపతి జిల్లా శ్రీసిటీలో కోకో బటర్,పౌడర్,మాస్ తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు మంత్రి మండలి ఆమోదం లభించింది.అన్నమయ్య జిల్లా వేంపల్లి వద్ద జిందాల్ న్యూ ఎనర్జీ పంపెడ్ స్టోరేజీ ఫ్యాక్టరీకి, టిడ్కో కాలనీల్లో 260 ఎకరాలను విక్రయించడంతో పాటు హడ్కో నుంచి రూ.750 కోట్లు రుణంగా తీసుకున ప్రతిపాదనకు మంత్రి మండలి అనుమతినిచ్చింది.గండికోట రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.454 ప్యాకేజీ మంజూరు ఆమోదం తెలిపింది.1966 రెవెన్యూ గ్రామాల్లో ఎస్సీలకు స్మశాన వాటికలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.ఈ విషయంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఈ విషయంలో మనం ఒక స్పష్టమైన వాగ్దానం చేసామన్నారు.కచ్చితంగా ఇచ్చిన మాటను నిలుపుకుంటున్నామన్నారు. వివాదస్పదంగాని భూములను రెవెన్యూ అధికారులు పరిశీలించి, ప్రతిపాదన చేసిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.స్మశాశన వాటికలకు సంబంధించి మరిన్ని గ్రామాల్లో భూములు కేటాయించే దిశలో చర్యలు ఉంటాయన్నారు,రాష్ట్ర విభజనకు ముందు ల్యాండ్ పర్చేజీ స్కీం కింద దళితులకు ఇచ్చిన 16,21 ఎకరాలకు సంబందించి వారు కట్టాల్సిన రుణాలను మాఫీ చేసింది,వారికి భూములపై పూర్తి హక్కులు కల్పించింది.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన 22(ఎ)లో ఉన్న భూములను నిషిద్ద జాబితా నుంచి తొలిగింపుకు ఆమోద ముద్ర తెలిపింది.వైఎస్సార్ సున్నా వడ్డీ ఈ పథకం అమలుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి వచ్చిన క్లియరెన్స్‌తో అమరావతి సీఆర్డీఏలో 47వేల ఇళ్లనిర్మాణానికి మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాల యాల స్థాయిలో శాశ్వత అధ్యాపకు పదవీ విరమణ 65 ఏళ్లకు పెంచేందుకు కేబినేట్ నిర్ణయం తీసుకుంది. జూలైలో చేపట్టబోయే పలు సంక్షేమ పథకాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఈ నెల21వ తేదిన నేతన్న నేస్తం కింద లబ్దిదారులకు నిధుల జమ, ఈ నెల 26వ తేదిన సున్నా వడ్డీ కింద డ్వాక్రా మహిళలకు డబ్బు జమ చేయనున్నారు.జగనన్న సురక్ష అమలుపైనా మంత్రిమండలిలో ప్రస్తావనకు వచ్చినప్పుడు ఈ కార్యక్రమం ద్వారా అద్భుత ఫలితాలు సాధించడం పట్ల సిఎం జగన్ హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఇప్పటి వరకు 6,424 క్యాంపులు నిర్వహిస్తే 86,16,887 గృహాల సర్వేచేసి ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. ఫలితంగా 27,87,188మందికి అవసరమైన ధృవీకరణ పత్రాలు అక్కడిక్కడే సచివాలయాల ద్వారా అందిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నార న్నారు. మనం మంచిచేస్తున్నాం, ప్రజలు మనల్ని వెన్నంటేఉంటారన్నారు. రైతులకు మనం కీలక ప్రాధాన్య తను ఇస్తున్నామన్నారు.ప్రతి అంశంలోను మన నిర్ణయాలు ప్రజలకు మంచి చేసేవిగా ఉండాలన్నారు.

# 'చంద్రయాన్'కు కౌంట్‌డౌన్

≫ సంబంధించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్**

చంద్రుని దక్షిణ ధ్రువంపై విభిన్న పరిశోధనలు చేసేందుకు ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 ఉపగ్రహం ఆగస్టు 23న సాఫ్ట్ ల్యాండింగ్ జరిగే విధంగా శాస్త్రవేత్తలు ప్రణాళిక రూపొందించారు. 39రోజుల ప్రయాణం అనంతరం ఈ చంద్ర యాన్-3 చంద్రుని వద్దకు చేరుకుంటుంది. గతంలో సాఫ్ట్ ల్యాండింగ్ జరగకపోవడం వల్లనే చంద్రయాన్-2 ప్రయోగం చివరి క్షణంలో విఫలమైంది. అయితే అప్పట్లో ఆ ఉపగ్రహంతో ప్రయోగించిన ఆర్బిటర్ మాత్రం ఆశించిన స్థాయిలో పనిచేసి చంద్రుని చుట్టూ కొన్ని పరిశోధనలు చేసి శాస్త్రవేత్తలకు అందించింది. అంతకుముందు చంద్రయాన్-1లో ప్రయోగించిన ఆర్బిటర్ మూన్ ఇంపాక్ట్ ప్రోబ్ వల్ల కూడా కొంత పరిశోధన జరిగింది. ఈసారి పరిశోధనలో చంద్రునిపై గతంలో ఏ దేశం కూడా శోధించని రీతిలో విలువైన సమాచారం అందిస్తుందని నమ్ముతు న్నారు. ఇందుకు గాను శుక్రవారం మధ్యాహ్నం జరిగే ప్రయోగం తర్వాత కొన్నిరోజుల పాటు వేచి చూడక తప్పదు. మన శాస్త్రవేత్తలు, ఇతర దేశాల అంతరిక్ష ప్రయోగశాలల నుంచి కూడా ఈ సారి సహకారం సహకారం తీసుకుంటూ ముందుకు పోతున్నారు. గ్రహాలపై పరిశోధనలు కేవలం ఖర్చులతో కూడుకు న్నవని కొంతమంది అంటున్నప్పటికీ వాటివల్ల మన పరిజ్ఞానం ఇతర దేశాలకు ఏమాత్రం తీసిపోదని చాటిచెప్పడంకూడా ఒకకారణంగా పలువురు అంటు న్నారు. నిజంగానేఅటువంటి పూర్తిస్థాయి పరిశోధన జరిగి మనకీర్తి ప్రపంచ దేశాలకు చాటిచెప్పాలని ప్రజలు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.



బుధవారం మహారాష్ట్ర ఆర్టీసి బస్సు నాసిక్ జిల్లాలో ఒక లోయలోకి పడిపోయిన దృశ్యం

# సిద్ధంకండి: సిఎం

≫భూములు సాగుదారులకు అందిస్తామన్నారు. పిచ్చిపట్టినట్లు విపక్షాల నాయకులు మాట్లాడుతు న్నారు. మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్ర చారం చేస్తున్నాయన్నారు. ఆఖరికి వలంటరీ వ్యవస్థపైన విమర్శలు చేస్తున్నారు.అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు.అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే, దానికి కారణం చేస్తా మన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామ న్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావిత మైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు, జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తు గడలు వేస్తుంటారన్నారు. వాటిని కుడా సమన్వ యంతో తట్టుకోవాలన్నారు. ఎన్నికలకు ఇంకా 9 నెలలు కాలం ఉందనే అలసత్వం లేకుండా ప్రజా సంక్షేమంకోసం కృషి చేయాలన్నారు. వారితో కలిసి పనిచేయాలన్నారు. ప్రజలను మనం ఒన్ చేసుకో వాలి, వాళ్లు మనలను ఒన్ చేసుకోవాలన్నారు. తొమ్మిది నెలలు పాటు కష్టపడండి,మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు.జనంతో కలిసి ఉండటానికి,వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించండి.మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు.గడప,గడపకు కార్యక్ర మంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచిచొరవ చూపించారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు.ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామ న్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలిగా మన్నారు.10వేల మంది ఒప్పంద ఉద్యోగులకు క్రమబద్ధీకరించామన్నారు.మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అయిన ప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే,దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామ న్నారు. చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. మనం ఇప్పటికన్నా మంచి ప్రభావిత మైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు,జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన,చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తు గడలు వేస్తుంటారన్నారు.వాటిని కుడా సమన్వ యంతో తట్టుకోవాలన్నారు.

# తక్కువ ధరకే టమాటా!

≫ కుంది. ధరల తగ్గింపు చర్యల్లో భాగంగా అధికంగా టమాటాలను పండించిన రాష్ట్రాల నుంచి పంటను సేకరించనున్నారు. దీనికోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ చర్యలు చేపట్టింది. టమాటా పంటను కొనుగోలు చేయాలని నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెట్ ఫెడరేషన్ నాఫెడ్, నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్‌లకు ఆదేశాలు జారీ చేసింది. అయితే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లోని రైతులు టమాటా పంటను పండిస్తారు. మిగతా రాష్ట్రాలతో పోల్చితే మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉన్న అన్నదాతలు ఎక్కువగా టమాటా పంటను వేస్తారు. దేశంలో వినియోగించే టమాటా పంటలో దాదాపు 58 శాతం టమాటాలు ఈ మూడు రాష్ట్రాల నుంచి వస్తాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్‌ల నుంచి టమాటా పంటను భారీగా సేకరిం చాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో టమాటా ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల్లో టమాటా ధర మరింత ఎక్కువగా ఉంది. ప్రస్తుతం అక్కడ భారీగా వర్షాలు, వరదలు వస్తుండటంతో అక్కడి పరిస్థితులు చాలా దారుణంగా తయారయ్యాయి.

దీంతో దేశ రాజధాని ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో టమాటాలను తక్కువ ధరకు విక్రయించనున్నారు. ముఖ్యంగా ఢిల్లీ ఎన్‌సిఆర్ ప్రాంతంలో భారీగా ధర పలుకుతున్నందున అక్కడి వినియోగదారులకు తక్కువ ధరకు టమాటాను అందించాలని నిర్ణయించారు.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 782562 | 1st Prize Rs.100000/- 236799 |
| 2nd Prize Rs.7000/- 70922 | 2nd Prize Rs.7000/- 43174 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03645 08835 11200 23299 25686 | 11993 20532 33516 42804 44326 |
| 45536 68294 72117 93993 99721 | 59805 67103 68246 74503 84194 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0817 1030 1495 1721 2808 3311 3590 | 2139 2878 3763 4027 5899 6470 6822 |
| 3926 7297 8018 | 7918 9795 9935 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0109 0825 1470 2092 4332 4899 5691 | 0021 0879 1099 3810 3991 4340 6646 |
| 8054 9314 9776 | 7037 9026 9076 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0301 1598 3278 4777 5904 7563 9200 | 0009 1332 2614 4479 6126 7619 8934 |
| 0312 1616 3296 4813 5991 7643 9212 | 0094 1350 2657 4557 6136 7631 8936 |
| 0345 1641 3571 4830 6055 7798 9358 | 0153 1417 2880 4566 6300 7689 8990 |
| 0497 1742 3605 4944 6066 7888 9388 | 0217 1767 3046 4568 6501 7797 9087 |
| 0589 1782 3676 4983 6118 7899 9437 | 0259 1773 3059 4741 6632 7802 9484 |
| 0637 1838 3807 5027 6199 7948 9455 | 0307 1846 3135 4904 6654 7826 9672 |
| 0676 1975 3814 5141 6295 8027 9464 | 0341 1855 3172 5080 6795 7895 9701 |
| 0679 2120 3908 5198 6430 8188 9687 | 0352 1902 3437 5214 6805 8026 9711 |
| 0820 2150 3918 5282 6499 8489 9845 | 0360 1924 3523 5247 6838 8300 9866 |
| 0839 2321 4189 5325 6618 8668 9884 | 0536 2106 3550 5299 6922 8431 9910 |
| 0970 2503 4285 5367 7108 8776 | 0545 2148 3752 5337 6929 8633 |
| 1018 2525 4355 5399 7133 8844 | 0559 2303 4018 5351 7171 8764 |
| 1164 2572 4450 5538 7223 8868 | 0880 2389 4103 5940 7309 8797 |
| 1463 3124 4481 5718 7437 8938 | 1025 2416 4181 6110 7376 8800 |
| 1540 3185 4681 5766 7553 8969 | 1178 2581 4363 6115 7595 8900 |

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 769435 | 1st Prize Rs.100000/- 673337 |
| 2nd Prize Rs.7000/- 60016 | 2nd Prize Rs.7000/- 99526 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12059 13658 14887 19254 45721 | 00834 05685 16920 23992 30435 |
| 53499 57870 74316 84934 97369 | 44150 70790 77225 94019 99216 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0083 0567 2625 4646 5025 5130 5188 | 0557 1103 2276 2520 4865 5379 5650 |
| 6462 6562 7605 | 6121 7151 7409 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0108 0279 2866 4843 5238 7083 8005 | 0953 2543 4000 4193 4955 5399 6786 |
| 8539 9079 9686 | 6890 7251 7983 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 1092 2342 3678 5029 6600 8714 | 0098 1380 2397 3943 5171 6532 8432 |
| 0061 1126 2550 3699 5109 6660 8798 | 0110 1471 2434 3960 5212 6664 8938 |
| 0147 1252 2600 3727 5114 6782 8895 | 0165 1488 2447 4017 5291 6901 9097 |
| 0269 1344 2732 3844 5441 6799 9041 | 0221 1518 2642 4048 5332 6919 9141 |
| 0594 1364 2782 3892 5532 6929 9138 | 0363 1521 2706 4117 5518 7028 9192 |
| 0613 1529 2788 4257 5726 7099 9193 | 0409 1609 2792 4158 5641 7208 9209 |
| 0675 1546 2791 4265 5728 7377 9380 | 0663 1696 2862 4276 5979 7476 9445 |
| 0726 1650 2883 4377 6287 7510 9776 | 0714 2049 3014 4303 6086 7588 9467 |
| 0748 1707 2940 4427 6307 7511 9843 | 0847 2072 3067 4357 6130 7700 9542 |
| 0823 1709 2948 4709 6343 7570 9979 | 0997 2113 3096 4440 6187 7729 9651 |
| 0840 1719 3045 4715 6370 7904 | 1098 2197 3138 4574 6241 7730 |
| 0855 1838 3143 4845 6447 7932 | 1126 2255 3159 4585 6243 7881 |
| 0901 2033 3173 4891 6486 8097 | 1132 2269 3485 4773 6271 8060 |
| 0951 2108 3446 4945 6503 8593 | 1265 2274 3809 4814 6474 8208 |
| 1085 2287 3669 5000 6536 8597 | 1287 2345 3887 4939 6511 8420 |

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.100000/- 352186 | 1st Prize Rs.50000/- 829571 |
| 2nd Prize Rs.7000/- 34463 | 2nd Prize Rs.7000/- 38690 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01601 10742 16826 17158 18952 | 14689 22591 27927 41044 46274 |
| 49419 59889 74130 75812 76048 | 51407 66388 68692 72632 94716 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0146 0202 2700 4086 5166 5721 6737 | 0081 1574 4019 5340 5748 6480 7277 |
| 7457 7959 9830 | 7568 8675 9900 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0465 1638 3337 4399 5653 6271 7606 | 3226 3247 3944 4235 6804 7716 7759 |
| 7793 8283 9336 | 8292 8898 9849 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0002 1163 2573 4741 6216 7815 9306 | 0124 2104 2871 4455 5864 7782 8974 |
| 0045 1289 3006 4812 6560 7882 9311 | 0485 2160 2939 4503 6206 7805 9028 |
| 0122 1323 3131 4819 6766 7962 9323 | 0624 2161 3123 4653 6279 7850 9123 |
| 0211 1353 3487 5064 6816 7985 9372 | 0836 2188 3337 4859 6527 8020 9192 |
| 0281 1427 3562 5171 6897 8008 9457 | 0927 2189 3409 4987 6718 8132 9320 |
| 0414 1430 3588 5215 6903 8133 9605 | 0955 2241 3419 5022 6788 8159 9335 |
| 0473 1492 3646 5275 6959 8340 9696 | 1254 2242 3424 5067 6844 8213 9533 |
| 0677 1561 3755 5305 7009 8404 9744 | 1364 2331 3448 5073 6903 8224 9628 |
| 0720 1634 3998 5477 7041 8412 9806 | 1448 2341 3634 5168 6910 8308 9708 |
| 0727 1699 4048 5483 7098 8570 9967 | 1456 2368 3662 5171 6989 8332 9769 |
| 0890 1840 4074 5870 7317 8577 | 1690 2475 3712 5330 7045 8458 |
| 0950 2078 4160 5929 7465 8853 | 1918 2605 3943 5703 7054 8659 |
| 0994 2148 4396 5978 7569 8904 | 1958 2649 4010 5705 7109 8817 |
| 0999 2200 4406 6117 7667 9171 | 2048 2844 4162 5764 7175 8895 |
| 1013 2334 4515 6161 7759 9297 | 2077 2870 4249 5799 7585 8920 |

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 814275 | 1st Prize Rs.50000/- 138497 |
| 2nd Prize Rs.7000/- 25989 | 2nd Prize Rs.7000/- 63109 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07214 08928 17699 37038 61244 | 05264 31402 36209 54620 64494 |
| 62594 82280 87289 89473 91571 | 75934 77012 89451 94226 98602 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0509 0975 2423 3155 3367 6368 7460 | 0438 0458 1689 2087 5382 6957 7759 |
| 8106 8398 8413 | 7831 9729 9807 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1090 1295 1334 2079 2550 2752 3737 | 0021 1358 3294 3391 3519 6443 6600 |
| 4425 5252 7695 | 7812 8057 9034 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0057 1414 2711 3894 5381 7183 8746 | 0007 1197 2356 3888 5731 7316 8951 |
| 0097 1480 2713 3937 5389 7256 8766 | 0028 1336 2415 4213 5898 7343 8993 |
| 0144 1576 2849 4083 5393 7298 9090 | 0087 1409 2443 4322 5962 7348 9121 |
| 0145 1582 2850 4212 5412 7477 9262 | 0224 1593 2445 4572 6208 7397 9423 |
| 0179 1588 2880 4231 5494 7489 9316 | 0269 1620 2466 4611 6246 7478 9544 |
| 0182 1609 3045 4242 5608 7495 9549 | 0273 1629 2612 4815 6345 7560 9640 |
| 0286 1617 3201 4245 5623 7614 9624 | 0304 1642 3009 4877 6557 7794 9669 |
| 0625 1728 3301 4256 5669 7620 9665 | 0571 1678 3023 5112 6613 7834 9815 |
| 0696 2015 3332 4328 5690 7642 9859 | 0609 1759 3094 5132 6706 7911 9963 |
| 0770 2146 3333 4546 5918 7772 9939 | 0667 1778 3138 5175 6966 8022 9995 |
| 0837 2312 3518 5069 5921 8282 | 0786 1835 3187 5179 6975 8328 |
| 1068 2448 3593 5102 6218 8348 | 0859 2007 3603 5180 7099 8457 |
| 1162 2471 3802 5140 6730 8524 | 0923 2274 3682 5220 7125 8553 |
| 1346 2540 3818 5146 6887 8573 | 0968 2324 3771 5280 7256 8657 |
| 1387 2664 3836 5159 7052 8600 | 1010 2334 3863 5650 7289 8728 |

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:12/07/23

| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.50000/- 839914 | 1st Prize Rs.50000/- 435170 |
| 2nd Prize Rs.7000/- 62231 | 2nd Prize Rs.7000/- 52734 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01319 07420 12925 13459 24026 | 03229 20806 26215 45526 52891 |
| 26465 33072 69680 73682 82236 | 55127 62494 91538 92534 93772 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0067 2081 2973 3691 5723 6312 6672 | 0612 0733 1483 2545 2896 3724 5656 |
| 6965 8664 9005 | 7378 9821 9942 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0156 2357 2592 5426 5998 6420 8449 | 1591 2967 3311 4481 5697 5736 5893 |
| 8755 9021 9660 | 6481 7428 8071 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0088 0940 2584 4202 6125 7921 9309 | 0140 1850 3053 4173 5738 7068 9226 |
| 0148 1019 2935 4259 6286 8006 9354 | 0223 1875 3076 4380 6043 7194 9304 |
| 0184 1152 3007 4595 6306 8197 9404 | 0307 1993 3086 4397 6090 7368 9353 |
| 0229 1237 3130 4607 6410 8248 9409 | 0325 2075 3212 4491 6121 7454 9425 |
| 0232 1498 3332 4629 6506 8274 9562 | 0359 2120 3441 4611 6353 7473 9470 |
| 0233 1602 3383 5002 6687 8312 9715 | 0542 2244 3448 4641 6394 7648 9640 |
| 0389 1692 3533 5346 6787 8477 9720 | 0859 2264 3523 4902 6460 7661 9696 |
| 0429 1711 3743 5359 7020 8684 9796 | 0942 2394 3557 5182 6501 7783 9723 |
| 0434 1804 3757 5668 7183 8858 9872 | 1211 2398 3689 5212 6614 8269 9843 |
| 0435 1860 3768 5727 7334 8882 9988 | 1335 2411 3750 5260 6641 8341 9926 |
| 0439 2141 3771 5829 7376 8999 | 1365 2465 3931 5537 6717 8492 |
| 0534 2228 3816 5957 7526 9034 | 1399 2701 3943 5542 6766 8595 |
| 0566 2458 3871 5985 7582 9222 | 1487 2801 3976 5633 6768 8734 |
| 0678 2469 3930 6008 7774 9277 | 1490 2829 4014 5668 6805 8746 |
| 0879 2568 3997 6079 7902 9290 | 1808 3003 4015 5726 6853 9088 |

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:12/07/23

| SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 929788 | 1st Prize Rs.50000/- 574427 |
| 2nd Prize Rs.7000/- 42603 | 2nd Prize Rs.7000/- 63989 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18418 29343 31105 42295 53519 | 17846 28548 39339 39904 41405 |
| 64721 75301 75832 86632 97906 | 52492 63263 74605 85722 96844 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1403 1943 5099 5591 5915 6118 6304 | 2151 3524 4341 6439 6714 6841 7875 |
| 8433 8746 9696 | 8327 8338 8783 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0386 4885 5380 5430 5547 6309 8422 | 0336 0369 2676 2907 3998 5001 5510 |
| 8697 8779 9862 | 7124 7595 7689 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1616 2827 4382 5724 6975 8492 | 0140 1741 2892 4131 5797 7156 9310 |
| 0160 1639 2943 4396 5770 7075 8547 | 0363 1774 2899 4301 5935 7352 9416 |
| 0252 1711 3068 4465 6057 7096 8628 | 0429 2007 2946 4394 6029 7487 9448 |
| 0474 1811 3070 4563 6172 7190 8701 | 0433 2220 2979 4492 6287 7810 9488 |
| 0540 1881 3111 4624 6181 7205 8762 | 0575 2224 3057 4532 6322 8024 9535 |
| 0656 2110 3176 4781 6227 7340 9290 | 0584 2251 3147 4983 6383 8036 9635 |
| 0661 2112 3470 4823 6335 7373 9481 | 0605 2365 3205 5180 6422 8118 9686 |
| 0961 2175 3499 4949 6422 7387 9630 | 0672 2369 3268 5347 6564 8179 9790 |
| 1031 2222 3509 4968 6469 7410 9909 | 0708 2439 3277 5468 6603 8195 9900 |
| 1037 2471 3529 5061 6481 7412 9916 | 0716 2481 3297 5493 6713 8332 9969 |
| 1137 2487 3806 5089 6559 7493 | 0919 2500 3494 5653 6789 8396 |
| 1287 2516 3848 5254 6583 7702 | 0920 2511 3893 5673 6801 8422 |
| 1361 2673 4152 5402 6586 8041 | 1036 2558 4079 5710 7074 8705 |
| 1401 2789 4365 5439 6701 8104 | 1133 2578 4113 5776 7139 8853 |
| 1610 2821 4378 5677 6842 8305 | 1134 2798 4125 5777 7153 9100 |

# 164 రూపాయలా?

≫ రామ్‌గూడాలోని ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ (ఎఫ్.ఒ.ఎ.) అనే సంస్థ చేతిలో ఎందుకు పెట్టావని పవన్ ప్రశ్నించారు. ఈ ఏజెన్సీపై విచారణ జరపాలని డిమాండ్ చేసారు. జగన్ నా భార్యల గురించి మాట్లాడిన సంస్కారహీనుడు. ఆ కారణంగానే ఏక వచనంతో మాట్లాడుతున్నానన్నారు. రెడ్ క్రాస్ సంస్థకు దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రాల్లో గవర్నర్‌లు అధిపతులు, మరి నీ వలంటీర్ వ్యవస్థకు అధిపతి ఎవరు అని సిఎం జగన్ ను జనసేనాని పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. వలంటీర్లు అందరూ చెడ్డవాళ్లని తాను చెప్పడం లేదన్నారు. వలంటీర్ల గురించి నేను విన్నది చెబుతున్నాను, నువ్వు నిర్ధారణ చేసుకో అని సూచించారు. నేరం చేసిన వలంటీర్లకు భయం లేదన్నారు. వలంటీర్లు సేకరించిన డేటా చోరీ అయితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

**మహిళలకు ఇబ్బంది లేని మద్యం పాలసీ :**

జనసేన అధికారంలోకి వస్తే మహిళలకు ఇబ్బంది లేని మద్యం పాలసీ తీసుకువస్తామని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. మహిళలు వద్దనుకున్న చోట మద్యం ఉండదన్నారు. మగవాళ్లకు కావాలి కాబట్టి స్వచ్ఛమైన మద్యాన్ని పాత ధరలకే ఇస్తానని ప్రకటించారు. దశలవారీ మద్య నిషేధం అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మద్యం ద్వారా లక్షా 30 వేల కోట్లు ఆదాయం సంపాదిస్తున్నాడని విమర్శించారు. జగన్ మద్దతుదారులు అయోగ్యుడు..మా వాడు...అని ఒక పుస్తకం రాయాలని, దానికి ముందుమాట తాను రాస్తాను అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి ఎస్సీ,ఎస్టీ,బి.సి.,మైనారిటీ సంక్షేమ నిధులన్నీ జగన్ పక్కదారి పట్టించారని ఆరోపించారు.

**నేనెవరితో ఉంటే మీకెందుకు? మంచి చేస్తానో,లేదో ఆలోచించండి :**

నేను బిజెపితో ఉంటానని ముస్లింలు వ్యతిరేకిస్తారు, కాని నేను ఎవరితో ఉంటే మీకెందుకు, మీకు నేను మంచి చేస్తానో, లేదో అని మాత్రమే ఆలోచించండి...అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోరారు. జగన్ మావాడు అని నెత్తిన పెట్టుకున్న దళితులు కూడా ఆలోచించాలన్నారు. తాడేపల్లిగూడెం గురించి ప్రస్తావిస్తూ జువ్వలపాలెం- కుంచనపల్లి బ్రిడ్జి నిర్మించలేకపోయారు, పిచ్చి మొక్కలు మొలుస్తున్న టిడ్కో ఇళ్లను ఇంతవరకు ఇవ్వలేదు..ఇదేం శాడిజం నీకు జగన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఎర్రకాల్వ పూడిక తీయలేదు, గండ్లు పూడ్చలేదు, దేశానికి 2700 మంది సైనికులను అందించిన మిలటరీ మాధవరం గ్రామాన్ని అభివృద్ధి చేయలేదు అంటూ విమర్శించారు.

**ముష్కరులతో పెట్టుకుంటున్నా :**

ముష్కరులతో పెట్టుకుంటున్నాను, నన్ను చంపుతానని బెదిరిస్తున్నారు, మీ కోసం అన్ని భరిస్తున్నాను అంటూ పవన్ అన్నారు. జగన్ నువ్వు ఇంతవరకు రాజకీయ నాయకులతో పెట్టుకున్నావు, కాని విప్లవకారుడైన రాజకీయ నాయకుడుతో పెట్టుకుంటున్నావు, విప్లవకారుడు రాజకీయ నాయకుడు అయితే ఎలా ఉంటుందో చూపిస్తాను అని హెచ్చరించారు. జనం బాగుండాలంటే జగన్ పోవాలని నినదించారు. హోలో ఎపి..బైబై వైఎస్సార్సీ...వెల్‌కమ్ జెఎస్‌పి...అంటూ పవన్ కల్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# మదనపల్లెలో రైతు దారుణ హత్య

≫ పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. అయితే మృతదేహం పడి ఉన్న తీరును బట్టి చూస్తే పలు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్థి వివాద గొడవలా, లేక వేరే ఇతర కక్షలా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. కానీ కుటుంబసభ్యులు మాత్రం ఎలాంటి కక్షలు, గొడవలు లేవని చెబుతున్నారు. అనంతరం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

**డాగ్‌స్కాడ్‌తో తనిఖీలు :**

రైతు దారుణత్యకు గురికావడంతో నింధితుల గాలింపుకోసం డాగ్‌స్కాడ్‌లు తనిఖీ చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. హతుని భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితుల ఆచూకి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామని డిఎస్‌పి తెలిపారు. మృతదేహానికి శవపంచనామ పూర్తి చేసి కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

**సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి**

రైతు హత్యగావించబడిన సంఘటనా స్థలాన్ని ఎస్‌పి గంగాధర్‌రావు బుధవారం పరిశీలించారు. హత్యకు ముందు కుటుంబంలో జరిగిన విషయాలపై కుటుంబసభ్యులతో చర్చించారు. కేసు దర్యాప్తు వేగవంతం చేయాలని డిఎస్‌పి, తాలూకా సిఐ సత్యనారాయణలకు ఆదేశించారు.

## వారం - వర్జ్యం

**13-7-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు

ఏకాదశి రా.07-57; కృత్తిక రా.11-01

వర్జ్యం ఉ. 10-57 ల 12-33

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సలహాలు పాటించండి.

**వృషభం:** రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. గొప్పవారిని దర్శించుకుంటారు.

**సింహం:** పనులు పూర్తి చేస్తారు. సామాన్య ధన లాభం.

**కన్య:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. సంయమనం పాటించండి.

**వృశ్చికం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. మిత్రుల మధ్య మనస్పర్థలు.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. విద్యార్థులకు బాగుంటుంది.

**మకరం:** స్వల్ప ధన లాభం. శుభ వార్తలు వింటారు. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన లున్నాయి. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పార్టీని విజయపథంలో నడపాలి: లోకేష్



నారాలోకేష్‌ను కలసిన ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త:** నెల్లూరుజిల్లాలో విజయపథంలో నడుస్తున్న నారాలోకేష్ పాదయాత్రలో బుధవారం శ్రీకాళహస్తికి చెందిన మాజీ శాసనసభ్యులు ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్య మరి కొందరు యువకులు ఉదయగిరిలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో కలిసారు. ఆయన యాత్రకు సంఘీభావంగా ఎర్రాబాలెం క్రాస్ విడిది వద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించారు. పార్టీలో భారీ సంఖ్యలో చేరటంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా నారాలోకేష్ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక్కడ పార్టీ పరిస్థితి ఆశాజనకంగా లేదన్నారు. అందరిని ఒకే తాటిపై తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. కాగా శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురవేయాలన్నారు. నేడు రాష్ట్రంలో కొనసాగుతున్న సైకో పాలనను అంతమొందించాలంటే మనం పార్టీ విజయమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎంతో కీలకమైందన్నారు. పుణ్యక్షేత్రంలో నేడు అరాచక పాలన సాగుతుందని తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రశాంత నియోజకవర్గంలో శాంతి భద్రతలు సన్నగిల్లాయని పోలీసులు అధికార పార్టీ నాయకునికి తొత్తులుగా మారి ప్రతిపక్షాలను వేధిస్తున్నట్లు తనకు సమాచారం ఉందన్నారు. బుధవారం కూడా ఓ పార్టీకి చెందిన కార్యకర్తను ఓ సిఐ పరిత్యాగించి చెంప ఛేళ్లుమనిపించినట్లు తనకు సమాచారం అందిందన్నారు. అలాంటి సంఘటనలపై ప్రజలకు చైతన్య పరచాలని నారాలోకేష్ ఇద్దరు శాసనసభ్యులకు సూచించినట్లు సమాచారం.

నేడు రాష్ట్రం అధ్వాన్నంగా మారటమే కాకుండా అప్పుల పాలైందన్నారు. అప్పులు చేసి తమ జేబులు, బొజ్జలు నింపుకుంటున్న అధికార పార్టీకి బుద్ధిచెప్పాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**ఆలయంలో అవినీతిపై దృష్టిసారించండి:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. శ్రీకాళహస్తి అంటేనే శ్రీకాళహస్తీశ్వరాలయం గుర్తుకు వస్తుందని అక్కడ జరిపే రాహుకేతుదోష నివారణ పూజలు గుర్తుకు వస్తాయని అలాంటి ఆలయాన్ని అధికార పార్టీ నాయకులు ఉపాధి కేంద్రంగా, ఆదాయ వనరుగా మార్చుకున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ అంశంపై సమగ్రంగా అధ్యయనం చేయాలని ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని నారాలోకేష్ ఎస్‌సివి నాయుడు, సత్రవాడ మునిరామయ్యలకు సూచించినట్లు సమాచారం.

**త్వరలో నియోజకవర్గ సమీక్ష:**

తాను పాదయాత్రలో ఉన్నానని త్వరలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గ సమీక్షను జరుపుతామని నారాలోకేష్ వివరించినట్లు సమాచారం. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కీలకమైందని ఇక్కడ నుంచి మన విజయం ప్రారంభం కావాలని బాధ్యతాయుతంగా ఎవరి పరిధిలో వారు పార్టీ గెలుపుకు కంకణ బద్ధులుగా పని చేయాలని సూచించినట్లు తెలిసింది. మాజీ శాసనసభ్యులు ఎస్‌సివినాయుడు, సత్రవాడ మునిరామయ్య, మల్లికార్జున్ నాయుడు, నాగభూషణం యాదవ్, సత్రవాడ ప్రవీణ్, ఎస్‌సివి దిలీప్‌లు నారా లోకేష్‌ను కలసిన వారిలో ఉన్నారు.



## మెట్లోత్సవంలో పాల్గొనడం పుణ్యఫలం

### భజనమండళ్ల గోవిందనామస్మరణలతో మార్మోగిన మెట్లమార్గం

**తిరుమల, జులై 12ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు నడచివచ్చి శ్రీవేంకటేశ్వరస్వామిని వేకువజామున దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, శ్రీనివాసులు ఉద్ఘాటించారు. పూర్వం పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి ఎందరో మహానుభావులు తిరుమలకొండలను కాలినడకన అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని తెలిపారు. త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా బుధవారం వేకువజామున హిందూ ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి శ్రీనివాసులు, దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటకనుంచి తరలి వచ్చిన వేలాదిమంది భజనకళాకారులు, భజన మండళ్లతో కలసి తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్దనుంచి మెట్లపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్కడ భజనకళాకారులనుద్దేశించి వక్తలు మాట్లాడుతూ వేకువజామున మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. వివిధ ప్రాంతాలనుండి పెద్దసంఖ్యలో విచ్చేసిన భజనమండళ్ల సభ్యులు సాంప్రదాయ భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ శిక్షణ పొందిన సభ్యులు తమతమ ప్రాంతాలకెళ్లి భక్తజనావళికి సనాతన ధార్మిక అంశాలపై శిక్షణనిస్తారని తెలిపారు. అంతకు ముందు వేకువజామున 3గంటలకు తిరుపతి నగరంలోని టిటిడి మూడోసంత్రం వద్ద నుండి అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్దకు భజన మండళ్ల సభ్యులు చేరుకున్నారు. పాదాలమండపం వద్ద సాంప్రదామంగా మెట్లపూజ నిర్వహించారు.



## అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత విద్యుత్

### తెలంగాణ ఆశయాలు సాధించుకునే దిశగా అడుగులు : కాంగ్రెస్‌నేత భట్టి

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ఆశయసాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం తన లక్ష్యాన్ని నెరవేర్చుకుందని, తెలంగాణా ప్రజల ఆశయాలు నెరవేరేలా శ్రీవేంకటేశ్వరస్వామి, తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలని కోరుతున్నట్లు చెప్పారు. తెలంగాణాలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఇదే తమపార్టీపేటెంట్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణాలో చేపట్టిన పాదయాత్ర వేంకటేశ్వరస్వామి దయతో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా పూర్తిచేశానని, అందుకే స్వామివారిని దర్శించుకున్నానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు బలోపేతమై విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణాలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు అన్ని విధాలా బాగుండాలని, ప్రజలకు మంచి జరగాలని తిరుమల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన తెలంగాణా కాంగ్రెస్ పార్టీ నేత భట్టివిక్రమార్క ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొందాం

### టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,జులై 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లోని తిరుమలగిరులపై ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన విధి విధానాలతో సిద్ధమవుతున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. గతంలో భారీ వర్షాల కారణంగా తిరుమలఘాట్‌రోడ్లలో బండరాళ్ళు విరిగిపడి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. విపత్తుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని టిటిడి నిర్ణయించినట్లు చెప్పారు. టిటిడిలోని వివిధ విభాగాధిపతులతో బుధవారం డిజాస్టర్ మేనేజ్ మెంట్‌పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సదాభార్గవి మాట్లాడుతూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ తరహాలో ప్రణాళికలు రూపొందించేందుకుచర్యలు ప్రారంభించామన్నారు. ఇందుకోసం యూనిసెఫ్ సంస్థతో కలిసి మాన్యువల్ రూపకల్పన చేశామన్నారు.

## యూనివర్సిటీల్లో బోధనేతర సిబ్బందికీ ఉద్యోగ విరమణ వయస్సు పెంచండి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పర్మినెంట్ అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయస్సు 62ఏళ్ళ నుంచి 65ఏళ్ళకు పెంచుతూ ఏపి మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు వై.వెంకటప్పారెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకుల మాదిరిగానే బోదనేతర సిబ్బందికి కూడా ఉద్యోగ విరమణ వయస్సును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచాలని కోరారు. ఈవిషయంపై సిఎం జగన్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీల్లో పనిచేస్తున్న బోదనేతర సిబ్బందికి కూడా అమలుచేయాలని విన్నవించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పేర్కొన్నారు.

## పవన్ కల్యాణ్ చాలా అసహ్యంగా మాట్లాడుతున్నారు

### పోసాని కృష్ణ మురళి



**విజయవాడ,జులై12,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలోని వలంటీర్లను పవన్ కల్యాణ్ చాలా అసహ్యంగా మాట్లాడారని ఏపి చలనచిత్ర, నాటక, టీవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళీ వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏదీచెబితే పవన్ అది మాట్లాడుతున్నారన్నారు. సిఎం జగన్‌ను విమర్శించమే పని పెట్టుకున్నారన్నారు. ప్రజలు గుండెల్లో సిఎం జగన్ ఉన్నంత కాలం పవన్ కల్యాణ్‌గాని, చంద్రబాబుగాని ఏమీ చేయలేరన్నారు. పవన్‌కు ఎథిక్స్ ఉంటే వలంటీర్లకు క్షమాపణలు చెప్పాలన్నారు. డేటా చౌర్యం చేసింది చంద్రబాబు, లోకేష్‌లే అన్నారు. వలంటీర్లను తిడితే వారి కుటుంబ సభ్యులు బాధపడరా? చంద్రబాబు ఏంచెబితే దానిపై పవన్ స్పందిస్తాడన్నారు. చలనచిత్ర పరిశ్రమలోని ఆడవాళ్లను తిట్టిన వాళ్లపై పవన్ ఎందుకు స్పందించడు, భీమవరంలో టిడిపివల్లే పవన్ కల్యాణ్ ఓడిపోయాడన్నారు. ప్రజలు ఆశీస్సులున్నంత కాలం సిఎంగా జగన్ ఉంటారన్నారు, పవన్ తన ప్రవర్తనతో ఆయన అన్న చిరంజీవి మానసిక క్షోభకు గురవుతున్నారన్నారు.

ఆయన మాటలకు రాష్ట్ర మంతటా ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, ఇంకా, ఇంకా అదే రీతిలో పవన్ మాట్లాడుతున్నా రంటే ఆయనను జనం క్షమించరన్నారు. పవన్ కల్యాణ్‌ను అతి దారుణంగా అవమానించిన వ్యక్తు లకు, ఆయన తల్లిపట్ల అనుచిత వ్యాఖ్యానాలు చేసిన వారికి ఆయన ఊడిగం చేస్తున్నారన్నారు. పవన్ ప్రజల్లో కల్లోలం సృష్టించాలని ప్రయత్నించి భంగపడుతున్నారన్నారు. ఆయన ఏమీ చేస్తున్నాడో ఆలోచించుకోవాలన్నారు. పోసాని కృష్ణ మురళి పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలనే చేసారు. ఆయన ప్రవర్తనా వళి తదితరంశాలపై మండిపడ్డారు.

## ఎస్ఎస్ఎల్‌వి రాకెట్ ఇక ప్రైవేటుపరం

### మన చోటా భాయ్‌కి వేలంపాట తప్పదా?



**శ్రీహరికోట (తడ), జూలై 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛోటా భాయ్‌గా పేరుపొందిన చిన్న రాకెట్ సాంకేతికతను వేలం ద్వారా ప్రైవేట్‌కు బదిలీచేస్తుందా? ఇటీవల కొందరు ఇస్రో సీనియర్ అధికారులు దీన్ని ధ్రువీకరిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి)ని ప్రైవేటు పరిశ్రమకు బదిలీ చేసేందుకు నిర్ణయించినట్లు ఇస్రోకు చెందిన ఒక అధికారి ఇటీవల చెప్పడం విశేషం. 500 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు వాణిజ్యపరంగా కూడా ఈ తరహా చిన్న రాకెట్లు ఉపయోగపడుతున్నాయి. ఇందుకోసమే ఇటువంటి రాకెట్లను ఇస్రో అభివృద్ధి చేసింది. ఇప్పటికి రెండుసార్లు శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్‌వి రాకెట్లు ప్రయోగించింది. ఇందులో తొలి ప్రయోగం విఫలమైంది. 2022ఆగస్టులోజరిగిన ఆ ప్రయోగం రాకెట్‌లోని రెండవ దశ విడిపోయే సమయంలో ఎక్విప్‌మెంట్‌బే డెక్‌పై కొద్దిసేపు ఏర్పడిన కంపనం కారణంగా విఫలమైంది. ఆ లోపం తర్వాత లోతైన విశ్లేషణ చేసి ఇస్రో దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీని ఫలితంగా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన ఎస్ఎస్ఎల్‌వి రెండవ ప్రయోగం విజయవంతమైంది. ఈ ప్రయోగంలో ఇఓఎస్07 ఉపగ్రహంతో పాటు అమెరికా సంస్థ అంటారిస్ యొక్క జానస్1 ఉపగ్రహాన్ని, చెన్నైకి చెందిన స్పేస్ స్టార్టప్ స్పేస్ కిడ్స్ యొక్క ఆజాది శాట్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని 450 కిలోమీటర్ల వృత్తాకార భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఎస్ఎస్ఎల్‌వి 10 కిలోల నుంచి 100కిలోల బరువున్న అతి సూక్ష్మ మరియు సూక్ష్మ ఉపగ్రహాలను భూసమీప కక్ష్యలోకి ప్రవేశపెట్టే లక్ష్యంగా అభివృద్ధి చేయబడింది. చిన్న చిన్న ఉపగ్రహాలను అభివృద్ధిపరిచి కక్ష్యలోకిపంపే వ్యాపార సంస్థలు రాకెట్ల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా ఆన్ డిమాండ్ ప్రాతిపదికన ఎస్ఎస్ఎల్‌వి ప్రయోగ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఈ ఉపగ్రహ ప్రయోగ వాహనం యొక్క సాంకేతికతను బిడ్డింగ్ ద్వారా ప్రైవేటు రంగానికి బదిలీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

మేము పూర్తిగా ఎస్ఎస్ఎల్ విని ప్రైవేటు రంగానికి బదిలీ చేస్తాం, కేవలం తయారీ మాత్రమే కాదు, పూర్తి సాంకేతికతను బదిలీ చేస్తామని ఒక ఇస్రో అధికారి పేర్కొన్నారు. విజయవంతమైన ప్రయోగాలతో నమ్మదగిన రాకెట్‌గాపేరుపొందిన పిఎస్ఎల్‌వి (పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్) లను నిర్మించ డానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మరియు లార్సెన్ అండ్ టూబ్రోల కన్సార్టియంకు ఇస్రో గత సంవత్సరం కాంట్రాక్టు ఇచ్చి ఉంది. వాణిజ్య ఉపగ్రహ ప్రయోగ సేవల వలన మన దేశీయ అంతరిక్ష పరిశ్రమ 2025నాటికి ఇంకాబాగా అభివృద్ధి చెందు తుందని ఒక వైపు భావిస్తుండగా, ఈ ప్రైవేటుపరం చేయడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇస్రో ఇప్పటికి శాటిలైట్ లాంచ్ వెహికల్-3 (ఎస్ఎల్‌వి3) అడ్వాన్స్‌డ్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎఎస్ఎల్‌వి), పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి), జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (జిఎస్ఎల్‌వి)మరియు ఎల్‌విఎం3 (లాంచ్ వెహికల్‌మిషన్3) తర్వాత అభివృద్ధి చేసిన ఉపగ్రహవాహకరాకెట్లలో ఎస్ఎస్ఎల్‌వి6వది. ఇందులో ఎస్ఎల్‌వి3, ఎఎస్ఎల్‌వి ఇప్పుడు వాడుకలో లేవు.

## మంగళగిరి కోర్టులో వాంగ్మూలం ఇవ్వనున్న లోకేష్

### నేడు, రేపు యువగళం పాదయాత్రకు బ్రేక్

**అమరావతి, జులై 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం మంగళగిరిలోని మెజిస్ట్రేట్ కోర్టు ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. దీనితో నెల్లూరు జిల్లాలో జరుగుతున్న యువగళం పాదయాత్రకు గురు, శుక్రవారాల్లో బ్రేక్ పడనుంది. ఆ తరువాత పాదయాత్ర యథాతథంగా కొనసాగుతుంది. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారని గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, పోతుల సునీతలపై క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. వైఎస్సార్సీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఏపీ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీతలు కొన్ని ఆరోపణలు చేస్తూ లోకేష్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేశారు. లోకేష్ పిన్ని కంఠమనేని ఉమామహేశ్వరి అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఆమె మృతికి లోకేష్ కారణమని సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు చేశారు. జూబ్లీహిల్స్‌లోని సుమారు ఆరు ఎకరాల భూమి వివాదమే దానికి కారణమని పేర్కొన్నారు. ఆ తరువాత హెరిటేజ్ కంపెనీలో 5 వందల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిన ఉమామహేశ్వరిని మోసం చేయడంతో ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు మరో పోస్టింగ్ చేశారు. ఈ మెస్సెజ్ వైరల్ అయ్యాయి. దీనితో లాయర్ ద్వారా నోటీసులు పంపించారు. దీనికి స్పంధించకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. మంగళగిరికోర్టులో ఈకేసు విచారణ జరుగుతోంది. ఇందులో భాగంగా లోకేష్ వాంగ్మూలం ఇవ్వడానికి కోర్టు ముందు హాజరు అవుతున్నారు.

## వలంటీర్ల వ్యవస్థ మంచిదే

### పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేయాలి: టిడిపి ఎంపి కేశినేని



**విజయవాడ,జులై 12, ప్రభాతవార్తప్రతినిధి:** వలంటీర్ల వ్యవస్థ మంచిదేనని, పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పనిచేయాలని టిడిపికి చెందిన విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యులు కేశినేని శ్రీనివాస్(నాని) వ్యాఖ్యానించారు. వలంటీర్ వ్యవస్థపై వచ్చిన పవన్ కల్యాణ్ చేసిన విమర్శలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ప్రతి వ్యవస్థలో అయిదుగురో, ఆరుగురో తప్పులు చేస్తుంటారన్నారు. దీనికి వ్యవస్థను నిందించడం, మనోభావాలు దెబ్బ తీయడం మంచిది కాదన్నారు. రాజకీయంగానే, మరో దృష్టితోనే మంచికి ఉపకరించే వ్యవస్థలను చూడకూడదన్నారు. ఘటైన మాటలు మాట్లాడటం సరికాదన్నారు. మంచి చేసే ఏ వ్యవస్థనైనా ప్రోత్సహిస్తామని, కొనసాగిస్తామని తమ నాయకుడు చంద్రబాబు చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తు చేసారు. వలంటీర్లు అధికార పార్టీకే పరిమితమై పనిచేయనంత కాలం వారికి ఇబ్బంది ఉండదన్నారు. తమ ప్రభుత్వ హయంలో మంచి కార్యక్రమాలు జరిగాయన్నారు. తమ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలుండేవన్నారు. ఆ వ్యవస్థను ప్రజల కోసమే పెట్టారన్నారు. ఎన్టీఆర్ పాలనా కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి అమలు చేసిందన్నారు. తరువాత ముఖ్యమంత్రైన చంద్రబాబు రైతులకు మంచి చేయాలని చూసారన్నారు. తమ ప్రభుత్వ హయంలో రైతులకు రాయితీపై ట్రాక్టర్లు అందించారన్నారు. ఇప్పుడా పరిస్థితి ఉందా అన్నారు. అబివృద్ధి అంటే అన్ని వర్గాలకు మంచి జరగాలన్నారు. ప్రజల ఉపయోగపడే వ్యవస్థలపై మంచి కోణంలోనే చూడాలని, వాటి లోటుపాటు సరిచేసుకునే ప్రయత్నాలు జరగాలన్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది ప్రజలకు కలుగకూడదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో రాజకీయాలు ఉండకూడదన్నారు.

## చిలకలగెడ్డ వద్ద 'టోల్ ప్లాజా' ఏర్పాటుకు

# ఐటిడిఎ సన్నాహాలు




టోల్ గేటు వద్ద వాహనాల రుసుము వసూలు ఏర్పాటు చేసిన బోర్డు

### యుద్ధప్రాతిపదికపై జరుగుతున్న టోల్‌గేట్ పనులు

### ముందుగా చిలకలగెడ్డ తర్వాత పాడేరు, లంబసింగి ప్రాంతాల్లో టోల్ గేట్లు ఏర్పాట్లకు చర్యలు

### వచ్చే ఆదాయంతో గిరిజన నిరుద్యోగులకు ఉపాధి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి

**పాడేరు/అరకులోయ, జూలై 12,ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ముఖద్వారం అనంతగిరి మండలం చిలకలగెడ్డ వద్ద పాడేరు ఐటిడిఎ ఆధ్వర్యంలో టోల్ ప్లాజా(గేట్) ఏర్పాటు చేసిందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముందుగా చిలకగెడ్డ వద్ద టోల్ గేట్‌ను ప్రారంభించి తర్వాత పాడేరు ముఖద్వారం వద్ద , లంబసింగి ముఖద్వారం వద్ద టోల్ ప్లాజా గేట్లను ఏర్పాట్లు చేయడానికి అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. 2021 డిసెంబర్ 12వ తేదీన జరిగిన పాడేరు ఐటిడిఎ పాలకవర్గ సమావేశంలో అదనపు ఎజెండా తీర్మాణం నెం 99 ప్రకారం పాడేరు ఏజెన్సీ ప్రాంత ముఖద్వారమైన చిలకలగెడ్డ వద్ద ఐటిడిఎ టోల్ గేట్ ఏర్పాటు చేసి ఏజెన్సీ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల నుంచి వచ్చే నామమాత్రపు రుసుము వసూలు చేసి టోల్ గేట్‌పై వచ్చిన ఆధాయం నుండి కొంతమంది గిరిజన నిరుద్యోగులకు, ఉపాధి కల్పించుటకు గాను అలాగే ఐటిడిఎ పరిధిలో ఉన్న మరికొన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి కోసం వినియోగించాలని ఐటిడిఎ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన పాలక వర్గ సమావేశంలో చర్చించి చేసిన అదనపు ఎజెండా తీర్మాణం నెం 99 ప్రకారం చిలకలగెడ్డ వద్ద టోల్‌గేట్‌ను ఏర్పాటు చేయడానికి ఐటిడిఎ టోల్ గేట్ ఏర్పాటు పనులను చేపట్టింది. అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే వాహనాలకు నామమాత్రపు రుసుమును అధికారులు నిర్ణయించి టోల్‌గేట్ ప్రదేశం వద్ద బోర్డును ఏర్పాటు చేశారు.

**టోల్‌గేటు వద్ద ఏఏ వాహనాలకు ఎంత రుసుము వసూలు**

ఏజెన్సీ ముఖద్వారం చిలకలగెడ్డ వద్ద ఏర్పాటు చేయనున్న టోల్ గేట్ వద్ద ఏఏ వాహనానికి టోల్ గేట్ వద్ద రుసుము చెల్లించాల్సిన వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కారుకు రూ/- 40 రూపాయలు, మినీ బస్‌కు రూ/- 60 రూపాయలు, ప్రైవేటు బస్సుకు, భారీ వాహనాలకు ఆల్ ట్రక్స్‌కు, ఆల్ లారీలకు రూ/-100 చొప్పును రుసుము వసూలు చేయడానికి అధికారులు నిర్ణయించారు.

ఈ టోల్ గేట్ వద్ద ద్విచక్రవాహనాలకు, ఆటోలకు, ఎపిఎస్ఆర్టీసి బస్సులకు, వాహనాలకు, ప్రభుత్వ అధికారుల వాహనాలకు, ప్రభుత్వ వాహనాలకు, ప్రజా ప్రతినిధుల వాహనాలకు టోల్ గేట్ వద్ద మినహాంపులు ఇచ్చారు. ఈ వాహనాలకు వద్ద టోల్ గేట్ నిర్వాహకులు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. చిలకలగెడ్డ టోల్ గేట్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే టోల్ గేట్ ప్రారంభించడానికి ఐటిడిఎ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. చిలకలగెడ్డ టోల్ గేట్ ప్రారంభం అనంతరం పాడేరు, లంబసింగి ముఖద్వారాల్లో కూడా టోల్ గేట్లను ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈ పర్యాటక సీజన్‌లోనే టోల్ గేట్‌ను ప్రారంభించి దానిపై వచ్చే ఆదాయాన్ని గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలతో పాటు ఈ ప్రాంత పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

## రాష్ట్రం మీదుగా తిరిగే పలు రైళ్లు దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే జులై 12 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతి రైల్వే స్టేషన్‌లోని 02, 03వ ప్లాట్‌ఫామ్‌లలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన అభివృద్ధిపనులకారణంగా వివిధ ప్రాంతాల నుంచి తిరుపతి పట్టణానికి రాకపోకలు సాగించే అనేక రైళ్లను రైల్వేశాఖ ఇప్పటికే రద్దు చేయడంతో పాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసిన విషయం విధితమే. కాగా మరికొన్ని రైళ్లను మెల్పక్కా మీదుగా దారి మళ్లించిన నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో తిరువనంతపురం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12643 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు, ఈ నెల 14, 21, 28, ఆగస్టు 04, 11 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి తిరువనంతపురం వెళ్లే నెంబర్ 12644 స్వర్ణ జయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో ఎర్నాకులం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12645 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి ఎర్నాకులంకు బయల్దేరే నెంబర్ 12646 మిలీనియం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 15, 22, 29 ఆగస్టు 05 తేదీల్లో హటియ నుంచి బెంగుళూరుకు బయల్దేరే నెంబర్ 18637, ఈ నెల 11, 18, 25 ఆగస్టు 01, 08 తేదీల్లో బెంగుళూరు నుంచి హటియకు బయల్దరే నెంబర్ 18638 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, ఈ నెల 17, 24, 31 ఆగస్టు 07 తేదీల్లో కాచిగూడ నుంచి మధురైకు బయల్దేరే నెంబర్ 07191, ఈ నెల 12, 19, 26, ఆగస్టు 02, 09 తేదీల్లో మధురై నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07192 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మొల్పక్కంల మీదుగా మళ్లించారు. చిత్తూరు, పాకాల, తిరుపతికి చెందిన ప్రయాణికు లకు కాట్పాడి, రేణిగుంట నుంచి రైళ్ల ఎక్కేందుకు అనుమతించామన్నారు.

**PUBLIC NOTICE**

In pursuance of S.O.2900 (E) dated 24/10/2015 and clause 13 and clause 21 of the Fertiliser (Control) Order, 1985, we hereby intimate our intent to sell the following grades of hundred per cent water soluble fertiliser and micronutrients as per FCO in the state of Andra Pradesh : KSC - I (NPK 14-40-05), KSC - III (NPK 15-05-35), KSC - V (NPK 08-16-42), Timaspray N (NPK 21-7-7), Timaspray K (NPK 8-11-39), Timaspray B (Boron 10.5 %)

Date :13.07.2023 Place: Guntur

**Timac Agro India Pvt.Ltd.,**
Door no:4-16-350,Potti sri ramulu nagar, Revenue ward 15,Guntur, 522002, Andrapradesh
Regd.Office:32, Palani Centre, Venkata Narayana Road, T- Nagar, Chennai, Chennai, Tamil Nadu, 600017
Ph – 044 4201 2105 ,email: contact@in.timacagro.com

వార్త


నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

- సత్యసాయి బాబా

# ఒత్తిళ్లలో విద్యార్థిలోకం!

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతోఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోతున్నారు. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత జరుగుతుందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అలాగని ప్రభుత్వరంగంలోని విద్యకు నిధులేమి తక్కువ ఖర్చుపెట్టడం లేదు. దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. విద్యాబోధన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగడం లేదు. ఇందుకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? గాడితప్పుతున్న విద్యారంగాన్ని ఎలా సక్రమమైన మార్గంలో పెట్టాలనే ఆలోచన అప్పుడప్పుడు పాలకులు ఆలోచిస్తున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో, కళాశాలల్లో చివరకు యూనివర్సిటీల్లో కూడా ఏం జరుగుతున్నది? పాఠాలు ఎలా చెబుతున్నారు? బోధనా సిబ్బందితో ఇతర పనులు ఏమేమీ చేయిస్తున్నారు? అందువల్ల విద్యార్థులకు జరుగుతున్న నష్టం అధ్యయనం చేసి లోసుగులను సరిదిద్దే పర్యవేక్షణా యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే చదువురాదనే అభిప్రాయం బలంగా ఉంది. రెక్కాడితే డొక్కాడని రోజువారీ కూలీలు సైతం ఏమాత్రం అవకాశం ఉన్నా ప్రైవేట్ విద్యవైపే మొగ్గు చూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్నవారు మరోమార్గం లేని పరిస్థితుల్లో ప్రభుత్వపాఠశాలలకు పంపుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసినవారిపై చర్యలు తీసుకుంటామని పాలకులు పదేపదే ప్రకటన చేస్తున్నా అవేమీ పట్టించుకోకుండా 'అమ్మా'అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీ స్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ బస్సులు, గదులు తదితర ఆకర్షణచూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువుకే వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రాథమిక విద్య పరిస్థితి ఇలావుంటే ఇంటర్మీడియేట్ విద్యకూడా అందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. పాఠశాల విద్యకు ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది ఇంటర్ విద్య. ఈస్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. ఈ దశలోనే పాలకులు కూడా ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన పటిష్టమైన విధానం ఉండాలి.కానీ గత రెండున్నర దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో పార్టీలు మారినప్పుడే కాదు ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దానిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేలకుపైగా పరీక్షాకేంద్రాలు ఉండగా, ఎంసెట్ కేవలం మూడువందలకు పరిమితం చేసి పకడ్బందీగా పర్యవేక్షణ పేరుతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని ఉద్దేశించారు. కానీ అందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీనిని సొమ్ము చేసుకునేందుకు కొన్ని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పోటీపడ్డాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులను కూడా కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. వెయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని ఎంత మంది ఎన్ని రకాలుగా చెప్పినా పట్టించుకోలేదు. ఇలా ఎంసెట్ విధానంలో ఎన్ని మార్పులు చేశారో లెక్కకు అందదు. ఒక దశలో ఎంసెట్‌ను ఎత్తివేయాలనే ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. అనేక తర్జనభర్జనల అనంతరం ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ కమిటీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా పర్యటించి ముఖ్యమైన విద్యాకేంద్రాల్లో సమావేశాలు పెట్టి విస్తృతంగా అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. మరెన్నో సూచనలు చేసింది. కానీ అవి అమలుకు నోచుకోలేదు. మరొకపక్క పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సివస్తుంది. ఆ బలహీనతను సొమ్ము చేసుకోవడంలో కొన్ని ప్రైవేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఫలితంగా విద్యార్థులపై ఒత్తిడి పెరిగిపోతున్నది.అటు తల్లిదండ్రులకు చెప్పుకోలేక, ఇటుఒత్తిడి భరించలేక అర్థాంతరంగా ప్రాణాలు వదులుతున్న విద్యార్థులెందరో ఉన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.

నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను, ఆరు గుర్రాలతోనైనా వెనక్కు రాబట్టలేము.




గోల్డ్‌స్మిత్

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియట్

## ప్రజావాక్కు



### రెగ్యులర్ టీచర్లను నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలల్లో భారీఎత్తున విద్యా సంస్కరణలు చేపడుతున్నప్పటికీ ప్రతీ సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. అంతేగాక ప్రాథమిక స్థాయిలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. దీంతో ఉపాధ్యాయుల మీద ఒత్తిడి పెరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో పలు సింగిల్, డబుల్ టీచర్ స్కూళ్లు ఉన్నాయి. వీటిలో కేవలం ఒకరు లేదాఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు.టీచర్లలో ఒకరులేదా ఇద్దరుసెలవు పెడితే ఆ ప్రభావం విద్యార్థులచదువుపై తీవ్రంగాపడుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు విద్యాసంస్కరణలకు తోడు మధ్యాహ్నభోజనం, ఇతర కార్యక్ర మాలకారణంగా టీచర్లు ఒత్తిడికి గురవుతున్నారు. మామూలు స్కూలులో అయితే ఒక టీచర్‌సెలవుపెట్టినా మరో టీచర్‌తో నడిస్తారు.కానీసింగిల్, డబుల్ టీచర్‌స్కూళ్లలో మాత్రంఇబ్బందులు తప్పడంలేదు.కావునపూర్తిగారెగ్యులర్ టీచర్లను నియమించాలి. లేకపోతే సియార్పిలను ఎంటిఎస్ టీచర్లుగా పూర్తిగా ఒకేస్కూలులో పూర్తికాలంపనిచేసేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### గుత్తేదారునిదే బాధ్యత?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలకు, జాప్యానికి గుత్తేదారుడే బాధ్యుడు!రాష్ట్రానిదే బాధ్యత అని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో రివర్స్ టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలు తీసుకున్న గుత్తేదారు జరిగిన జాప్యానికి, నాణ్యతా ప్రమాణాలు పాటించనందువలన జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత గుత్తేదారునిదే. రాష్ట్రపాలకులు ఈవిషయంలో రాజీ పడకూడదు. పాలకులతప్పుడు నిర్ణయాలకు,గుత్తేదారుల వైఫల్యాలకు ప్రజలపై భారం పడకూడదు. ఇప్పటికే నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న జాప్యానికి నిర్మాణ వ్యయం పెరగడమే కాకుండా ప్రాజెక్టు ఫలితాలు పొందడంలోనూ పరోక్షంగా ఎంతో నష్టం జరుగుతున్నది. పాలకుల అనుభవరాహిత్యం, బాధ్యతారాహిత్యం వెరసి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

### మహిళలకు రక్షణ ఏది?

రాష్ట్రంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు లైంగిక దాడులు,కిడ్నాప్‌లు, యాసిడ్‌దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దళిత, గిరిజన బలహీన వర్గాలకుచెందిన మహిళలు ఎన్నోఅవమానాలకు గురవుతున్నారు.మరోవైపు పోలీసుసిబ్బందిలేక నేరాలను అదుపు చేయడం, నేరస్తులను పట్టుకొని శిక్షించడం కష్టమైపోతున్నది.

-ఎన్.స్వామి, నల్గొండజిల్లా

### అనాలోచిత విమర్శలు

రాష్ట్రంలో గ్రామ వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన అనాలోచిత విమర్శలు బాధాకరం. నిరుద్యోగం విలయతాండవం చేస్తున్న ఈ రోజుల్లో యువత చాలీచాలని జీతాలతో గంపెడు చాకిరీ చేస్తున్నారు. వీరి పట్ల సానుభూతి చూపించాల్సిందిపోయి,వారు గ్రామంలో ఉన్న అవివాహిత యువత వివరాలను సంఘ విద్రోహశక్తులకు అందచేస్తున్నారని కొన్ని సందర్భాల్లో వారికిడ్నాపింగ్‌కు కూడా సహకరిస్తున్నారని అనాధారిత విమర్శలు చేయడం సహించరానివిషయం. అధికారపార్టీ విధానాలపై ఎన్ని విమర్శలు చేసినాపర్వాలేదు. కాని ఉద్యోగస్తులపై ఈ విధమైన ఆరోపణలు చేయడం బాధాకరం. ఈ రకమైన వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు చిహ్నం. నిజానికి అత్తెసరు జీతాలతో రోజుకు పన్నెండు గంటలపాటు అవిశ్రాంతంగా గడపగడపకు వెళ్లి సేవలందిస్తున్న గ్రామ వాలంటీర్ల సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వెకిలి వ్యాఖ్యలు సబబుకాదు!

కరవుచంద్రబాబు కవలపిల్లలు అని రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి వ్యాఖ్యానించడం వారి అజ్ఞానాన్ని,అహంకారాన్ని తెలియచేస్తున్నది. వాస్తవానికి గత నాలుగు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టి, అకాలవర్షాలు,వరదలతో రైతాంగం ఎంతో నష్టపోయారు. అయినా వారికి అందిన సహాయం అరకొర మాత్రమే. ఈ సంవత్సరం రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.ఇందుకు ఎవరిని నిందిస్తారు?కొంతమంది సోషల్ మీడియాలో ఇలాంటితుంటరి వ్యాఖ్యలుచేయడం చూస్తున్నాం. మంత్రులు కూడా చేష్టలుడిగి, బాధ్యతలు మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. రైతులు ప్రకృతి వైపరీత్యాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.వారిని ఆదుకునే ఆలోచనలు మాని నోటిదూల వ్యాఖ్యలు చేస్తే తగినమూల్యం చెల్లించుకోవాలి.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

### నకిలీ విత్తనాల భయం

రాష్ట్రంలో వాతావరణం చల్లబడింది.నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. పలుజిల్లాల్లో వర్షం కురుస్తోంది. వేసవిలోనే దుక్కులు దున్ని విత్తనాలు నాటేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారు. అదును చూసి నాటేవిత్తనాలు మొలకెత్తడం జరుగుతోంది.ఇప్పుడు అన్నదాతలకు నకిలీపత్తివిత్తనాల భయం మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో పలు గ్రామాల్లో ఏజెంట్లద్వారా నకిలీ పత్తివిత్తనాలు అంటగట్టే ప్రయత్నాలు మొదలయ్యాయనే విమర్శలు వస్తూ ఉన్నాయి.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉమ్మడి పౌరసత్వం ఎవరికోసం?

**ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం,అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలను పెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు.**

నాదెండ్ల శ్రీనివాస్

యూనిఫామ్ సివిల్ కోడ్ ఆర్టికల్ 44 ప్రకారం ఒకే దేశం, ఒకే చట్టం, ఉమ్మడి పౌరస్మృతి అంటే ఇంతేనా? వినడానికి ఇంత సింపుల్‌గా ఉన్నా అమలు అంత ఈజీ కాదా? యూనిఫామ్ సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి?తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్రంలోని బిజెపి సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది? ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఖచ్చితంగా అమలు చేసే తీరుతుందా? ఇంతటి వ్యతిరేకత మధ్య అది సాధ్యమయ్యే పనేనా? యూనిఫామ్ సివిల్ కోడ్ అంటే ఏమిటి? ముందు దీని గురించి తెలిస్తేనే ఇది ఎందుకింత సున్నితమైన అంశంగా మారిందో అర్థమవుతుంది. కొన్ని వర్గాల వారు ఎందుకు దీనిని వ్యతిరేకిస్తున్నారో బిజెపి సర్కార్ ఎందుకు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుందో తెలుస్తుంది. ఉమ్మడి పౌరస్మృతి అంటే మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలాలేవు. పౌరులు ఆచరించే మతం,విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలాఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగ బేధాల్లేకుండా భారత పౌరులందరికీ ఒకేచట్టం వర్తింపచేయడమే యూనిఫాం సివిల్ కోడ్. ఈ డిమాండ్ దేశానికి స్వాతంత్య్రం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఇప్పటివరకు దేశంలో ప్రజాచట్టాలకు భిన్నంగా మతపరమైన చట్టాలున్నాయి. హిందూ వివాహ, వారసత్వ, చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. అయితే ఉమ్మడి పౌరస్మృతిలో ఎవరికి వాళ్లుగా అమలు చేసుకునే చట్టాలు చెల్లవు. దాంతో చాలా కాలంగా దేశంలో మెజారిటీ అయిన హిందువుల,మైనారిటీ అయిన ముస్లింలు యూనిఫామ్ సివిల్ కోడ్‌ని వ్యతిరేకిస్తూ వచ్చారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి పౌరస్మృతి అంశంపై చర్చ మొదలవడంతో ముస్లింల షరియా చట్టాలకు కౌంటర్‌గానే యూనిఫామ్ సివిల్ కోడ్ తెస్తున్నారనే అభిప్రాయాలున్నాయి. షరియా చట్టాలు అనాగరికంగా ఉన్నాయనేదే వాళ్ల వాదన. ఇందుకు ఇస్లాం మతంలో భార్యలకు విడాకులిచ్చే ట్రిపుల్ తలాక్‌ని ఉదాహరణంగా చూపిస్తున్నారు. 2019లో ట్రిపుల్ తలాక్‌ని నేరంగా మారుస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది. యూనిఫామ్ సివిల్ కోడ్ వచ్చే దాకా దేశంలో లింగ సమానత్వం సాధ్యం కాదనే వాదనలున్నాయి. కానీ ఉమ్మడి పౌరస్మృతి వల్ల కలిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కొత్త సమస్యలు పుట్టుకొస్తాయని చెబుతున్నారు విశ్లేషకులు.భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఉమ్మడి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. పౌరులు తమకు నచ్చిన మతాన్ని స్వీకరించేందుకు, అనుసరించేందుకు, వ్యాప్తి చేసేందుకు ఆర్టికల్ 25వీలు కల్పిస్తుంది. కానీ యూనిఫామ్ సివిల్ కోడ్ వల్ల మతస్వేచ్ఛ విషయంలో ఎలాంటి మార్పులుండవు. అయితే భిన్నమతాలు, నమ్మకాలున్న భారత్ లాంటి పెద్ద దేశాల్లో సివిల్ కోడ్స్ ద్వారా అందరినీ ఏకం చేయడమనేది ఎంతో కష్టమైన విషయం. హిందువులైనా, ముస్లింలైనా వాళ్లలో వాళ్లకు అనేకభిన్నమైన నమ్మకాలు,విశ్వాసాలు ఉంటాయి. హిందువుల్లోనూ భిన్న ఆచారాలు, సంప్రదాయాలు పాటించేవాళ్లున్నారు. ముస్లింలలోనూ షరియా చట్టాలను పాటించని వాళ్లున్నారు. బోరా ముస్లింలు ఆస్తుల వారసత్వం విషయంలో హిందువుల చట్టాలను అనుసరిస్తుంటారు. ఆస్తుల వారసత్వం విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చట్టాలున్నాయి. ఇక క్రైస్తవులు మెజారిటీగా




ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే గాని మతంకాదు. గోవాలో 1867 నాటి కామన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్తులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. అయితే యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు వల్ల కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. ఉమ్మడి పౌరస్మృతి తమ మతంపై, సంస్కృతిపై దాడి అని ముస్లింలు సహా మిగతా మైనారిటీ వర్గాలు భావించే అవకాశం ఉంది. మతం లాంటి వ్యక్తిగత విషయాల్లో ప్రభుత్వ జోక్యమేంటనే నిరసనలు తలెత్తొచ్చు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ద్వారా సంక్రమించే మత స్వేచ్ఛకు అడ్డంకిగా భావించొచ్చు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన సున్నితమైన అంశం కావడం వల్ల కొందరు దీనిని వ్యతిరేకించొచ్చు. ఇప్పటివరకు ఉమ్మడి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40 ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫామ్ సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఉమ్మడి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుంది. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఒకే దోపిడీ, ఒకే వివక్ష, ఒకే విధ్వంసం, ఒకే ఉన్మాదంతో జనాన్ని ముంచే యత్నాలకు ఇప్పుడు పాలకులకు ఉమ్మడి పౌరస్మృతి ఒక ఆయుధంలా దొరికింది. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా ఆర్థిక అసమానతలు అంతరించకపోగా పెరిగాయి. సామాజిక అసమానతలు అలానే ఉన్నాయి. ఉన్నవాడి బాధలకు, లేనివాడి బాధలకు ఏకరూపత లేదు. స్త్రీ, పురుషుల సమానత్వమూ సాధించబడలేదు. చదువుకునే హక్కును అందరూ ఇంకా పొందలేకపోతున్నారు. పసిపిల్లల ఆహారం, ఆరోగ్యం,అందరికి సమానంగా సాధించబడలేదు. ఉండటానికి కూడు, గుడ్డ, నీడ సమకూర్చలేదు. ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్నట్లుగా ఎన్నికల సమయంలో ఈ పౌరస్మృతి చట్టాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఒకటి మతాల మధ్య ద్వేషాలనుపెంచడం, రెండోది ఉమ్మడి పేరుతో సామాన్య బడుగు, బలహీన ప్రజల ప్రత్యేక హక్కులను కాలరాసి కార్పొరేట్లకు మేలు చేయడం. పేదల రాయితీలను రద్దు చేయడం అనేవి దీని మూలంగా జరిగే అనర్థాలు. చాలా మంది ప్రజలు ఉమ్మడి పౌరస్మృతి అనగానే మతపరమైన అంశమని, అదీ మన ప్రత్యర్థి మతాన్ని నియంత్రించేదని అనుకుంటున్నారు. కానీ ఇది అన్నిమతాలకూ, అందరు ప్రజలకూ సంబంధించినది. అందుకనే చాలా జాగ్రత్తగా ఆలోచన చేయాలి. ఆనాడు అంబేద్కర్ హిందూకోడ్ బిల్లును తీసుకువచ్చే ప్రయత్నం చేస్తే హిందూ సాంస్కృతిక మహాసౌధం కూలిపోతుందని వ్యతిరేకించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ హిందూ సంఘీయుల వారసులు ఇప్పుడెలా ఉమ్మడి విధానాన్ని ముందుకు తెస్తున్నారు? హిందూ సంస్కృతిలో ఏ అంశాన్నీ వేలెత్తి చూపడానికి వీల్లేదని వాదించిన వారే నేడు ఈ వివాదాన్ని ఎత్తుకోవడం వెనుక వారి ఉద్దేశాలు వేరుగా ఉన్నాయి. పర్సనల్ 'లా'లు ఒక్క ముస్లింలకే లేవు అన్ని మతాలకూ ఉన్నాయి. అందరూ సమానంగా వ్యవహరించడానికి మన రాజ్యాంగం అందరికి అన్ని హక్కులనూ కల్పిస్తున్నది కూడా. ముస్లిం షరియత్, పెండిళ్లు, తలాక్‌లకు మాత్రమే సంబంధించిన విషయం కాదు. కానీ ఆ రకమైన వైరుధ్యాన్ని ముందుకు తెచ్చి విద్వేషాలను నింపజూస్తున్నది. అందుకనే ఉమ్మడిస్మృతికి హిందూ రాష్ట్ర భావనకు సంబంధం ఉన్నదని, వేల సంవత్సరాలుగా భిన్న అభిప్రాయాలతో సంస్కృతులతో జీవిస్తున్నాం.మరో వెయ్యియేళ్లు జీవిస్తాం.వందల వేల సంవత్సరాలుగా దేశంలోని దళితులు, ఆదివాసీలు ఆర్థిక దోపిడీకి, లైంగిక దోపిడీకి గురవుతున్నందున వారికోసం ఎన్నో ప్రత్యేక చట్టాలు వచ్చాయి. మరి ఈ ఉమ్మడి స్మృతితో అవన్నీ ఉంటాయా? లేదా ఆదివాసీల కు 1/70 చట్టం ఉంది.రక్షించబడుతుందా? రిజర్వేషన్లు ఉన్నాయి. వాటి సంగతేమిటి? మహిళల వివక్షపై దాడులపై ప్రత్యేక చట్టా లున్నాయి. రేపు కోడ్‌వస్తే! బీఫ్ ఆహార హక్కుగా ఉంటుందా లేదా! ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా హడావిడి చేస్తే ఎలా? యూసీసీ లేకుండానే లింగ సమానత్వం సాధించ వచ్చని చెబుతున్నారు. ఏవైనా వివక్షతలుంటే పరిశీలించి ఆ చట్టాలను సవరించాలి. అంతేకానీ వైవిధ్యాలను, విభిన్నతలను వైరుధ్యంగా చేసే ప్రయత్నాలు సరికాదు. ●

# రాజకీయాల్లో వెనుకబడిన తరగతులు!


బుర్ర రవితేజ గౌడ్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి రెండు పర్యాయాలు తెలంగాణ సెంటిమెంట్ ముఖ్యపాత్ర పోషించింది. తదనంతరం తెలంగాణలో రాజకీయాలు అమాంతం మారిపోయాయి. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎంలతోపాటు కాన్షీరం స్థాపించిన బిఎస్పీ పార్టీ తెలంగాణలో మళ్లీ జవసత్వాలు కూడదీసుకునేందుకు యత్నిస్తుంది. టిడిపి, జనసేన పార్టీల ప్రభావం కూడా తెలంగాణలో లేకపోలేదు. సైద్ధాంతిక సారూప్యత కలిగిన వివిధ సంఘాల బలగం బిజెపి పార్టీకి బలం జాతీయవాదం, హిందుత్వవాదంతో తెలంగాణ ప్రజల్లోకి చొచ్చుకెళ్లాలి అనే బలమైన సంకల్పంతో వారి అధిష్ఠానం దృష్టి పెట్టినప్పటికీ నాయకుల లేమి పార్టీని వెంటాడుతోంది. దానికితోడు క్షేత్రస్థాయిలో సరైనసంఖ్యలో కార్యకర్తలు లేకపోవడం ప్రతికూల అంశం. ఇందుకు ప్రధానకారణం 2018 ముందు వరకు బిజెపి ఒంటరిగా పోటీ చేయకపోవడమే.కాంగ్రెస్ బలమైన సంప్రదాయ ఓటు బ్యాంకు, కార్యకర్తలు ఉన్నప్పటికీ రాష్ట్రస్థాయి నాయకులు మధ్య సయోధ్యలేకపోవడంతోపాటు, కొత్తగా అవతరించిన వైఎస్ ఆర్టిపి ధర్మసమాజ్ పార్టీ, ప్రజాశాంతి పార్టీలతోపాటు బిఎస్పీకూడా తీవ్రనష్టం కలిగించే ప్రమాదంఉంది. ఇది కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుకు గండి కొడుతుందనడంలో సందేహం లేదు. ఇటీవల వైఎస్‌టిఆర్టిపి కాంగ్రెస్‌లో విలీనం అనే ఊహాగానాలు వస్తున్న నేపథ్యంలో ఈ కలయిక ఇరువురికి శ్రేయస్కారమే అని చెప్పవచ్చు. ఆర్‌ఎస్పీ రాకతో బిఎస్పీ జోరందుకున్నది అన్నమాట వాస్తవం.అత్యంత ధన ప్రభావంతో జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో బిఎస్పీ నాలుగువేల పైచిలుకు ఓట్లు సాధించడం సాధారణ విషయం కాదు. ఇక పాత బస్తీలో ఎంత కుస్తీపడ్డా కూడా ఎంఐఎం స్థానాలు చెక్కుచెదరడం కష్టమే. దాదాపు ప్రతి పార్టీకి ఏదో ఒక బలమైన సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతూ కావాల్సినన్ని విరాళాలు ఇస్తూ ప్రతిగా తమ ప్రభుత్వ ఏర్పాటు జరిగినప్పుడు ప్రతిఫలాలు పొందుతారు. కానీ బలహీన సామాజిక వర్గం మద్దతుతో విశారదన్ మహారాజ్ స్థాపించిన ధర్మసమాజ్ పార్టీ ఒక సామాజిక విప్లవానికి ఊపిరి ఊదింది. బలహీన, బలమైన సామాజిక వర్గాల ఓటర్లు అధికశాతం ముందే తమ నిర్ణయం ముందే తీసుకుంటారు. కానీ దాదాపు 50శాతం జనాభా కలిగిన వెనుకబడిన తరగతులకు చెందిన బీసీల ఓట్లే ఏ పార్టీకి పగ్గాల అప్పచెప్పాలో నిర్ణయిస్తాయి. ఇందుకు కారణాలులేకపోలేదు. తెలంగాణలో 144కులాలను బిసీలుగా గుర్తించారు. బీసీల కేంద్రంగా ఏ పార్టీ నిలదొక్కుకోలేకపోవడం ఒక కారణమైతే, బిసి కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు తలొక పార్టీకి వత్తాసు పలకడం మరో కారణం.చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లేకపోవడం, వారి మధ్య ఐక్యత లేకపోవడంవల్ల రాజ్యాధికారంలో వాటా సంపాదించలేకపోయినప్పటికీ, నిర్ణయ అధికారం మాత్రం ఇప్పటికీ వీరి చేతుల్లోనే ఉంది. ఎన్టీఆర్ హయాంలో బిసిలు టిడిపికి వెన్నుముకగా నిలిచారు. ఆ హయాంలో బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు,సంక్షేమ పథకాల్లో సింహభాగం బిసిలకు దక్కేది.తెలంగాణ ఉద్యమంలో భాగంగా బిసిలు టిడిపి నుండి టిఆర్‌ఎస్‌వైపు వైపు తిరిగారు.కానీ గత తొమ్మిదేళ్లలో బిసిలు పొందిన ప్రతిఫలం లేకపోగా స్థానికసంస్థల్లో రిజర్వేషన్లు 33శాతం నుండి 23శాతం తగ్గించారు. అంటే బిసిలకు రాజకీయ అవకాశాలు తగ్గినట్లే అని చెప్పాలి. బిసిలకు సంక్షేమ పథకాలు కూడా అంతంత మాత్రంగానే ఉండడంతో ఈ వర్గంలో బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్‌పై వ్యతిరేకత ఏర్పడింది. అది గమనించిన ఆ పార్టీ ప్రధాన నాయకుడు ఎన్నికల ముందు బిసి బంధుపథకం తెరపైకి తెచ్చారు. అదేవిధంగా మొన్నటి వరకు బిజెపి కూడా బిసిలను ఆకర్షించే విధమైన హామీలు ఇవ్వడంతోపాటు సంస్థాగతంగా పార్టీ పదవులలో బిసిలకు పెద్దపీటవేశారు. కానీ మొన్న రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి బండిసంజయ్ తప్పించడాన్ని బిజెపి పార్టీ బిసిలను అవమానపరిచారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బిసి డిక్లరేషన్, బిసిల జనగణ చేస్తామంటూ 50 శాతం సీట్లు బిసిలకు కేటాయిస్తామని ప్రజల్లోకి వెళ్లబోతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. కొన్ని పార్టీలవల్ల బలహీన సామాజికవర్గాల ప్రజల ఓట్లు చీలడం అనివార్యం.కాబట్టి 66శాతం ఓట్లు కలిగిన బిసి సామాజిక వర్గం కీలకపాత్ర పోషించనుందనడంలో సందేహం లేదు. కాబట్టి ఏ పార్టీ బిసి ప్రజల మన్ననలు పొందుతుందో ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. రాజకీయ చైతన్యంలేని సామాజిక వర్గాలు ఆర్థిక పురోగతి సాధించడం కష్ట సాధ్యమైన పని అని ప్రజలు గుర్తించాలి. ●

# మానవుని తప్పిదమే విపత్తులకు మూలం

డి.జె మోహనరావు

ప్రకృతి నుండి ఆశించాలే తప్ప దానిని శాసించకూడదనేది అక్షర సత్యం. న్యూటన్ శాస్త్రవేత్త చెప్పిన చర్యకి ప్రతిచర్య ఉంటుందనే సూత్రం పర్యావరణానికి కూడా వర్తిస్తుందేమో అన్న సందేహం నిన్నటి ఉత్తర భారత రాష్ట్రాలలో చూస్తున్న భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల విలయాన్ని చూశాకా కలుగకమానదు. విపత్తులు రావడానికి మానవుడు ఆవరణానికి చేస్తున్న ద్రోహమే అని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. మొన్నటి నుండి హిమాచల్‌ప్రదేశ్, హరియానా, పంజాబ్, ఢిల్లీ, జమ్మూకాశ్మీర్‌లలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు పొంగిపొర్లుతున్నాయి. వరదలతోపాటుగా అక్కడక్కడ కొండ చరియలు విరిగిపడడం వలన ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. ఈ రాష్ట్రాలలో భారీ వర్షానికి కారణం రుతుపవనాలు, వీటికి తోడైన పశ్చిమ దిశ గాలులని భారతవాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ గాలులనేవి మధ్యధరా సముద్రంలో ఉద్భవించి మధ్య ఆసియా తూర్పు ప్రాంతంవైపు కదిలే అల్పపీడనం. దీని కారణంగా ఉత్తర భారతదేశ వాతావరణంలో మార్పులు వస్తాయి. జులైలో దేశం మొత్తం మీద కంటే 30 శాతం ఎక్కువ వాయువ్యంలో సాధారణం కంటే 52 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. హిమాచల్‌ప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం 8 మిల్లీమీటర్లు. కానీ మొన్న 103.4 మిల్లీ మీటర్లు వర్షం పడింది. అదే రోజు రాత్రి ఎనిమిదిన్నర వరకు36 గంటల వ్యవధిలో ఢిల్లీలో రికార్డుస్థాయిలో 260 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. జులై నెల మొత్తం 195.8 మిల్లీమీటర్ల వర్షం కురియాల్సి ఉండగా రోజున్నరలోనే 30 శాతం ఎక్కువ నమోదయింది. 40 ఏళ్లలో జులై నెలలో ఒకే రోజు అత్యధిక వర్షం నమోదయిందని వాతావరణ శాఖ తెలిపింది. 1958 తరువాత జులై నెలలో ఇలా జరగడం ఇది మూడోసారి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి సగటు వర్షపాతం కంటే 10 రెట్లు ఎక్కువ కురిసింది. గత యాభై యేళ్లలో తమ రాష్ట్రం ఇంత భారీ వర్షాలు చూడలేదని సాక్షాత్తు హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం అక్కడి ఘోర పరిస్థితికి నిలువుటద్దం. ఈ రాష్ట్రంలో చాలా వంతెనలు తెగిపడ్డాయి. కార్లు, జీపులు, లారీలు వరదల్లో కొట్టుకుపోయాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో భుంతర్ వ్యాలీ వంతెన బియాస్‌నది



వరద ధాటికి కొట్టుకుపోయింది. ఎన్నో భవనాలు నేలమట్టమయ్యాయి. జలవిద్యుత్ కేంద్రాలు మూతపడ్డ కారణంగా కొన్ని గ్రామాలు చీకట్లో కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా గ్రామాల ప్రజలకు తాగునీరు లేదు. ఆహారం లేదు. అత్యవసర రోగులకు వైద్యసదుపాయం లేదు. పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. కోట్ల విలువైన ఆస్తినష్టం జరిగింది. జనజీవనం అస్తవ్యస్తం అయింది. ఉత్తరాఖండ్‌లోని జుమ్మగడ్ నదిపై వంతెన కూలిపోవడం వలన చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గులార్ వద్ద కొండచరియలు విరిగిపడి గంగానదిలో జీపు పడి అందులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు చనిపోయారు. పోంచ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఆర్మీ జవానులు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు. జమ్మూ శ్రీనగర్ జాతీయరహదారిపై కొండచరియలు విరిగిపడడంతో ఎంతో మంది అమర్నాథ్ యాత్రికులు మార్గమధ్యంలో చిక్కుకున్నారు. ఢిల్లీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. యమునా, బియాస్ నదులతో చాలా నదులు పొంగిపొర్లుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు వీధుల నుండి నీటిని పారద్రోలేందుకు అనేక ప్రాంతాలలో పంపులను ఉపయోగించారు. నివాసితులు మోకాళ్లలోతు నీటిలో కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవు నిచ్చారు. మనదేశ భూభాగంలో సుమారు 30 శాతం వరదలకు గురవుతుంది. దేశంలో వరద ముప్పున్న 50 మిలియన్ హెక్టార్ల భూమిలో 24.9 శాతం ఉత్తరప్రదేశ్, 15 శాతం బీహార్ రాష్ట్రాల్లోనే ఉంది. గంగా, బ్రహ్మపుత్ర, సింధు, ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలలో ఎక్కువ వరదలు వస్తాయి. ఈ వరదల వలన ప్రతియేటా సుమారు 1464 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. 86,288పశువులు మరణిస్తున్నాయి. ఈ వరదలు రావడానికి వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన, పట్టణీకరణలలో భాగంగా లోతట్టు పంటభూములను నివాస స్థలాలుగా మార్చడం, మైనింగ్ మొదలగు మానవ కార్యకలాపాలు ముఖ్యభూమికను పోషిస్తాయి. ఇంకా రోడ్లు, కరకట్టలు, రైల్వే మార్గాలు, కాలువలు మొదలైనవి నదుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకోవడం వరదలకు కారణమవుతున్నాయి. వీటిని నివారించడానికి పర్యావరణ కాలుష్యం లేకుండా చూసుకోవాలి. అడవులను కాపాడుకోవాలి. పట్టణాల్లో వర్షం నీరు సాఫీగా పోయేటట్లు ప్రణాళికలు రూపొందించాలి. ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. పర్యావరణానికి హాని కలిగించరాదు. ●



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం జులై 13 2023


# సీసీ డ్రైన్ కల్వర్టు బద్దలు కొట్టడంతో రాకపోకలకు అంతరాయం



**గోకవరం, జులై 12, (ప్రభాతవార్త):** గోకవరం ఆచియ్యపేటలో పంజా వారి వీధి మెయిన్ డ్రైన్ కల్వర్టు నిర్మాణం నిమిత్తం బద్దలు కొట్టి సుమారుగా నెల రోజులు అయింది కానీ ఈరోజు వరకు పని మొదలు పెట్టలేదు అక్కడ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు చిన్నపిల్లలు ముసలివారు డ్రైను దాటుకుంటూ అందులో పడుతున్నారు ఈ విషయం రెండు రోజులు ముందు పంచాయతీ ఈ ఓ దృష్టికి తీసుకు రావడం జరిగింది కానీ ఈరోజు వరకు ఎటువంటి స్పందన లేదు ఈరోజు కాగిత పూర్వకంగా మరల ఇఓ 7 కంప్లైంట్ ఇవ్వడం జరిగింది వారు తగు చర్యలు తీసుకొని యెడల అక్కడ ప్రజలందరూ దారి ఏర్పాటు చేసుకోవడానికి రెడీగా ఉన్నారనీ గ్రామస్తులు తమర్ల రాంబాబు, ఎర్ర పెద్ద, గరుగు విష్ణు, కుందం బాబ్జీ, బండి మణి, కంచర్ల అవినాష్ తెలిపారు.

# నీలాద్రిరావు పేట బిసి కాలనీకి బ్రిడ్జి కల నెరవేరింది

## - బ్రిడ్జి ప్రారంభించిన కలెక్టర్, కురసాల, ఎంపి, ఎమ్మెల్యే
## -ఎమ్మెల్యే, సర్పంచ్ కృషితో మా కష్టాలు తీరాయి



**గండేపల్లి, జూలై 12 (ప్రభాతవార్త):** పుష్కర కాలువపై వంతెన ఏర్పాటుతో నీలాద్రిరావుపేట బీసీ కాలనీ వాసుల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం పరిధిలో గండేపల్లి మండలం, నీలాద్రిరావుపేట గ్రామంలో పుష్కర కాలువపై ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధులు రూ. 48.50 లక్షలతో నిర్మించిన వంతెనను కాకినాడ ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఆసుపత్రికి వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉండేదని.. ఇప్పుడు ఈ వంతెన ప్రారంభంతో అలాంటి బాధలు తప్పాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కృషితో వంతెన అందుబాటులోకి వచ్చిందని.. ఇకపై బీసీ కాలనీ వాసులు హాయిగా రాకపోకలు సాగించేందుకు వీలవుతుందన్నారు. వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సీఎస్ఆర్ కింద నిధులు మంజూరు చేశారని.. నీలాద్రిరావుపేట ప్రజల తరపున జిల్లా కలెక్టర్‌కు, స్థానిక శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ రూ. 48.50 లక్షల సీఎస్ఆర్ నిధులతో వంతెన ఏర్పాటు చేయడం జరిగిందని.. ఇంకా ఏమైనా నిధులు అవసరమైతే ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆరు నెలల్లోనే పనులు పూర్తిచేసి వంతెనను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వంతెన ద్వారా 300 కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు వంతెన ఏర్పాటుకు ఎంతో కృషి చేసినట్లు వెల్లడించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ అంబులెన్స్ (మిగతా 6వ పేజీలో)

# ఓఎన్‌జిసి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛత పక్వాడ



**ఆలమూరు, జులై 12, (ప్రభాత వార్త):** ఆలమూరు మండలం ఓఎన్జిసి రాజమండ్రి అసోసియేట్ ద యంగ్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ పెదపళ్ళ ఓఎన్జిసి రాజమండ్రి వారి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛత పక్వాడ అనే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని పెదపళ్ళ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తూరు సెంటర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, పరిసర గ్రామ ప్రజలచే పెదపళ్ళ గ్రామ పంచాయతీ నుండి కత్తూరు సెంటర్ హైస్కూల్ వరకు స్వచ్ఛభారత్ స్వచ్ఛ పక్వాడ అనే నినాదంతో భార్య ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెదపళ్ళ సొసైటీ చైర్మన్ నెక్కంటి వెంకట రాయుడు (బుజ్జి) గ్రామ సర్పంచ్ ఏడిద సత్యశ్రీ మెహర్ ప్రసాద్, ఓ.ఎన్.జి.సి డీజీఎం హెచ్ ఆర్ డా.శ్రీనివాస్, యంగ్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూడి సుశీల పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ స్వచ్ఛత పక్వాడ అనే ఈ కార్యక్రమం ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయని, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్లాస్టిక్ నిషేధం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఆరోగ్యరీత్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డా. శ్రీనివాస్, పూడి సుశీల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులకు, గ్రామ ప్రజలకు జ్యూట్ బ్యాగ్స్, టీషర్ట్స్, టోపీ, మిల్లెట్స్ ఆరోగ్యానికి ఉపకరించే జొన్నలు, రాగులు, స్వీట్స్, డ్రింక్స్ పంచారు. పెదపళ్ళ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు పారిశుద్యానికి ఉపకరించే డస్ట్‌బిన్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హెచ్‌ఆర్ అనిత, యశ్వంత్, పెదపళ్ళ గ్రామ పంచాయతీ సెక్రటరీ ఓబుల్ రెడ్డి, వేణు, విఆర్ఓ కుమార్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బడి ఈడు గల బాలబాలికలందరూ విధిగా బడికి చేరి చదువుకోవాలి : కలెక్టర్ కె.మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 12, (ప్రభాతవార్త):** జిల్లాలో ఏ ఒక్క విద్యార్థి బడి బయట ఉండరాదని, బడి ఈడు గల బాలబాలికలందరూ విధిగా బడికి చేరి చదువుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కే.మాధవీలత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక నాగరాజా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టరు, విద్యాశాఖ అధికారులతో కలిసి పర్యవేక్షించి, బడి బయట పిల్లలను తిరిగి బడిలో చేర్చారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, నమోదు, నిలకడ నిష్పత్తి (గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో..జి ఈ ఆర్) సమతూకంలో ఉండేలా చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ డా.మాధవీలత అన్నారు. పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థి తన చదువును విజయవంతంగా పూర్తి చేసి ఉన్నత చదువులకు వెళ్లాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని, మధ్యలో ఏ ఒక్కరూ.. ఏ కారణంతోనూ చదువు మానేయడానికి వీలు లేదని కలెక్టర్ అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో మార్చి నెలలో తప్పిన వారికి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పెట్టి పై చదువులకు వెళ్లే అవకాశం కల్పించారు. తద్వారా విద్యా సంవత్సరం వృథా కాకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఆ సప్లిమెంటరీ పరీక్షల్లో కూడా తప్పిన విద్యార్థి, సమయాన్ని బయట వృథాగా గడపకుండా తిరిగి రెగ్యులర్ విద్యార్థిగా పాఠశాలలో పదిలో చేరే అవకాశం కల్పించడం ముదావహం అన్నారు. పదవ తరగతి తప్పిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకోవాలన్నారు. శానిటోరియం అంగన్ వాడీ కేంద్రం నుండి బి.పూజిత, పి.జస్విన్‌లను శ్రీ నాగరాజా ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చారు. శ్రీ నాగరాజా ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 8వ తరగతి చదివి మధ్యలో బడి మానివేసిన దుప్పాడ ఉమశ్రీని తిరిగి 8వ తరగతిలో జాయిన్ చేయడం జరిగిందని కలెక్టరు అన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో తప్పిన కుప్పిలి అశ్విని అనే విద్యార్థిని ఆనంద నగర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో చేర్పించడం జరిగిందని, జె.భవాని గణేష్, వై.తులసి గౌరీ, ఐ.చిన్నికృష్ణలను ఎస్ కె.వి టి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో చేర్పించినట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రేంజ్ డిఐ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్ కుమార్, శ్రీ నాగరాజా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.చక్రధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని మోటూరి మంగారాణి, ఎస్.కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.వి ఎమ్.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.


# రైల్వే లైన్ నిర్మాణం టిడిపితోనే సాధ్యం

## భవిష్యత్తుకు భరోసా చైతన్య బస్సు యాత్రలో కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు, తెలుగు మహిళలు



**అంబాజీపేట, జులై 13, (ప్రభాతవార్త):** కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ నిర్మాణం టిడిపితోనే సాధ్యమని టిడిపి అమలాపురం పార్లమెంట్ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ అన్నారు. పి గన్నవరం నియోజకవర్గంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య బస్సు యాత్ర బుధవారం జరిగింది. తొలుత అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బస్సు యాత్రను హరీష్ మాధుర్ జెండా ఊపి ప్రారంభించారు. అయినవిల్లి నుండి ముక్కామల లాకుల సెంటర్, ఇరుసుమండ, పుల్లేటికుర్రు, కె.పెదపూడి పెదపూడి మీదుగా అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్కు చేరుకుంది. ఈ సందర్భంగా హరీష్ మాధుర్ మాట్లాడుతూ రైల్వే లైన్ నిర్మాణానికి అప్పటి టిడిపి ప్రభుత్వం కేటాయించిన రూ. 130 కోట్ల జీ.ఓను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనాకాలంలో రాష్ట్ర వాటాగా చెల్లించాల్సిన రూ.280 కోట్లను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టి రైల్వే లైన్ నిర్మాణం పూర్తి చేయడంతో పాటు కోనసీమకు రైల్వే కూతను వినిపిస్తామని హరీష్ మాధుర్ చెప్పారు. వైసీపీ పాలనలో నిరుద్యోగం పెరిగిపోవడంతో పాటు ఉపాధి అవకాశాలు లేక యువత పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారన్నారు. అధిక ధరలతో సామాన్యుడిపై మోయలేని భారం మోపారని, ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీలను వైసీపీ ప్రభుత్వం అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపిని అధికారపీటమెక్కించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాజీ ఎంపీ మహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్సులు నామన రాంబాబు, డొక్కా నాథ్ బాబు, మద్దాల సుబ్బారావు, చిట్టూరి శ్రీనివాస్, నేదునూరి వీర్రాజు, గణపతి వీర రాఘవులు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, బొంతు పెద బాబు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, చిన్నం బాల విజయ రావు, మందపాటి కిరణ్ కుమార్, పబ్బినీడి రాంబాబు జల్లి బాలరాజు, మేడిది శ్రీను, దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, ముత్యాల సాయి సత్యనారాయణ, మొల్లేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా కార్యాలయం ప్రారంభించిన సోము



**అమలాపురం, జులై 12, (ప్రభాతవార్త):** అమలాపురం యర్రమిల్లి వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ జిల్లా శాఖ కార్యాలయాన్ని బుధవారం ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ కోనసీమ అల్లర్ల కేసులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే కేసులు ఎత్తి వేస్తున్నట్లు జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కోనసీమ అల్లర్ల కేసు యువతపై పెట్టిన ఎఫ్ఐఆర్ ఆన్లైన్‌లో తొలగించాలి. యువతకు పాస్పోర్ట్, ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధమైన ఆటంకాలు లేకుండా వైయస్ జగన్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సోము డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్రి చిట్టిబాబు, మోకా వెంకట సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్, అరిగెల తేజా వెంకటేష్ పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష... ప్రభుత్వ పథకాలకు శ్రీరామరక్ష



**గండేపల్లి, జూలై 12 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలో గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా, జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా, కాకినాడ గ్రామీణ నియోజకవర్గం శాసనసభ్యులు కురసాల కన్నబాబు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. అనంతరం నీలాద్రిరావుపేటలో జరిగిన జగనన్న సురక్ష శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ గతంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని.. ఇప్పుడు ఆ పరిస్థితిలో పూర్తిగా మార్పు వచ్చిందన్నారు. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే మన అవసరాలను ప్రభుత్వమే గుర్తించి.. ఇంటి దగ్గరికే వచ్చి సేవలు అందించే పరిస్థితి వచ్చిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కుల, ఆదాయ తదితర ధ్రువీకరణపత్రాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రభుత్వ సేవలు ప్రజల గడప వద్దనే అందుతున్నాయని.. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజలకు అవసరమైన సేవలను గుర్తించారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఈ రోజు 420 వరకు కుల, ఆదాయ తదితర ధ్రువీకరణపత్రాలు, సేవలు అందించడం జరిగిందన్నారు. ఉచితంగా సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు వివరించారు. పోలవరం కెనాల్ స్పాయిల్‌పై బ్యాంక్‌పై ఇళ్లస్థలాలు పొందిన వారికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే చంటిబాబు కోరారని.. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ వారంలోనే ప్రత్యేకంగా జగ్గంపేట నియోజకవర్గానికి సంబంధించి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. (మిగతా 6వ పేజీలో)

# బీసీలకు భరోసా కలిగించేది బీసీ రక్షణ చట్టం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



**ఆలమూరు, జులై 12, (ప్రభాతవార్త):** బలహీన వర్గాల కుటుంబాలకు భరోసా కలిగించేది తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన బీసీల రక్షణ చట్టంమని కొత్తపేట నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్ అన్నారు. ఆలమూరు మండలం మడికిలో మండల బీసీ సెల్ అధ్యక్షులు చెల్లబోయిన సింహాచలం అధ్యక్షతన బీసీ సెల్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాగర్ మాట్లాడుతూ ఇటీవల తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టోలో అంశాలను ప్రజల్లో అవగాహన కలిగించడానికి బీసీ నేతలందరూ కృషి చేయాలని కోరారు. బీసీల ద్రోహి జగన్మోహన్రెడ్డి అని, రాష్ట్రంలో బలహీన వర్గాలపై దాడులను వైసిపి పార్టీ ప్రోత్సహిస్తుందని దుయ్యబెట్టారు. అనంతరం గ్రామంలో బీసీల ఐక్యత వర్ధిల్లాలని బీసీలను కోరుతూ టిడిపి నేతలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కేత శ్రీనివాసరావు, మానే గోవింద్, వెలిగట్ల త్రిమూర్తులు, వీరి గోపాలకృష్ణ, వెలగదుర్తి నరసయ్య, గుత్తుల శ్రీనివాస్, సూరంపూడి పట్టాభి రామయ్య, రేలంగి రామమూర్తి, కేత రాంబాబు, చీపురుపల్లి గణేష్, పాలకొల్లు రాంబాబు, బోక్కా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షలో సమస్యలు వెల్లువ



**అమలాపురం రూరల్, జులై 12, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం కామనగరువు గ్రామ సచివాలయం-1 వద్ద బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సమస్యలు వెల్లువ కనిపించింది. వివిధ సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు బాధితులు ఎగబడ్డారు. గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయా సమస్యలు చెప్పుకునేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు. మెయిన్ విలేజ్‌లో సరైన డ్రైన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామంటూ పలువురు స్థానికులు అధికారుల ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజ్ నిర్మించకపోతే మురుగునీరు పంట కాలువలోకి వదిలేస్తామంటూ హెచ్చరించారు. దాంతో జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, ఎంపీపీ కుదుపూడి భాగ్యలక్ష్మి, గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, తహాశీల్దార్ పరమట శ్రీ పల్లవిలు స్పందించారు. డ్రై నిర్మాణానికి నిధులు మంజూరు చేయడమే కాకుండా కొంతమేర పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన డ్రైన్ కూడా పూర్తి చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మరొకరి విద్యుత్ మీటర్ సర్వీస్ నెంబర్ తన ఆధార్ నెంబర్‌కు లింక్ అవ్వడంతో మూడవ దఫా వైయస్సార్ చేయూత పథకానికి దూరమయ్యానంటూ మాకే నాగవేణి అనే బాధితురాలు అధికారులు ముందు వాపోయింది. ఆ సర్వీస్ నెంబర్ తనది కాదంటూ విద్యుత్ శాఖ అధికారులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం సచివాలయంలో అందజేసిన ఇంతవరకు తనకు చేయూత డబ్బులు జమ కాలేదని ఆవేదన వెల్లబుచ్చింది. రేషన్ కార్డు కోసం ఎన్నో ఏళ్ల నుండి అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న ఇంతవరకు రేషన్ కార్డు మంజూరు చేయలేదంటూ కామన లక్ష్మి వెంకటేశ్వరరావు అనే బాధితుడు తహాశీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. ఇలా ఎన్నో సమస్యలపై ప్రజాప్రతినిధులకు అధికారులకు బాధితులు విన్నవించుకున్నారు. అనంతరం వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెండు గంగాభవాని దుర్గాప్రసాద్, మండల కన్వీనర్ చొల్లంగి సుబ్రామ్, వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షులు రాజులపూడి మురళీకృష్ణ, కార్యదర్శి ఏఎస్ వి ఎస్ఎస్ రాజేశ్వరరావు, జేఏబీసీ పి ఆదినారాయణ, వీఆర్వో వల్లి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సచివాలయం-2 వద్ద జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఈవోపిఆర్డీ మల్లిఖార్జునరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థల వివాదం..పురుగుల మందు త్రాగేస్తానంటూ బెదిరింపు

**- వీఆర్వోకు రూ 50 వేలు ఇచ్చానంటూ ఆరోపణ**

**అమలాపురం రూరల్, జులై 12, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం కామనగరువు గామ పరిధి రాజులపూడి వెంకటేశ్వరరావు కాలనీలో స్థల వివాదం రాజుకుంది. నన్ను ఖాళీ చేయిస్తే పురుగుల మందు త్రాగేస్తానంటూ ఒక మహిళ ఇటు ప్రజాప్రతినిధులను, అటు అధికారులను బెదిరించింది. ఈ స్థలం కోసం వీఆర్వోకు రూ 50వేలు లంచం ఇచ్చానంటూ ఆరోపించడంతో అక్కడ వారంతా అవాక్కయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే...రాజులపూడి వెంకటేశ్వరరావు కాలనీ స్థల సేకరణకు దాసరి రాఘవమ్మ కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. దాంతో అప్పట్లోనే ఆ కాలనీలో ఆ కుటుంబానికి ఇళ్ళ స్థలాల పట్టాలు కూడా ఇచ్చారు. అయితే ఆమె అంతటితో ఆగకుండా అదే కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన చిటికెన లోవలక్ష్మికి ఇచ్చిన ఇళ్ళ స్థలాన్ని కూడా రాఘవమ్మ ఆక్రమించేశారు.తన స్థలం ఖాళీ చేయాలంటూ లోవలక్ష్మి కోరినప్పటికీ రాఘవమ్మ మొండికేశారు. తనకిచ్చిన ఇంటి స్థలంలో రాఘవమ్మ ఇంటి నిర్మాణం చేపడుతున్నట్టు రెవెన్యూ అధికారులకు లోవలక్ష్మి ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన తహాశీల్దార్ పరమట శ్రీ పల్లవి ఈ భూవివాద వ్యవహారంపై అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. రాఘవమ్మ ఆక్రమించిన స్థలం లోవలక్ష్మీదేనని అధికారులు నిర్ధారించారు. వెంటనే ఖాళీ చేయాలంటూ తహాశీల్దార్ ఆదేశించారు. దాంతో ఆగ్రహించిన రాఘవమ్మ ఈ స్థలం కోసం వీఆర్వోకు రూ 50వేలు లంచం ఇచ్చానంటూ ఆరోపించింది. ఆమె మాటలకు ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తహాశీల్దార్ శ్రీ పల్లవి వెంటనే స్పందించారు. ఇది ఏమిటంటు వీఆర్వోను ప్రశ్నించారు. ఇంతలో నాకు అన్యాయం చేస్తారా అంటూ తహాశీల్దార్ ఎదుటే దాసరి రాఘవమ్మ పురుగుల మందు త్రాగడానికి ప్రయత్నించింది. దాంతో ఆమెను కుటుంబ సభ్యులు, అధికారులు అడ్డుకున్నారు. రాఘవమ్మ ఏ విధమైన పురుగుల మందు త్రాగలేదని తహాశీల్దార్ తేల్చి చెప్పారు. కాని రాఘవమ్మ మాత్రం అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరింది. ఈ విషయంపై ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కె శంకరరావు ను వివరణ కోరగా ఆమె ఏ విధమైన పురుగులు మందు త్రాగలేదని నిర్ధారించారు. చిటికెన లోవలక్ష్మికి ఇళ్ల స్థలం అప్పగించి న్యాయం చేయాలంటూ స్థానికులంతా అండగా నిలిచారు.

# మొబైల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ కిషోర్ బాబు

**- పాత కొత్తూరులో వారధి అవగాహన సదస్సు**

**- ప్రొజెక్టర్ ద్వారా ప్రజలకు ప్రమాదాలపై అవగాహన**




**శంఖవరం, జులై 13, (ప్రభాతవార్త):** మొబైల్ టెక్నాలజీతో మోసాలు అధికంగా జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు అన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి పంచాయతీ పరిధిలోని పాత కొత్తూరు గ్రామంలో గల రావిశెట్టి వద్ద బుధవారం రాత్రి వారధి అవగాహన సమావేశం నిర్వహించారు. సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ అధ్యక్షతన పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన వారధి సమావేశంలో సీఐ మాట్లాడుతూ ప్రధానంగా యువతులు సెల్ ఫోన్‌లో అవతలి వ్యక్తి ఎవరో తెలియకుండా మాట్లాడటం, తర్వాత మోసాలకు గురవుతున్నారన్నారు. సెల్‌ఫోన్ల ద్వారా వచ్చే నకిలీ రుణాల సమాచారాన్ని నమ్మరాదని, ఓటీపీ చెప్పమని అడిగినా చెప్పరాదన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే వారధి సమావేశం ముఖ్యోద్దేశ్యమని తెలిపారు. యువత గంజాయి, మద్యానికి లోనై బైక్‌లతో ఇద్దరు ముగ్గురితో వేగంగా నడిపి ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. గతేడాది జిల్లాలో 175 మంది ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఎస్సై అజయ్ బాబు మాట్లాడుతూ మోసగాళ్లు ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలతో ముందుకు సాగుతున్నారని ఇటీవల కాలంలో ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన కుటుంబాలను తెలుసుకొని ప్రభుత్వ పరంగా వైద్య సేవలు పొందారు కావున మీ మొబైల్‌కు ఓటిపి వస్తుందని తెలియపరచాలంటూ ఫోన్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని, ఇది అన్నవరంలో జరిగిన సంఘటనని పేర్కొన్నారు. ముందుగా ప్రొజెక్టర్ ద్వారా ప్రమాదాలు మోసాలు జరిగే తీరును తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గౌతునాగు ఎంపీటీసీ చల్లా ప్రసాద్ జిలకర విష్ణు దడాల బాబ్జి జిలకర లక్ష్మణరావు రామిశెట్టి వీరబాబు మాదే పల్లి మహేష్ మహిళా పోలీసులు రజియాన సుల్తాన్ ఉష రాణి మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీలాద్రిరావు పేట బిసి కాలనీకి బ్రిడ్జి కల నెరవేరింది

(5వ పేజీ తరువాయి)

రావడానికి కూడా దారిలేని పరిస్థితి ఉండేదని.. ఇప్పుడు ఈ వంతెన ఏర్పాటుతో బీసీ కాలనీ వాసుల కష్టాలు తీరాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చంటిబాబు పట్టుబట్టి వంతెన ఏర్పాటుకు కృషిచేశారన్నారు. గౌరవ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని.. ప్రజాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తున్నట్లు వెల్లడించారు.

చంటిబాబు హయాంలో జగ్గంపేట నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ వంతెన లేక నీలాద్రిరావుపేట బీసీ కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడ్డారని. ఈ రోజు వంతెన ఏర్పాటవడం చాలా ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. సరిగా నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి నుంచి రెండు వాహనాలు తప్పు కోవడానికి వీలుగా ఉండేవిధంగా వంతెన ఏర్పాటైందని.ప్రజల రాకపోకలకు, వ్యవసాయ కార్యకలాపాలు హాయిగా కొనసాగించేం దుకు వంతెన వీలుకల్పిస్తుందన్నారు. దాదాపు 30 ఏళ్లుగా బీసీ కాలనీ వాసులు ఇబ్బందులుపడ్డారని.ఈ ప్రభుత్వం వచ్చాక ప్రత్యేకంగా వంతెన ఏర్పాటుపై దృష్టిసారించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సహకారంతో సీఎస్ఆర్ ఫండింగ్ ద్వారా వంతెన ఏర్పాటు చేశామని, ఈ వంతెన సామాన్య ప్రజానీకంతో పాటు రైతులకు కూడా బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్య మంత్రి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చంటిబాబు తెలిపారు. మా హయాంలో వంతెన ఏర్పాటుకావడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ఎంపీపీ చలగళ్ల దొరబాబు, జడ్పిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, సర్పంచ్ ములంపాక సురేష్, జగ్గంపేట ఏఎంసీ ఛైర్మన్ జనపరెడ్డి బాబు, పెద్దాపురం ఆర్డీవో జె.సీతారామారావు, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకట రామన్, కార్యదర్శి తరంగణి, ఓఎన్జీసీ కాకినాడ హెడ్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష... ప్రభుత్వ పథకాలకు శ్రీరామరక్ష

(5వ పేజీ తరువాయి)

నియోజకవర్గానికి అవసరమైన రహదారులు, పాఠశాలల పనులు, ఇరిగేషన్ వర్క్స్ తదితరాలను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడుతూ కాకినాడ జిల్లాకు తొలి కలెక్టర్‌గా కృతికా శుక్లా రావడం చాలా ఆనందం కలిగిస్తోందని.. చాలా సాధారణంగా ఉంటూ, నిగర్వి అయిన ఆమె అందరితోనూ సమన్వయం చేసుకుంటూ జిల్లా అభివృద్ధికి కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. వంతెన ఏర్పాటు అనేది చాలా కష్టమైన పని అని.. అందుకు నిధులు మంజూరు చేయించి, వంతెన ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలు అందుతున్నాయన్నారు. గ్రామ సచివాలయం పరిధిలోనే హౌస్ హోల్డ్ మ్యాపింగ్, రైస్ కార్డు విభజన వంటి సేవలు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చంటిబాబు సూచించారు. కార్యక్రమంలో ప్రజలకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, గండేపల్లి మండలం ఎంపీపీ చలగల దొరబాబు, జగ్గంపేట ఏఎంసీ ఛైర్మన్ జనపరెడ్డి బాబు, పెద్దాపురం ఆర్డీవో జె.సీతారామారావు, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకట రామన్, ఓఎన్జీసీ కాకినాడ హెడ్ మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ పురస్కారాలు ప్రధానం



**రావులపాలెం, జులై 12, (ప్రభాతవార్త):** కర్రి కొండయ్య గారి తాతారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆర్గాటెక్ చిల్లీ ఫార్మ్స్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో పలు రంగాలలో ప్రతిభ కనబరుస్తున్న వారిని గుర్తించి ఘనంగా సత్కరించి అవార్డులు ప్రధానం చేసారు. బుధవారం రావులపాలెం వేమన కల్చరల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కర్రి ముకుందరెడ్డి, రావులపాలెం ఎమ్.పి.పి. కర్రి లక్ష్మి , వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మెన్ రుద్రరాజు వెంకట సత్య సూర్యనారాయణ అచ్యుత రామరాజు, ద్వారంపూడి వెంకటరెడ్డి చేతులమీదుగా అవార్డులను ప్రధానం చేసారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ రైతుగా పురస్కారం పొంగుటూరుకు చెందిన ఆకుల వీర్రాజు, రాష్ట్ర స్థాయి ఉత్తమ కంద రైతు పురస్కారం కొమరాజు లంక సర్పంచ్ కర్రీ వెంకట గోవింద కృష్ణారెడ్డి, రాష్ట్ర స్థాయి ఆదర్శ రైతు పురస్కారం గుంటూరు జిల్లాకు చెందిన పెదకూరపాడు గోసేవకులు వడ్లమూడి వెంకట్రావు, రాష్ట్ర స్థాయి మహిళా రైతు పురస్కారాన్ని సూర్యాపేట వరికుప్పల నాగమణి, రాష్ట్ర స్థాయి ఉత్తమ కోళ్ల రైతు పురస్కారాన్ని కొమరపాలెంకు చెందిన ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కర్రీ ముకుంద రెడ్డి, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఛాంబార్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా కొత్తపేట కు చెందిన ఎమ్ వి ఎస్ ఎస్ రెడ్డియ్య, రాష్ట్ర స్థాయి ఉత్తమ జ్యోతిష్య సిద్ధాంతి పురస్కారాన్ని రాజమండ్రికి చెందిన గాయత్రి జ్యోతిష్య కేంద్రం జయంతి గౌతమ శాస్త్రి, రాష్ట్ర స్థాయి ఉత్తమ నర్సరీ రైతుగా ధర్మాజీగూడెంకు చెందిన నిత్యశ్రీ నర్సరీ పరిష్కారం పడమటి మధు కుమార్, ఉత్తమ పూర్వ విద్యార్థి పురస్కారాలను గొల్లమామిడాడకు చెందిన అడ్వకేట్ మండా రాజారెడ్డి, విశాఖపట్నంకు చెందిన సబ్ పోస్ట్ మాస్టర్ కత్తుల అన్నామణిలు పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు.

## సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు

**- కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా**

**కాకినాడ, జులై 12, (ప్రభాతవార్త):** దేశంలో విపత్తు నిర్వహణ రంగంలో విశేష సేవలందించిన సంస్థలు, వ్యక్తులకు గుర్తింపునిస్తూ సత్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్‌కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023, ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చని.. ఆన్‌లైన్ దరఖాస్తు, ఇతర వివరాలు http://awards.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. వ్యక్తిగత, సంస్థల కేటగిరీల కింద దరఖాస్తు చేసుకోవచ్చని.. సంస్థ అవార్డుకు ఎంపికైతే రూ. 51 లక్షలు, వ్యక్తిగతంగా అవార్డుకు ఎంపికైతే రూ. 5 లక్షలు నగదు పురస్కారం లభిస్తుందని వివరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి అయిన 2024, జనవరి 23వ తేదీన మొత్తం మూడు నగదు అవార్డులను ప్రకటిస్తారని కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు.

## వాలంటీర్లను కీలు బొమ్మలు చేసి ఆడిస్తున్న వైసీపీ

**- దిష్టి బొమ్మల దగ్ధంపై జనసేన శ్రేణుల నిరసన**

**- కొత్తపేటలో పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం**



**కొత్తపేట, జులై 12, (ప్రభాతవార్త):** కేంద్ర నిఘా వర్గాల దగ్గర ఉన్న సమాచారం ప్రకారం వాలంటీర్ల వ్యవస్థ ద్వారా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాల గురించి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడితే జీర్ణించుకోలేక ఈ ప్రభుత్వం వాలంటీర్లను ఉసిగొల్పి నిరసనలు చేయిస్తోందని జనసేన పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా, కేవలం రు.5 వేలు గౌరవ వేతనం పేరుతో యువతని వాలంటీర్లుగా చేసి వారిని తమ పార్టీకి బానిసలను చేసారన్నారు. వాలంటీర్లు అందరినీ వైసీపీ నాయకులు, కార్యకర్తల కనుసన్నల్లో ఉంచుకుని ఈ రోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ఒక నియంతలా పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏలూరు సభలో పవన్ కళ్యాణ్ వైసీపీ చేస్తున్న దాష్టికాలను ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పలేని వైసీపీ ప్రభుత్వం నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాలంటీర్లను ఉసిగొల్పి పవన్ కళ్యాణ్‌కు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు చేయిస్తోందని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను తమకు అనుగుణంగా కీలుబొమ్మలు చేసి ఆడుకుంటుందన్న విషయాన్ని ఇప్పటికైనా వాలంటీర్లు కళ్ళు తెరిచి తెలుసుకోవాలని జనసేన పార్టీ మండల నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, వీర మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.


## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ**



**శంఖవరం, జులై 12, (ప్రభాతవార్త):** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని.. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న కార్యక్రమాలును ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్నారని మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ పేర్కొన్నారు. శంకవరం మండలం కత్తిపూడి గ్రామంలో గ్రామసచివాలయం-3 పరిధిలో బుధవారం సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, ఆధార్‌కు ఫోన్ నెంబరు అనుసంధానం, సీసీఆర్సీ కార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వివిధ పథకాలకు సంబంధించి ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గుర్తించి వారికి కూడా ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలతో సంబంధం లేకుండా నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరామ కృష్ణయ్య వైసీపీ నాయకులు బుర్ర లచ్చబాబు గౌతునాగు దడాల బాబ్జి మాదేపల్లి మహేష్ జీలకర్ర లక్ష్మణరావు తోట కృష్ణ బోడ్డపు రాంబాబు పంచాయతీ కార్యదర్శులు చక్రవర్తి శివరామకృష్ణ వీరబాబు శ్రీనివాస్ విఆర్ఓ శ్రీనివాస్ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్క కాటు బాధితులను విచారించిన వైద్య సిబ్బంది



**యు.కొత్తపల్లి, జూలై 12 (ప్రభాతవార్త) :** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో గత మూడు నెలల క్రితం కుక్క కాటుకు గురైన వారిని బుధవారం రంగరాయ మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ వైద్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే కుక్క కాటుకు గురై వైద్యం పొందుతూ గంట బానయ్య సోమవారం ప్రాణాలు కోల్పోవడంతో వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. అదే రోజు కుక్క కాటుకు గురైన బాధితులను అమినబాదులో పరిశీలించి, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# పేదోడింట అక్షరాభ్యాసం



**రావులపాలెం, జులై 12 (ప్రభాతవార్త):** రావులపాడు కాలువ గట్టుపై గుడారాలలో ఉంటున్న పేద చిన్నారులచే ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ నిర్వహించింది. హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సాయిరెడ్డి, విద్య దంపతుల సౌజన్యంతో వాళ్ల అత్తగారు కీర్తి శేషులు సత్తి జయలక్ష్మి జ్ఞాపకార్థం విద్యార్థులకు నూతన వస్త్రాలు మరియు నోట్స్ పుస్తకాలు పలకలు స్టేషనరీలను అనూస్ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేసి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు తెలిపారు.

# కోపరేటివ్ ఉద్యోగుల నిరాహార దీక్షకు పలువురు సంఘీభావం



**యానం, జులై 12, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానాం కోపరేటివ్ స్టోర్స్ సిబ్బంది 33 నెలల బకాయి వేతనాల కోసం చేపట్టిన నిరాహార దీక్ష రెండో రోజు చేరింది. స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం సమీపంలో దీక్ష శిబిరం వద్దకు పలు పార్టీలు, సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. అన్నా డీఎంకే యానం అధ్యక్షుడు మంచాల సత్య సాయి కుమార్, రాష్ట్ర బీసీ సేన ప్రధాన కార్యదర్శి మల్లాడి సత్తిబాబు, స్థానిక యానం లైన్స్ క్లబ్ పిల్లా రాయ అధ్యక్షుడు పులవర్తి శ్రీను తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపి ప్రసంగించారు. సిబ్బందికి 33 నెలలుగా వేతనాలు అందించకపోవడం దారుణం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నెల గడవడమే కష్టంగా ఉన్న రోజుల్లో 33 నెలలుగా వేతనాలు లేక అనేక ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొని పలు కుటుంబాలు చిన్నాభిన్నమై తమ పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక సరైన చదువు చదివించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పలువురు సిబ్బందికి సంవత్సరాలు తరబడి పని చేస్తున్న వారికి ప్రమోషన్లు కల్పించి, బకాయి వేతనాలు చెల్లించి, ఈపీఎఫ్, ఈఎస్ఐ తదితర మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతినెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి కేంద్ర ప్రభుత్వం అందించినటువంటి ఉచిత బియ్యాన్ని ఇంటింటికి అందించిన సిబ్బంది ఈవేళ వేతనాల కోసం రోడ్డున పడాల్సి వచ్చిందని ప్రభుత్వం స్పందించాలని ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. మంగళవారం సాయంత్రం పరిపాలన అధికారితో సిబ్బంది మధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో మూడు రోజు దీక్షను కొనసాగించే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు సిబ్బంది తెలిపారు.

# ప్రభుత్వ నూతన కార్యాలయాలు నిర్మాణాలు వేగవంతం చేయాలి

## పంచాయతీరాజ్ ఎస్.ఈ శ్రీనివాసరావు



**ప్రత్తిపాడు, జులై 12, (ప్రభాతవార్త):** ప్రభుత్వ నూతన భవనాలు కార్యాలయాలు నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం త్వరతగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ప్రత్తిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు అధ్యక్షతన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కేవిన్స్ ప్రసాద్ గ్రామాల వారీగా సమీక్షలు జరిపారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, నాడు నేడు భవనాలు, నిర్మాణ దశలు గురించి సచివాలయాల వారిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్.ఈ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రోగ్రెస్ వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. భవనాలను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెండు మూడు నెలల్లో భవన నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాల కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో క్షుణ్ణంగా సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి నల్లారి నాగేశ్వరరావు,మండల విద్యాశాఖ అధికారి వి.రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం : జక్కంపూడి రాజా



**కోరుకొండ, జులై 12, (ప్రభాతవార్త):** జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం జరుగుతుందని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజాఅన్నారు.బుధవారం కోరుకొండ మండలం బుచ్చింపేట గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధిస్తుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 4 ఏళ్ళ కాలంలో బుచ్చంపేట గ్రామ అభివృద్ధి 4 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని గత ప్రభుత్వానికి వైసిపి ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని ఒకసారి పరిశీలించాలన్నారు. గ్రామాలలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు వైయస్సార్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలతో పాటు, ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, సిసి డ్రైన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. జల జీవన మిషన్ పథకంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాన వాటాతో గ్రామాలలో అవసరమైన ప్రదేశాల్లో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని దాని ద్వారా గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడం జరుగుతుందన్నారు. బుచ్చంపేట గ్రామంలో అవసరమైన చోట డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, ఎస్.సి కాలనీలో కొన్నిచోట్ల విద్యుత్ లైట్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా తక్షణమే ఈ ప్రాంతంలో విద్యుత్తు లైట్లు వేయించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామలవారీగా ప్రజల నుండి వస్తున్న ఆదరాభిమానాలే జగనన్న పని తీరుకు నిదర్శనం అన్నారు. తొలుత బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక నాయకులు మద్దాల చంటిబాబు, జొన్నకూటి వందనకుమార్‌లు రాజాను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ గణేశుల పోసియ్య, ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు, కళ్యాణం రాంబాబు, తోరాటి శ్రీను, కటకం బాబ్జి, పిన్నమరెడ్డి సూర్యచంద్రరావు, గొల్లపల్లి ప్రవీణ్, గ్రామ సర్పంచ్ తాడిపల్లి జ్యోతి, ఎంపీటీసీ తాడిపల్లి మేరీ, జొన్నకూటి వందన కుమార్, సత్యనారాయణ, అడబాల సీతారామకృష్ణ (గొల్ల బాబు), కంఠం మురళి, నరవాల శ్రీను, మద్దాల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధం

## సర్వం కోల్పోయిన రెండు కుటుంబాలు





**ఆలమూరు, జులై 12, (ప్రభాతవార్త):** ఆలమూరు మండలం చెముదు లంక (గాంధీనగరం)లో బుధవారం సాయంత్రం ప్రమాదాస్తు ఇంటికి నిప్పు అంటుకొని పూర్తిగా దగ్ధమై రెండు కుటుంబాలు వారు నిరాశ్రయులైనట్లు స్థానికులు తెలిపారు. వారి వివరాలు ప్రకారం పేరపు నూకరాజు, మీసాల శంకరం రెండు కుటుంబాల వారు ఆ ఇంట్లో నివాసం ఉంటున్నారని, అకస్మాత్తుగా ఏర్పడిన మంటల వల్ల ఇల్లు పూర్తిగా క్షణాల్లో కాలి బూడిదైనట్లు వారు తెలిపారు. స్థానికులు మండపేట అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన వచ్చి మంటలు పక్క గృహాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. ఇంట్లో ఉన్న కొంత నగదుతో పాటు వస్తువులు, దుస్తులు, వంట పాత్రలు పూర్తిగా కాలి బూడిద పడడంతో రెండు కుటుంబాల వారు కట్టుబట్టలతో మిగిలారు. ఆస్తి నష్టం సుమారుగా రూ. 3 లక్షలు ఉంటుందని అంచనా వేసినట్లు స్థానికులు తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న చెముదులంక గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని బాధ్యత కుటుంబాలకు 25 కిలోల బియ్యంతో పాటు దుప్పట్లు, కట్టుకునేందుకు నూతన వస్త్రాలను అందించారు.

# గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్

## - నలుగురు అరెస్టు, 2.5 కేజీల గంజాయి స్వాధీనం



**కొత్తపేట, జులై 12, (ప్రభాతవార్త):** గంజాయి అక్రమ రవాణాపై జిల్లా వ్యాప్తంగా ఎస్.ఈ.బి అధికారులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కొత్తపేట స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి 2.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని జిల్లా అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాషా తెలిపారు. బుధవారం కొత్తపేటలో ఈ వివరాలు వెల్లడించారు. పాడేరుకి చెందిన కిల్లో రమేష్ బాబు, ర్యాలి గ్రామానికి చెందిన షేక్ సునీల్ మీరా, బందెల రామాంజనేయులు, రాజమండ్రికి చెందిన గెడ్డం కుమారిలను అరెస్టు చేసి, గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగించి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఒరిస్సా రాష్ట్రం నుంచి వివిధ మార్గాల ద్వారా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు గంజాయి చేరవేస్తున్నారనే సమాచారంతో జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లు, ఎస్.ఈ.బి. స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. ప్రత్యేక పోలీస్ బృందాలతో దాడులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా మాదకద్రవ్యాల నియంత్రణకు ఎస్.ఈ.బి, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సుల నిర్వహణ, జిల్లాలోని వివిధ ప్రాంతాలు, ముఖ్యమైన కూడళ్లలో మాదక ద్రవ్యాల వినియోగ నియంత్రణకు సంబంధించిన హోర్డింగుల ఏర్పాటు తదితర చర్యలు చేపట్టామన్నారు. తద్వారా యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వారి భవిష్యత్తు నాశనం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కేసులో నిందితులను పట్టుకున్న కొత్తపేట ఎస్.ఈ.బి. సిఐ మద్దాల శ్రీనివాస్, డి.టి.ఎఫ్ సిఐ.కె.వీరబాబు, సిబ్బందిని ఆయన అభినందించారు.

# రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబే

## - మినీ మేనిఫెస్టోకి అనూహ్య స్పందన : మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్



**కాకినాడ సిటీ, జులై 12, (ప్రభాతవార్త):** వచ్చే ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకు పట్టం కడతారని రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే నని కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు,మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ స్పష్టం చేసారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు 2024 ఎన్నికల సందర్భంగా ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రచార సందర్భంగా మినీమ్యానిఫెస్టో ప్రచురించిన కరపత్రాలను నగరంలో స్థానిక 29వ డివిజన్ పెద్ద మార్కెట్ నందు వ్యాపారస్తుల వద్దకు, ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వం విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుంకర ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనలో ప్రజలు విసుగెత్తిపోయి ఉన్నారని, జగన్‌ను గద్దెను దించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయుటానికి ప్రజలు సిద్ధంగా వున్నారని లోకేష్ పాదయాత్రలో ఇదే తేటతెల్లం అవుతుందని అందుకే యువగళం పాదయాత్ర జన ప్రభంజనమై సాగుతుందని అన్నారు. ప్రజలు కూడా సమయం కోసం వేచి చూస్తున్నారని వైసీపిని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా వున్నారని అన్నారు. వైసీపి అవినీతి,అరాచక పాలన వ్యతిరేకించి ఆ పార్టీ వారు సైతం తెలుగుదేశం పార్టీలో ఇటీవలే భారీ సంఖ్యలో చేరడం దీనికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ప్రకటించిన నాటి నుంచి పేదల నుండి విశేష స్పందన వస్తుందని భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల ద్వారా మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగుల జీవితాలు బంగారు బాటలుగా మారుతాయని ప్రజలు విశ్వసించారని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రజా పాలన చేయడం ఖాయమని సుంకర పావని అన్నారు.

# పి.గన్నవరంలో జనసేన అధినేత పవన్‌కు పాలాభిషేకం



**పి.గన్నవరం, జులై 13, (ప్రభాతవార్త):** మూడు రోడ్ల కూడలిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ మేరకు గత రెండు రోజులుగా పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారాన్ని జనసేన నాయకులు తీవ్రంగా ఖండించారు. వైసిపి ప్రభుత్వానికి, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా తరలి వెళ్లి పి. గన్నవరం పోలీస్ స్టేషన్‌లో పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి అవమానపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితులపై ఎక్కువ దాడులు జరుగుతున్న రాష్ట్రం ఏపీయే

## పేదలు, రైతు, కార్మికుల, సంక్షేమం కోసం పుట్టిన పార్టీ 'తెలుగుదేశం'



**పి.గన్నవరం, జులై 12, (ప్రభాతవార్త):** పేదలు, రైతు, కార్మికుల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశమేనని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న భవిష్యత్తుకు గ్యారంటీ బస్ చైతన్య యాత్ర పి.గన్నవరం నియోజవర్గంలో బుధవారం జరిగింది. పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి కన్వెన్షన్ హాలులో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ రాజకీయ లక్షణాలేని సీఎం జగన్ మోహన్ రెడ్డి, అవినీతి, దౌర్జన్యాలతో పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ గత చరిత్రను చూస్తే తండ్రిని అడ్డం పెట్టుకొని వేల కోట్లు వెనకేసుకున్న గ్యారెంటీ లేని వ్యక్తిని సీఎంగా ఎన్నుకున్నారన్నారు. ముందు చూపు ఉన్న నాయ కుడు చంద్రబాబు నాయుడు అని, వెనకచూపు ఉన్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, అందుకే పాలన వెనకకు వెళుతుందన్నారు. పి.గన్నవరంలో జరుగుతున్న సభ బస్ చైతన్య యాత్రలా లేదని, తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సభలా ఉందని ఆదిరెడ్డి వాసు అన్నారు. ఇంతకుముందు సభ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన దివంగత నాయకులు నందమూరి తారకరామారావు, జిఎంసి బాలయోగి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముంగండ సెంటర్ నుండి 16 ట్రాక్టర్లతో రైతులు, స్థానికులు బస్ చైతన్య యాత్రలో పాల్గొన్నారు.యాత్రలో పలుచోట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సుబ్రమణ్యం, బండారు సత్యానందరావు, చిక్కాల రామచంద్రరావు, గొల్లపల్లి సూర్యారావు, చిల్లా జగదీశ్వరి, ఏజెవిబి మహేశ్వరరావు, మోకా ఆనంద సాగర్, డొక్కా నాథ్ బాబు,నామన రాంబాబు, పెచ్చెట్టి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టు 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2)

ఆర్‌సి/133/2022 తేది:12-06-2023

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం

వర్సస్

మెస్సర్స్ ఓమ్ స్ఫూర్తి ట్రాన్స్‌పోర్ట్స్ మరియు ఇతరులు

టు

(సిడి-1) మెస్సర్స్ ఓమ్ స్ఫూర్తి ట్రాన్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కంబాల రమణ, తండ్రి : వెంకటేశ్వరరావు, పొన్నమండ పోస్ట్ & గ్రామం, లూథరన్ చర్చ్ దగ్గర, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533248.

(సిడి-2) శ్రీ కంబాల రమణ, తండ్రి : వెంకటేశ్వరరావు, పొన్నమండ పోస్ట్ & గ్రామం, లూథరన్ చర్చ్ దగ్గర, రాజోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533248.

(సిడి-3) శ్రీ కంబాల కృష్ణారావు, తండ్రి : వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.401, 4వ ఫ్లోర్, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, బాలాజీ నగర్, ఎస్ఐసి లే అవుట్, సింహాచలం, విశాఖపట్నం - 530028.

ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.788/2015లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి రూ.97,51,185/- అనగా టెర్మ్‌లోన్ రూ.80,49,152/- వార్షిక వడ్డీ @ 15.60% మరియు సిసి లోన్ రూ.17,02,033/- వార్షిక వడ్డీ @ 14.70% చొప్పున తేది:09-11-2015 నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)

నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.

తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు

తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు తేదీ: 21-08-2023 ఉదయం 10.30 గం॥లకు హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.

పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.

ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;

బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 12వ రోజు జూన్ 2023న జారీచేయబడినది).

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

## వైసిపి కార్యకర్తకి ఆర్థిక సాయం



**అంబాజీపేట, జులై 13, (ప్రభాతవార్త):** మండలంలోని నందంపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ కార్యకర్త వెన్నపు సత్యనారాయణ అనారోగ్యానికి గురి కావడంతో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ఏఎంసి వైస్ ఛైర్మన్ నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు, కొండేటి ఫౌండేషన్ చేతుల మీదుగా బుధవారం ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణను అతని కుటుంబాన్ని ఆదుకోవాలని నాగవరపు నాగరాజు వాట్సప్ గ్రూప్లో ప్రచారం చేయడంతో వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులు, కొండేటి ఫౌండేషన్ సభ్యులు స్పందించారు. సత్యనారాయణకు రూ.52 వేల నగదు, రెండు నెలలకు సరిపడే కిరాణా సరుకులను కొండేటి ఫౌండేషన్ నిర్వాహకులు కొండేటి వికాస్ బాబు, కొండేటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, పెచ్చెట్టి వీరాస్వామి, కూరాకుల వెంకయ్య, నాగాబత్తుల శశి, అప్పన శ్రీను, పితాని వీరాస్వామి, చప్పిడి రాజు వెన్నపు రాంబాబు, అంబటి శ్రీను, వాకపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు పురస్కార మహోత్సవం

### - వివిధ రంగాల్లో రైతులకు అవార్డులు



**పెదపూడి, జులై 13, (ప్రభాతవార్త):** రావులపాలెంకు చెందిన కర్రి కొండన్న తాతారెడ్డి చారిటబుల్ ట్రస్ట్, రాజమహేంద్రవరం కు చెందిన మిర్చి ఫారమ్స్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రైతు పురస్కార మహోత్సవం నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల్లో రైతులకు అవార్డులు అందజే శారు. కొమరిపాలెంకు చెందిన వ్యాపారవేత్త కర్రి ముకుంద రెడ్డికి పౌల్ట్రీ విభాగంలో అవార్డు, గొల్లల మామిడాడకు చెందిన ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ ప్రచార కార్యదర్శి లయన్ మండ రాజారెడ్డికి ఉత్తమ పూర్వ విద్యార్థి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షులు కర్రీ వెంకట ముకుంద రెడ్డి, రావులపాలెం మండల పరిషత్ అధ్యక్షురాలు కర్రీ లక్ష్మి వీర్రెడ్డి, మాజీ శాసనసభ్యులు సోమ సుందర్ రెడ్డి కుమార్తె శైలజ, వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రమేష్ రాజు ముఖ్య అతిథులుగా కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ కె.వి.రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సేంద్రీయ వ్యవసాయం పట్ల రైతులలో అవగాహన పెంచుతూ రైతులను సేంద్రియ వ్యవసాయం చేసేందుకు ప్రోత్సహిస్తున్న ఆర్గాటెక్ చిల్లీ పామ్స్ను ఆహుతులంతా అభినందించారు.

## మాజీ శాసన సభ్యులు అల్లూరి మృతి



**సఖినేటిపల్లి, జులై 12, (ప్రభాతవార్త):** రాజోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అల్లూరి కృష్ణంరాజు బుధవారం హైదరాబాద్లో మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. కృష్ణంరాజు 1999 సంవత్సరంలో రాజోలు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి సూర్యనారయణ రాజు చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం 2004లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం మలికిపురంలోని ఏఎఫ్టిటి ట్రస్టు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయనకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు, భార్య ఉన్నారు. ఆయన భార్య మల్లేశ్వరి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా కొనసాగుతున్నారు. అల్లూరి మృతి పట్ల ఆయన స్వగ్రామం సఖినేటిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. గురువారం ఆయన మృతదేహాన్ని హైదరాబాదు నుండి సఖినేటిపల్లి తరలించనున్నారు. అభిమానుల సందర్శనార్థం స్వగ్రామంలో పార్థివ దేహాన్ని ఉంచుతారు. తదుపరి గురువారం సాయంత్రం అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతి పట్ల రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# పితాని చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించే సేవలు రాజకీయ పార్టీలకు అతీతం

### : రోత రాతలు మానుకోవాలని పచ్చ మీడియాకు హితవు



**కాకినాడ రూరల్, జూలై 12 (ప్రభాతవార్త):** పితాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు రాజకీయాలకు అతీతంగా చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ డాక్టర్ వింగ్ మాజి చైర్మన్, పితాని చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ పితాని అన్నవరం పేర్కొన్నారు. మంగళవారం ఏ.పి.ఎస్.పి వద్ద పితాని అన్నవరం చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరముల నుండి సామాజిక బాధ్యతతో పితాని చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి పేద ప్రజలకు వైద్య సేవలు అందజేస్తున్నామని తెలిపారు. కాకినాడ పట్టణంలో సామాన్య ప్రజలకు సేవ చేయాలని ఆలోచనలతో రమ్య హాస్పిటల్ స్థాపించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. తాను రాజకీయాల్లో ఉన్న కారణంగా కొంత మంది ఎంతో మందికి సేవ చేస్తున్న రమ్య హాస్పిటల్ని టార్గెట్ చేస్తూ విమర్శలు చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తాను ఎవరికి వ్యతిరేఖం కానని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తానని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్న సీఎం జగన్పై తెలుగుదేశం పార్టీ నాయకులు బురద జల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం పై రోత రాతలు మానుకోవాలని పచ్చ మీడియాకు హితవు పలికారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

# మెడికవర్ హాస్పిటల్లో బిఎంటి సేవలు ప్రారంభం

### క్యాన్సర్ రోగి ప్రాణాలు కాపాడిన మెడికవర్ వైద్యులు

**కాకినాడ రూరల్, జూలై 12 (ప్రభాత వార్త):** అచ్చంపేట సమీపంలో నాణ్యమైన వైద్య సేవలు అందిసున్న మెడికవర్ హాస్పిటల్లో బిఎమ్టి సేవలు అందుబాటులో ఉన్నా యని హాస్పిటల్ హెడ్ సిద్ధారెడ్డి తెలిపారు. బుధవారం హాస్పిటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిద్ధారెడ్డి మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలోని మొట్టమొదటి సారిగా బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ (బి ఏమ్ టి) చికిత్స విధానాన్ని ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా బిఏమ్టికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల కాకినాడకు చెందిన వ్యక్తికి బోన్ మారో, రక్త పరీక్షలు నిర్వహించి మైలోమా అనే రక్త క్యాన్సర్ వ్యాధిని గుర్తించి బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేయడం జరిగిందన్నారు. అనంతరం ప్రత్యేక వైద్యులు క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి, మెడికల్ ఆంకాలజిస్ట్ మురళీధర్ మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్, రక్తంలోని లోపాలను బిఏమ్టి చికిత్స





ద్వారా నయం చేయడం జరుగుతున్నది అన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాలలో ప్రజలు మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదు అని, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు కలిగిన మెడికవర్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ రవి సంతోష్, హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణ కోసం డ్రోన్ కిసాన్ పైలట్ బృందాలు వెంటనే గుర్తించండి : జేసీ తేజ్ భారత్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 12, (ప్రభాతవార్త):** వ్యవసాయ అనుబంధ రంగాల్లో వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ తరపున నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సూక్ష్మ స్థాయి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఆదేశించారు. బుదవారం సాయంత్రం జేసీ ఛాంబర్లో వ్యవసాయ, పశు సంవర్ధక పని తీరుపై జెసి ఎంపీడీఓ, వి ఏ వో, వి ఏ హెచ్ వోలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి తేజ్ భరత్ ఆదేశాలు ఇస్తూ జిల్లాలో 54 డ్రోన్ కిసాన్ పైలట్ బృందాలను గుర్తించాల్సి ఉండగా 40 బృందాలను గుర్తించడం జరిగిందని, వారిలో 11 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతీ మండలం నుంచి 3 చొప్పున గుర్తించాల్సి ఉండగా బిక్కవోలు, రాజమండ్రి రూరల్ ఒకోక్కరినే ఇప్పటి వరకు గుర్తించడం ఏమిటని అడిగారు. ప్రతి సోమవారం ఏదో ఒక ఉపాధి కోసం నిరుద్యోగ యువత రావడం జరుగుతోందని, మీ మండలాల్లో ఆసక్తి కలిగిన యువతను గుర్తించి వివరాలు పంపితే ఉచితంగా శిక్షణ ఇస్తామని తెలిపారు. వచ్చే బుధవారం నాటికి పెండింగ్ ఉన్న 14 బృందాలను నియమించి, ప్రతిపాదనలు పంపాలని తేజ్ భరత్ స్పష్టం చేశారు. జిల్లాలో పి ఎం కిసాన్ కింద ఈ కేవైసి 1,10,126 మందికి గాను 96,279 (87%) పూర్తి చేశారన్నారు. ఈకేవైసి పూర్తి చేసిన వారి ఖాతాలో ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం జమ కోసం "ఈ కేవైసి" తప్పనిసరి అన్నారు. సీసీఆర్సి కార్డుల కోసం 70,905 మంది కౌలు రైతులకు గాను 56,198 (80.55%) కి జారీ చెయ్యడం జరిగిందని, మిగిలిన వారికి కూడా జారీ చేయాలని ఆదేశించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డ్పై జిల్లాలో గ్రౌండింగ్ అయిన 1702 పశు యూనిట్స్ల లబ్దిదారులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ జారీ చేసేందుకు బ్యాంకర్స్తో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి, ఆమేరకు క్రెడిట్ కార్డులు జారీకి చొరవ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ పేర్కొన్నారు. ఎంపిడివో, బ్యాంకర్స్తో పశు సంవర్ధక శాఖ అధికారులు సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. జగనన్న పాల వెల్లువ కింద అమ్మూల్ ద్వారా పాల సేకరణ కోసం డి ఆర్ డి ఎ, పశు సంవర్ధక శాఖ, అమూల్ అధవర్యంలో గ్రామ స్థాయి లో సమావేశం నిర్వహించి ప్రజల్లో అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన విధి విధానాలు, ప్రభుత్వ మార్గదర్శకాలతో సర్క్యులర్ సిద్దం చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా పశు సంవర్ధక అధికారి డా.ఎస్జిటి సత్య గోవింద్, జిల్లా సహకార అధికారి వై. ఉమా మహేశ్వరరావు, అమూల్ ప్రతినిధి ధీరజ్లు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం

**కోరుకొండ, జులై 13, (ప్రభాతవార్త):** వైఎస్ఆర్సీపీ పార్టీ ముసుగులో వాలంటీర్లను రెచ్చగొట్టి పవన్ కళ్యాణ్ ఫోటోలను తగులబెట్టడాన్ని ఖండిస్తూ రాజానగరం నియోజకవర్గం ఇంచార్జ్ మేడా గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో కోరుకొండ బస్టాండ్ సమీపంలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూపా, గురుదత్త ప్రసాద్లను కొంతసేపు పోలీసులు నిలువరించే ప్రయత్నం చేసారు. అయినప్పటికీ ఎక్కడైతే పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ తగలబెట్టే దుస్సాహసానికి పూనుకున్న వైసీపీ కార్యకర్తకు ఝలక్ ఇస్తూ అక్కడే పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రోగామిక్ కమిటీ సభ్యులు జమాల్ సోను, కోరుకొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక శ్రీను,రాజానగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బత్తిన వెంకన్న దొర, సీతానగరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కారిచర్ల విజయ్ శంకర్, రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ వీరమహిళలు కందికట్ల అరుణ, పొట్నూరి అచ్చియమ్మ, తెలగంశెట్టి అనంతలక్ష్మి, కోరుకొండ మండలం జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు చదువు నాగేశ్వరరావు, కో-కన్వీనర్ ముక్క



రాంబాబు, నగవరుపు భాను శంకర్, తెలగంశెట్టి శివ, రాయపాటి హరీష్, సోడసాని శివాజీ, చదువు ముక్తేశ్వరరావు, తన్నీరు తాతాజీ, గొల్లకోటి కృష్ణ, తెలగం శెట్టి దుర్గా ప్రసాద్, గేదల సత్తిబాబు, చిక్కాల నాగు శ్రీను, విరపురాజు పోసిబాబు, కొచ్చర్ల బాబి, పెమ్మాడ సతీష్, వెంకటేష్ చిన్ని మణి, స్వామి, వెంకటదుర్గా వల్లేపల్లి రాజేష్, పెద్దకాపు, చంటి, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువతికి కందుల దుర్గేష్ పరామర్శ



**రాజమహేంద్రవరం సిటీ, జులై 13, (ప్రభాతవార్త):** కడియం గ్రామానికి చెందిన బేకరీ షాపులో పని చేసుకునే నిస్సహాయురాలైన ఓ యువతపై ఓ దుర్మార్గుడు కత్తితో దాడి చేశాడు. కత్తితో ఎనిమిది చోట్ల దాడి చేశాడు. ఏమైనా స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. బుధవారం జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ రాజు యువతిని పరామర్శించారు. ప్రశాంతమైన కడియం గ్రామంలో ఇటువంటి దారుణం చోటు చేసుకోవడం చాలా బాధాకరమని, ప్రభుత్వం తక్షణమే నిందితుడికి కఠిన శిక్ష విధించి బాధితురాలికి తగు సహాయం అందించాలని దుర్గేష్ డిమాండ్ చేశారు. ఆయన వెంట ఉండమట్ల ప్రభాకర్, కామిశెట్టి వెంకటేష్, చిలుకూరి ప్రభాకరం, చిలుకూరు సుబ్బారావు, వడ్డే దుర్గారావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో కలిసిన ఎంఆర్పిఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు దత్తు



**మండపేట, జులై 13, (ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర రెండు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండపేట నియోజకవర్గం మండపేట చెందిన ఎంఆర్పిఎస్ఎస్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు దత్తు బుధవారం మర్యాద పూర్వకం కలిశారు. దత్తు మాట్లాడుతూ లోకేష్ యువగళం చేస్తున్న పాదయాత్రకు రాష్ట్రంలో మంచి ఆదరణ లభిస్తుందని రాబోయే ఎన్నికల్లో తెలుదేశం పార్టీ విజయం సాధించి రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించడమే కాకా మాదిగలకి ఏస్సి వర్గీకరణ, అసెంబ్లీ స్థానల్లో సమాన హక్కులు కలిపించాలని లోకేష్ని దత్తు కోరారు.

## అంకంపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం

### - 2,444 మంది లబ్దిదారులకు ధ్రువపత్రాలు పంపిణి : ఎంపీడీవో నాతి బుజ్జి



**ఆత్రేయపురం, జులై 12, (ప్రభాతవార్త):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 11 రకాలకు సంబంధించిన 2444 మంది లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. సందర్భంగా అంకంపాలెం వైఎస్ఆర్సిపి నేత గారపాటి గంగారాం చౌదరి నేతృత్వంలో సర్పంచ్ ముత్తాబత్తుల రాజు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో ఎంపీడీవో నాతి బుజ్జి మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఒకటో తేదీ నుండి నెలాఖరు వరకు ఆత్రేయపురం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఇందులో వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి సర్టిఫికెట్లు లేని వారికి తగు పత్రాలు సేకరించి వివిధ రకాల సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఆత్రేయపురం తహసిల్దార్ డివిఎన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను ఏ విధమైన రుసుము లేకుండా అందించడం జరుగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీను రాజు, వైఎస్ఆర్సిపి నేత గారపాటి గంగారాం చౌదరి, అంకంపాలెం ఎంపీటీసీ సభ్యులు చిర్రా రత్నకుమారి, కరుటూరి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు యు చంద్రశేఖర్, వై శ్రీధర్, ఏపీవో విజయభారతి, ఏపీఎం బి అప్పలకొండ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వి కుమారి, గ్రామ కార్యదర్శి కే కృష్ణ, షేక్ అబ్దుల్ ఖాదర్, జిలాని, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps



# నా మెలోడీ ఎప్పటికీ మారదు..

**తమిళంలో తాజాగా సంచలనం సృష్టించి మామన్నన్ తెలుగు ప్రేక్షకుల ముందుకు నాయకుడుగా రానుంది.. ఇందులో ఉదయనిధి స్టాలిన్,వడివేలు, ఫహాద్ ఫాజిల్, కీర్తిసురేష్ ప్రధాన పాత్రలు పోషించారు.. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు.. ఏఆర్‌రెహమాన్ సంగీతం అందించారు.. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈసినిమా తెలుగులో జూలై14న విడుదల అవుతోంది.. ఈసందర్భంగా తెలుగు మీడియాతో ఏఆర్ రెహమాన్ ముచ్చటించారు..**

**నాయకుడు..కథ మీదగ్గరకు ఎలా వచ్చింది? ఎవరు మిమ్మల్ని సంప్రదించారు?**

తొలుత ఉదయనిధి స్టాలిన్‌గారు నన్ను సంప్రదించారు.. నాయకుడు సినిమాకు సంగీతం అందించాలని అడిగారు.. ఆ తర్వాత నేను కథ విన్నాను.. నాకు చాలా ఆసక్తికరంగా అన్పించింది.. నాకు నచ్చిన కథల్లో ఇదొకటి.. కథ విన్నాక సినిమా చేస్తానని చెప్పాను.

**నాయకుడు సినిమా మీ మంచి ఏం డిమాండ్ చేసింది? ఎలాంటి మ్యూజిక్ కోరుకుంది? ప్రయోగాలు ఏమైనా చేశారా?**

దర్శకుడు మారి సెల్వరాజ్ ఇంతకు ముందుతీసిన తీసిన సినిమాలు పవర్‌ఫుల్‌గా ఉంటాయి.. గత సినిమాలకు భిన్నంగా ఈ సినిమాను తీయాలనుకున్నారు.. ఈ కథకుమరింతమాస్ అప్పీల్ ఇచ్చారు.. సంగీతం ఎక్కువ మందికి చేరువ అయ్యేలా ఉండాలనుకున్నారు.. ప్రయోగాలు,కొత్తగా అంటే.చాలా రోజుల తర్వా నేను జానపద తరహాలో గీతాలుచేశాను. మ్యూజిక్ రాయల్‌గా ఉండాలనుకున్నా.

**ఉదయనిధి స్టాలిన్ మీ జానపద గీతాలను ఎలా డ్యాన్స్ చేశారనిఅన్పించింది?**

షూటింగ్ స్టార్ట్‌చేయటానికి నెల ముందు నా దగ్గరకు వచ్చారు.. తొలుత ఒక పాట చాలు అన్నారు. నేనూ ఒక పాట ఇచ్చాను.. మిగతా పాటలకు షూటింగ్ చేశాక, బాణీలు అందించాను.. ప్రతి పాటకు ఒక అర్థం ఉంటుంది..

**మీరు ఎంజాయ్ చేసినట్టు ఉన్నారు.. జివ్వు జివ్వు పాటకు డ్యాన్స్‌కూడ చేశారు?**

నవ్వుతూ.. ఆ పాటకు ఫన్ టచ్ ఇవ్వాలని అనుకున్నా.. సాంగ్ సిట్యువేషన్ మెచ్యూర్‌గా ఉంటుంది.. మాస్ అండ్ ఫన్ టచ్ కోసం అలా చేశా.

**నాయకుడు సినిమా సంగీతం గురించి ఏం చెబుతారు?**

ఉదయనిధి స్టాలిన్, మారి సెల్వరాజ్, ఇద్దరితో మొదటిసారి నాయకుడు కోసం పనిచేశా.. ఈ కథ చాలా స్ఫూర్తివంతంగా ఉంటుంది. ఇదొక టఫ్ సబ్జెక్టు. బాగా డీల్ చేశారు. నాయకుడులో తండ్రీ కుమారుల మధ్య అనుబంధం ఉటుంది. రాజకీయం ఉంటుంది.

**నేపథ్య సంగీతానికి ఎంత స్కోప్ ఉంటుంది?**

చాలా ఉంది.. నేను 20శాతం ఎక్స్‌పెక్ట్‌చేశా.. కానీ 80శాతం ఉంది.. నేపథ్య సంగీతం బాగా వచ్చింది.

**నాయకుడు సంగీతానికి మీకు బెస్ట్ అప్రీషియేషన్ ఎవరి నుంచి వచ్చింది?**

పాటలు చాలా మందికి నచ్చాయి.. సినిమాలో ఏడు పాటలు ఉన్నాయి.. ఒక్కొక్కరు ఒక్కో పాట గురించి మాట్లాడారు.. ఒక్కటి కాంప్లిమెంట్, అప్రీషియేషన్ అని చెప్పలేను.

**సంగీతంలో ఎప్పటికపుడు కొత్త మార్పులు వస్తున్నాయి.. మీ థాట్ ప్రాసెస్ ఎలా ఉంటుంది?**

ఎన్ని మార్పులు వచ్చినా నా మెలోడీ ఎప్పటికీ మారదు.. వైబ్రేషన్ కొంచెం ఛేంజ్ అవుతుంది.. కానీ మెలోడీ, లిరిక్ ఎపుడూసేమ్.. గత 35,40 ఏళ్లుగా సేమ్ ఉంది.. రోజా నుంచి నా ఫార్ములా మైండ్ సెట్ ఒక్కటే.. సాంగ్ సింపుల్, క్యాచీగా ఉండాలి.. బీట్ చేంజ్ అవుతుంది.. మిక్సింగ్ చేంజ్ అవుతుంది.. నా కోర్ కాన్సెప్ట్,మ్యూజిక్ కంపోజిషన్ థాట్ ప్రాసెస్ సేమ్ ఉంటుంది.. ప్రేక్షకుల్లో సమాజంలో మార్పులు వచ్చాయి.. సంగీతంపై ఆ ప్రభావం ఉంటుంది.

**ఆస్కార్ అవార్డుకు ముందు, తర్వాత అని రెహమాన్‌లో ఎటువంటి మార్పులు వచ్చాయని అడిగితే ఏం చెబుతారు?**

నేను సేమ్ అండి.. నాలో మార్పు ఏమీ రాలేదు. అయితే ప్రపంచంలో మనకు ఇచ్చే గౌరవం పెరిగింది. అమెరికా, యూరప్ దేశాల్లో ఎక్కువ మందికి తెలిసింది.

# లైకా ప్రొడక్షన్స్ రజనీకాంత్ 'లాల్ సలాం' షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్టు లాల్ సలాం.. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తున్న ఈచిత్రాన్ని ఐశ్వర్య రజనీకాంత్ డైరెక్టు చేస్తున్నారు.. ముంబై డాన్ మెయిద్దీన్ బాయ్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తుండటం విశేషం.. రజనీకాంత్ కీలకపాత్రలో నటిస్తున్న ఈచిత్రంలో విష్ణువిశాల్, విక్రాంత్, జీవితా రాజశేఖర్, క్రికెట్ లెజెండ్ కపిల్‌దేవ్ తదితరులు నటిస్తున్నారు.. ఈసినిమాలో రజనీకాంత్ మొయిద్దీన్ అనే పవర్‌ఫుల్



పాత్రలో కన్పించనున్నారు. ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయింది.. ఈ విషయాన్ని చిత్ర దర్శకురాలు ఐశ్వర్య రజనీకాంత్ తన సోషల్‌మీడియా ద్వారా తెలిపారు. మీతో సినిమా చేయటం ఓఅద్భుతం.. నాన్నా... మీరుఎపుడూ నటనతో మ్యాజిక్ చేస్తుంటారు.. లాల్ సలాం.. లో మెయిద్దీన్ పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి అని పేర్కొనానరు. రజనీకాంత్ సహా ఎంటైర్ యూనిట్ కలిసి దిగిన ఫొటోను ఆమె షేర్ చేశారు. ఈసందర్భంగా లైకా ప్రొడక్షన్స్ ప్రతినిధులు మాట్లాడారు. మా బ్యానర్‌లో రజనీకాంత్‌గారు నటించటం మాకెప్పుడూ గర్వకారణంగానే ఉంటుంది.. లాల్ సలాం సినిమాలో ఓ కీలకపాత్రలో నటించాలని ఆయన్ని రిక్వెస్ట్ చేయగానే వెంటనే చేస్తానని అన్నారు. ఆయన్ని ఓ పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారని అన్నారు. ఐశ్వర్యా రజనీ కాంత్‌గారు పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో ఈ మూవీలో రజనీకాంత్‌గారి పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తిచేశారని , త్వరలోనే మరిన్ని విషయాలను తెలియజేస్తామన్నారు.


# మలయాళంలోకి అడుగుపెట్టిన మైత్రీ మూవీ మేకర్స్....

స్టార్ హీరోలతో అనేక బ్లాక్‌బస్టర్లను అందించిన టాలీవుడ్‌లోని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఇపుడు మలయాళంలోకి అడుగుపెట్టింది.. మిన్నల్ మురళి, తల్లుమల,2018 చిత్రాలతో వరుస విజయాలు సాధించిన మలయాళ స్టార్ టోవినోద థామస్‌తో నడికర్ తికం అనే భారీ బడ్జెట చిత్రాన్ని నిర్మించనుంది... సంచలన విజయం సాధించిన డ్రైవింగ్ లైసెన్స్‌ను రూపొందించిన లాల్ జూనియర్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ తమ మొదటి



మలయాళ చిత్రాన్ని గాడ్‌స్పీడ్‌తో కలిసి నిర్మించనుంది.. నవీన్‌యెర్నేని,, వై.రవిశంకర్, అల్లన్ అంటోని, అనూప్ వేణుగోపాల్ ఈచిత్రానికి నిర్మాతలు. ముహూర్తం వేడుక బుధవారం ఘనంగా జరిగింది.. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడ ఇవాళ కొచిచలో ప్రారంభమైంది.. ఈసినిమాను 120 రోజులపాటు వివిధ లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. ఇందులో టోవినో థామస్ అనేక సవాళ్లతోకూడిన సూపర్‌స్టార్ డేవిడ్ పడిక్కల్ పాత్రను పోషిస్తున్నారు. సౌబిన్ షాహిర్ బాల పాత్రలో కన్పించనుండగా, భావన కథానాయికగా నటిస్తోంది.

# 'మహావీరుడు'కు మాస్‌మహారాజా వాయిస్ ఓవర్



శివ కార్తికేయన్ హీరోగా మండేలా ఫేమ్ మడోన్‌అశ్విన్ దర్శకత్వం వహించిన హిలేరియస్ పొలి టికల్ అండ్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు.. ఈనెల 14న థియేటర్లలో విడుదల కానుంది.. ఆదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రాన్నిశాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మించారు.. విడుదల తేదీ సమీపించటంతో మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు. ఈచిత్రానికి మాస్ మహారాజా రవితేజ వాయిస్ ఓవర్ ఇవ్వనున్నట్టు మేకర్స్ ప్రోమోద్వారా తెలిపారు.. శివకార్తికేయన్ కష్టమైన పరిస్థితిలో ఉన్నపుడు అతను ఏదో ఒక ప్రత్యేక శక్తి నుంచి గైడెన్స్ కోరుతున్నట్టుగా ఆకాశం వైపు చూస్తాడు. అపుడు ఓ పవర్‌లో ధైరమే జయం అంటూ రవితేజ వాయిస్ విన్పించటం ఆసక్తికరంగా ఉంది.. ఈనెల 14 నుంచి మహావీరుడు, ధైర్యమే జయం అని శివకార్తికేయన్ ట్వీట్ చేశారు. భరత్ శంకర్ సంగీతం అందిస్తున్నారు. ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది.

# 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'



రిష్వి తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరోహీరోయిన్లుగా డిఫరెంట్ యాంగిల్ లవ్‌స్టోరీగా కృష్ణగాడు అంటే ఒక రేంజ్ సినిమా రూపొందుతోంది.. సరికొత్త కథ, కథనంతో నేటితరం ఆడియెన్స్ కోరుకునే అన్ని అంశాలు పొందుపరుస్తున్నట్టుగా ఈసినిమాను గ్రాండ్‌గా తెరకెక్కిస్తున్నారు.. శ్రీ తేజస్ ప్రొడక్షన్ ప్రై.లి బ్యానర్‌పై పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ, పిఎన్‌కే శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రాజేష్ దొండపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు..ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఆగస్టు 4న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమాయూత్ ఆడియెన్స్ మెప్పు పొందుతుందని నమ్మకంగా ఉన్నారు మేకర్స్.. రియాలిటీకి దగ్గరగా ఉండే కథతో రాబోతున్న ఈసినిమాలోకామెడీ, రొమాన్స్, యాక్షన్ అన్ని జానర్లను టచ్ చేయబోతున్నారు. పల్లెటూరి వాతావరణాన్ని చూపిస్తూ యువ హృదయాల మనసు దోచేలా ఈ మూవీలోని సన్నివేశాలు ఉండనున్నాయని తెలిసింది.




# 'ఖుషి' నుంచి 'ఆరాధ్య' గీతం

డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న చిత్రం ఖుషి.. ఇప్పటికే ఈసినిమాపై మంచి హైప్ ఏర్పడింది.. ఫస్ట్‌సింగిల్ నా రోజా నువ్వే... అంటూ ప్రేమికులం దరినీ కట్టిపడేశారు. ఇపుడు ఈచిత్రం నుంచి రెండో పాటను విడుదల చేశారు. ఆరాధ్య అంటూ సాగే ఈప పాట ఇపుడు ప్రేమికుల గీతంగా నిలిచిపోయేలా ఉంది.. ఆరాధ్య అంటూ సాగే ఈపాటను శివ నిర్వాణ తెలుగులోరాయగా, తమిళంలో మదన్‌కార్కి సాహిత్యం అందించారు.



తెలుగు, తమిళంలో సిద్ శ్రీరామ్, చిన్మయి ఆలపించారు. ఈ పాటలో సమంత, విజయ్ దేవరకొండ కెమిస్ట్రీ మరింతగా హైలెట్ అవుతుంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రంలోని పాటకు మ్యూజిక్ లవర్స్ అంతా ఫిదా కానున్నారు. సెప్టెంబర్ 1న ఈసినిమాను తెలుగులో పాటు తమిళ, మలయళ, కన్నడ, హిందీ భాషల్లో ఈసినిమాను విడుదల చేయబోతున్నారు.

# 'హరోం హర' ఉడిపి షెడ్యూల్ ప్రారంభం



హీరో సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం 'హరోం హర'. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వార దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మ ణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్నారు. సుధీర్‌బాబు బర్త్‌డే కానుకగా విడుదలైన హరోం హర ఫస్ట్ ట్రిగ్గర్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈచిత్రం కీలక షెడ్యూల్ తాజాగా ఉడిపిలో ప్రారంభమైం ది.. 30 రోజులపాటు జరిగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో ఉడిపి పరిసరాల్లో చిత్రంలోని కీలక సన్నివేశా లను చిత్రీకరించనున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 22న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదలకానుంది.

# 'బేబీ' మాస్‌కు కనెక్ట్ అవుతుంది

**ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్‌అశ్విన్ నటించిన చిత్రం బేబీ..మాస్ మూవీమేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు. సాయిరాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం జూలై 14న విడుదల కానుంది.. ఈక్రమంలో హీరో ఆనంద్ దేవరకొండ మీడియాతో మాట్లాడారు.ఆయన మాటల్లోనే..**

ఇప్పటి వరకు పక్కింటి అబ్బాయిలా కన్పించే సినిమాలుచేశాను.. కానీ మొదటిసారి ఓ వైడ్ రేంజ్ ఆడియెన్స్‌ను పలకరించే సినిమాతో వస్తున్నాం.. ప్రీమియర్‌షోలు కూడ హౌస్‌ఫుల్ అవుతున్నాయి .. బేబీ అనేది నా బెస్ట్ జర్నీ ..సెట్‌ను, షూటింగ్‌ను మిస్ అవుతున్నాను. ఈ పాత్రను పోషించగలను అని నాలో నమ్మకాన్ని సాయి రాజేష్ అన్నీ నింపారు. నా కెరీర్‌లో బేబీ ఎప్పటికి నిలిచిపోతుంది.

ప్రేమలో సంతోషం, బాధ అన్నీ ఉంటాయి.. ఆ ఎమోషన్స్ బాగా చూపించాం.. వాటికి ఆడియెన్స్ కూడ కనెక్ట్ అవుతారు. ట్రైలర్‌లో చూపించిన ఎమోషన్‌కంటే సినిమాలో మరో యాభై శాతం ఎక్కువే ఉంటుంది.. థియేటర్లో అందరూ తప్పకుండా ఎంజాయ్‌చేస్తారు. తొలిప్రేమ ఎప్పటికీ ఓ అందమైన అనుభూతి, తొలిప్రేమ అనేది పైపైన అందాన్ని చూసి పుడుతుంది... కానీ మెల్లిమెల్లిగా ప్రేమ అర్థాన్ని తెలుసుకుంటారు. దాన్నే ఈసినిమాలో చక్కగా చూపించాం.. నేను బాయ్స్ బోర్డింగ్ స్కూల్ లోనేచదివాను.. బయటకు వచ్చాక అమ్మాయిలతో మాట్లాడేందుకు రెండేళ్లు పట్టింది. తొలిప్రేమ అనేది ఎప్పటికీ అలాగే ఉండిపోతుంది.. సక్సెస్ అయినా, ఫెయిల్ అయినా కూడ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ప్రేమదేశం సినిమాకు బేబీ సినిమాకు ఎలాంటి సంబంధం ఉండదు.. చాలా కొత్తగా ఉంటుంది. ఫీల్‌వైజ్ చూస్తే మాత్రం ప్రేమిస్తే, 7జీ బృందావనం కాలనీ స్టైల్లో ఉంటుం ది.. ఈసినిమాలోకి ముందుగా నేను వచ్చాను.. ఆ తర్వాత వైష్ణవి, విరాజ్‌లు వచ్చారు. స్కూల పిల్లాడిలా కన్పించేందుకు కష్టపడలేదు.. కానీ డబ్బింగ్ చెప్పేటైంలో కష్టపడాల్సి వచ్చింది.. పిల్లాడిలా అన్పించేందుకు వాయిస్ తగ్గించి మాట్లాడాల్సివచ్చింది.. ఈసినిమాకు యూత్ అంతా కనెక్ట్ అవుతారు.. మాస్ జనాలకు కూడ కనెక్ట్ అవుతుంది.. ఈ కాన్సెప్ట్ మాస్‌కు కనెక్ట్ అవుతుంది..ఈ పాత్ర కోసం ఆటో నడపటం నేర్చుకున్నాను.. ఇందులో ఆరు పాటలుంటాయి. నాకుప్రతిపాట ఇష్టమే.. సురేష్‌గారు రాసిన నాలుగు పాటలు, వాటి లిరిక్స్ అద్భుతంగా ఉంటాయి.



# 'మిస్టర్ ప్రెగ్నెంట్' రిలీజ్‌కు రెడీ



బిగ్‌బాస్ ఫేం యంగ్ హీరో సయ్యద్ సోహైల్ హీరోగా కొత్త సినిమా మిస్టర్ ప్రెగ్నెంట్.. రూపా కొడవాయుర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌లో అన్నపరెడ్డి అప్పిరెడ్డి, రవిరెడ్డి సజ్జల నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని నూతన దర్శకుడు శ్రీనివాస్ వింజనంపాటి రూపొందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచే సుకుని ఈచిత్రం ఆగస్టు 18న విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రంలో హీరోప్రెగ్నెంట్‌గా కన్పించనున్నాడు.తెలుగు తెరపై కొత్త తరహా ప్రయత్నంగా చెప్పుకోవచ్చు.. అవుట్‌పుట్ విషయంలో యూనిట్ సంతృప్తిగా ఉంది.. ఈచిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నారు.

# వ్యాపారాభివృద్ధి కోసం యాప్..



వ్యాపారానికి వినియోగదారులే పట్టుగొమ్మలు. అలాంటి వినియోగదారుల్ని ఆకట్టుకోవడానికి కొనుగోళ్లపై డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్.. వంటి తాయిలాలు అందిస్తుంటాయి వివిధ సంస్థలు. అయితే ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం, కస్టమర్లను పెంచుకోవడం.. పేరుమోసిన వ్యాపార సంస్థలకు పెద్ద విషయం కాకపోవచ్చు. కానీ మధ్యస్థ, చిన్న తరహా వ్యాపారులకు తమ వ్యాపారాభివృద్ధికి తగిన సదుపాయాలు, మార్కెటింగ్ టెక్నాలీ వంటివి అందుబాటులో ఉండకపోవచ్చు. క్షేత్రస్థాయిలో ఉన్న ఈ సమస్యల్ని అర్థం చేసుకున్నారు హైదరాబాద్‌కు చెందిన శ్రీదేవిరెడ్డి. వీటికి పరిష్కారంగా తన బృందంతో కలిసి ఓ యాప్‌ను అభివృద్ధి చేశారామె. దీని సహాయంతో మర్చంట్- కస్టమర్ రిలేషన్‌షిప్‌ను పెంచుతూనే. మధ్య-చిన్న తరహా వ్యాపారులు తమ వ్యాపారాల్ని అభివృద్ధి చేసుకోవడంలో పరోక్షంగా సహాయపడుతున్నారామె. ఈ క్రమంలో తన బిజినెస్ జర్నీ గురించి తెలుసుకుందాం.

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే! యుఎస్‌లో ఎంబిఎ చదివాను. ఆపై మాస్టర్స్ చేసి.. 13 ఏళ్ల పాటు ఐటీ రంగంలో వివిధ హోదాల్లో పనిచేశాను. వ్యాపారం చేయాలన్నది నా చిన్ననాటి కల! ఈ మక్కువే నన్ను యూఎస్‌నుంచి తిరిగి ఇండియాకు రప్పించింది.

**వాళ్ల ఇబ్బందులు చూశా....** యుఎస్ నుంచి తిరిగొచ్చాక రిటైల్ బిజినెస్ చేశాను. ఈ క్రమంలో చాలామంది మధ్య స్థాయి రిటైల్ వ్యాపారులు మార్కెటింగ్ చేసే క్రమంలో, కస్టమర్లను చేరుకునే విషయంలో పలు సవాళ్లు ఎదుర్కోవడం నేను గుర్తించాను వాళ్ల ఇబ్బందులు చూశాక మార్కెటింగ్ టెక్నాలజీని సులభతరం చేయాలనిపించింది. ఇదే 'జితారా యాప్'కు తెరతీసేలా చేసింది. 2021లో ఈ యాప్‌ను ప్రారంభించా. ఇదొక లాయల్టీ స్టార్టప్. కస్టమర్లకు రివార్డులు అందించే ప్రక్రియ ద్వారా మధ్యస్థ-చిన్న తరహా వ్యాపారులు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంలో మా యాఫ్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో మా యాప్‌లో సభ్యులైన మర్చంట్స్ వద్ద ఓ క్యూఆర్‌కోడ్ అందుబాటులో ఉంటుంది. అదే మర్చంట్స్‌తో వారి కస్టమర్స్‌ని కలిపి ఉంచుతుంది.

**ఆ లక్ష్యంతోనే...** కస్టమర్ ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో ఏదైనా కొన్నప్పుడు వారికి కొన్ని రివార్డ్ పాయింట్లు అందేలా చూస్తాం. దీంతో పాటే మళ్లీ అదే షాప్‌లో షాపింగ్ చేసి మరో వోచర్ కొనుక్కోవచ్చన్న సందేశమూ వారికి వెళ్తుంది. అలాగే ఆయా సంస్థల అందించే ఆఫర్ల గురించి కూడా తెలియజేస్తాం. తద్వారా కస్టమర్‌ని ఎంగేజ్ చేయగలుగుతున్నాం. ఫలితంగా అటు వ్యాపారులకు లబ్ధి చేకూర్చడంతోపాటు ఇటు కస్టమర్లూ సంతృప్తి పడేలా చేయాలన్నదే మా ప్రయత్నం.

**స్కాన్ చేయడమే తరువాయి....** ప్రస్తుతం మా యాప్‌లో సుమారు 250కి పైగా మర్చంట్స్ సభ్యులుగా ఉన్నారు. జితారా క్యూఆర్ కోడ్‌తో కస్టమర్ పేమెంట్ చేయగానే వారికి రివార్డ్ పాయింట్లు వెళ్లేలా ప్రోగ్రామ్ సెట్ చేశాం. వాటిని తిరిగి ఉపయోగించుకోవాలంటే కస్టమర్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అయితే ఇలా పొందిన పాయింట్లను అదే షాపులో అయితే నేరుగా వాడుకోవచ్చు. ఇతర షాపుల్లో వాడుకోవాలంటే. మా యాప్‌లోకి వెళ్లి.. ఆ పాయింట్లను వోచర్లుగా మార్చుకోవాల్సి ఉంటుంది.

**డ్యాష్‌బోర్డ్'తో....** ఏ రంగమైనా.. అది ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ (వెబ్‌సైట్/యాప్) వ్యాపారమైనా.. ఒకటి కంటే ఎక్కువ బ్రాంచీలున్న వ్యాపార సంస్థలను మే టార్గెట్ చేస్తాం. బిజినెస్ సైజ్‌ను బట్టి మా క్యూఆర్ కోడ్ పొందిన మర్చంట్స్ నెలనెలా సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు యాడ్స్, వోచర్ లిస్టింగ్ ద్వారా మాకు ఆదాయం వస్తుంది. అలాగే కొనుగోళ్లు, కస్టమర్ రిటెన్షన్‌ని పెంచడంలో మర్చంట్‌కి మేమిచ్చే డ్యాష్‌బోర్డ్ కీలకపాత్ర పోషిస్తుంది. దీని సహాయంతోనే మా వద్ద వినియోగదారులకు సంబంధించిన సమాచారాన్ని పొందుపరుస్తాం. అలాగే ఆన్‌లైన్ క్యాంపెయిన్ చేసుకోవడానికీ ఇది ఉపాయెగపడుతుంది. ఇక సంబంధిత మర్చంట్ తరుపున కస్టమర్లకు వివిధ సందేశాలన్నీ వాట్సాప్‌లోనే పంపిస్తాం. అలాగే వాట్సాప్ ద్వారా ఉత్పత్తుల విక్రయానికి అవసరమయ్యే క్యాటలాగ్‌ను కూడా రూపొందించి ఇస్తాం. వాట్సాప్‌లో వచ్చిన ఆర్డర్స్‌నీ ట్రాక్ చేసి చూపిస్తాం.

**కష్టమనుకోవద్దు...** ఏ వ్యాపారంలోనైనా తొందర పనికి రాదు. చిన్న లక్ష్యాలు నిర్దేశించుకొని ఓపిగ్గా వాటిని చేరుకున్నప్పుడే సక్సెస్ సాధించగలం. అలాగే ఎవరేమన్నా పట్టించుకోకుండా ముందుకెల్లే ధైర్యం ఉన్నప్పుడే ఈ రంగంలో రాణించగలం. కష్టమనుకుంటే ఏదైనా కష్టమే. సానుకూల దృక్పథంతో ప్రారంభిస్తే ఎంత కష్టమైన పనైనా సులభంగా పూర్తి చేయచ్చు. ఎవరో రావాలి ప్రోత్సహించాలి.అని కాకుండా మనమే ధైర్యంగా ముందడుగు వేయగలిగినప్పుడు తప్పకుండా విజయం సాధఙంరగలం. ❑

# అమ్మాయి కాదు.. సాంకేతిక మాయ



'ఒకే గూగుల్ అనగానే కావాల్సిన సమాచారం దొరికేయడం.. డ్రైవర్ లేని కార్లు.. చాట్‌బోట్లు.. ఏఐ ప్రతిరూపాలే! ఇన్‌ఫ్లుయెన్సర్ల రూపంలోనూ కృత్రిమ మేధ మనకు పరిచయం అయ్యింది. తాజాగా వార్తలూ చెప్పడానికి సిద్ధమైందని తెలుసా? ఏ విదేశంలోనో కాదు.. మన దేశంలోనే ! కాటన్ చీరలో.. నుదుటన బొట్టు, చెవులకు జుంకీలతో అచ్చమైన భారతీయ వనితకు ప్రతిరూపంలా ఉంది కదూ.. ఒడిశాలోని ఒక మీడియా సంస్థ యాంకర్ తను. పేరు లిసా. అయితే ఈమెకు ప్రాణమే లేదు. ఈ మాటే ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. లిసా.. కృత్రిమ మహిళా యాంకర్. ఏఐ సాంకేతికతను ఉపయోగించి ఈ యాంకరమ్మను సృష్టించారు. అచ్చమైన అమ్మాయిలాగా కనిపిస్తూ వార్తలను గడగడా చెప్పేస్తోంది లిసా. వాస్తవానికి ఈ ఏఐ న్యూస్ యాంకర్‌కు దేశంలోని అన్ని భాషలు వచ్చు!కానీ ప్రస్తుతానికి ఒడియా, ఇంగ్లీష్ భాషలపైనే దృష్టిపెట్టామటోంది ఆ మీడియా సంస్థ యాజమాన్యం. లిసా నిజమైన మనిషి కాదు. సాంకేతిక మాయ అని తెలియగానే నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. నిపుణులేమో దేశ జర్నలిజం చరిత్రలో ఇదో అద్భుతం. కృత్రిమ మేధను అందిపుచ్చుకోవడంలో మైలురాయి'అని ప్రశంసిస్తున్నారు. ముఖకవళికలు హావభావాలు, భావోద్వేగాలను కచ్చితంగా పాటించగలగడమే కాదు. రియల్ టైమ్‌లో యూజర్ల ప్రశ్నలకు సమాధానాలివ్వడం, తాజా కబుర్లను వెంటనే ఇవ్వగలగడం తన ప్రత్యేకత అన్నట్టూ లిసాకి సోషల్‌మీడియాలో ఖాతాలూ ప్రారంభించారట. ❑

# అందమైన రంగు రాళ్ల నగలు




ఎన్ని రకాల నగల డిజైన్లను చూసినా.. మెప్పించే మరో రకం కోసం వేచి చూడటం అమ్మాయిలకు అలవాటు. అందులోనూ ఫ్యాషన్ రుచి తెలిసినవారు ఈ విషయంలో ఓ అడుగు ముందే ఉంటారు. అలాంటి వారికోసమే ఈ రంగు రాళ్ల నగలు బంగారంతో చేసినవీ, వెండిపూతపూసినవీ.. అచ్చమైన వాటి ఆకృతితోనే అందంగా గొలుసుతో పాటూ గుచ్చినవీ ఎన్నెన్నో ఇప్పుడు సందడి చేస్తున్నాయి. ఆధునిక వస్త్రశైలి మీదకూ, ఫ్యూజన్ స్టైల్స్‌కూ జతగా ధరిస్తే మగువల మోముని మెరిపించడం ఖాయం. మీరూ చేసేయండి.













# పొట్లకాయ కట్‌లెట్



**కావలసిన పదార్థాలు :** లేతపొట్ల కాయ-1, బంగాళ దుంపలు-3, (మీడియం సైజువి), తరిగిన పిచ్చి మిర్చి-2, వెలుల్లిరెబ్బలు -3 (మెత్తగా చేయాలి), ఉల్లి తరుగు-పావు కప్పు, పసుపు-పావుటీ స్పూను, ఉప్పు- తగినంత, నూనె- డీప్ ఫ్రైకి సరిపడా, బియ్యప్పండి - కొద్దిగా.

**తయారు చేయు విధానం :** పొట్లకాయను శుభ్రంగా కడిగి, పెద్ద సైజు చక్రాలుగా తరగాలి (గింజలు తీసేయాలి) • ఉడికించి, తొక్క తీసేసిన బంగాళ దుంపలు ముద్దలా అయ్యేలా చేతితో మెదపాలి • స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, ఉల్లి తరుగు, మెత్తగా చేసిన వెల్లుల్లి రేకలు వేసి ఉల్లి తరుగు మెత్తపడే వరకు వేయించాలి. • బంగాళ దుపం ముద్ద, తరిగిన పిచ్చుమిర్చి, పసుపు, ఉప్పు జతచేసి బాగా వేయించి దింపేయాలి. • ఈ మిశ్రమాన్ని పొట్లకాయ చక్రాలలో స్టఫ్ చేయాలి. •సౌ మీద బాణలిలో కొద్దిగా నూనె వేసి కాచాలి. • స్టఫ్ ఏసిన చక్రాలను పొడి బియ్యప్పిండిలో పొర్లించి, కాగిన నూనెలో వేసి (డీప్ ఫ్రైకాదు) రెండు వైపులా దోరగా కాల్చి ప్లేట్‌లోకి తీసు కోవాలి. • టొమా టో సాస్ లేదా చిల్లీ స్టావ్ అందించాలి. ❑

**చెలి చిట్కా**

గోధుమ పిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగి పాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# రోగనిరోధకతకు వరం ఆపిల్..



**యాపిల్‌లో** యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో దాదాపుగా 7500 రకాలున్నాయట. దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా.. యాపిల్‌లో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, పీచు ఉంటాయి. కొవ్వులు, సోడియం అస్సలుండవు. పొటాషియం, నియాసిన్, ఫోలేట్స్, థయామిన్ ఖనిజాలతోపాటు విటమిన్లు, ఎ,సి,ఇ,కె ఉంటాయి. దీంట్లోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ను నిరోదిస్తాయి. సహజ చక్కెరలు (గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్) తక్షణ శక్తిని అందిస్తాయి. అందుకే ఆకలిగా అనిపించినప్పుడు ఓ యాపిల్ తింటే సరి. ఎర్రటి పండులో ఇనుము ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ శాతాన్ని పెంచి రక్తహీనత రానీయదు. ఎర్ర రక్తకణాల సంఖ్యను నియంత్రించడంతో పాటు శరీరంలోని అవయవాలకు ప్రాణ వాయువు సరిగ్గా అందేలా చూస్తుంది. ఈ పండులో రోగనిరోధకతను పెంచే విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువ. అలాగే ప్రొటీన్లు కూడా ఇవి ఇమ్యూనిటీని పెంచి శరీరం రోగాల బారిన పడకుండా కాపాడతాయి. దీంట్లో పీచు ఎక్కువని తెలుసు కదా. దీన్ని రోజూ తీసుకుంటే మలబద్ధకం సమస్య ఉండదు. అంతేకాదు శరీరంలోని మలినాలు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ సమస్యలూ తగ్గు ముఖం పడతాయి. విటమిన్ ఏ కంటి చూపు మెరుగ్గా ఉండేలా చేస్తుంది. అంతేకాదు దీన్ని తింటే బరువు నియంత్రణలో ఉంటుంది. ❑

# విపరీత భయం.. మాటలతో నయం

**ప్రశ్న:** మా పదేళ్ళ పాప విపరీతంగా భయపడుతున్నది. ఆందోళనకు గురై విచిత్రంగా ప్రవర్తిస్తున్నది. కళ్ళు తేలేసి పిచ్చి చూపులు చూస్తుంది. శ్వాస అందని దానిలా ఆయాస పడుతుంది. ఐదు, పది నిమిషాలలో మామూలు స్థితికి వస్తుంది. రోజులో ఐదారు సార్లు ఇలా ప్రవర్తిస్తుంది. కారణం అడిగితే చెప్పలేకపోతున్నది. ఆమె మెదడు, నాడీ వ్యవస్థలో ఏదైనా లోపం ఉండవచ్చని అనుమానించి చెన్నైలో పేరున్న ఆసుపత్రికి తీసుకెళ్ళాము. అక్కడ అన్ని పరీక్షలు చేసి శారీరకంగా లోపం లేదని, ఇది మానసిక సమస్య అయి ఉంటుందని చెప్పారు. వివిధ రకాల పరీక్షలకోసం 70వేల వరకు ఖర్చు అయ్యింది. అలాగే వ్యాధి వచ్చినవాడు వెర్రివాడు అన్నట్టు ఇరుగుపొరుగు వారి మాటలు విని మంత్రాలు, తంత్రాలకు మరో 30 వేలు ఖర్చు చేశాము. ఆఖరికి ఒక సైకియాట్రిస్టు వద్దకు వెళితే ఆయన పరిశీలించి విపరీత భయాందోళనలకు గురవుతున్నదని తెలిపారు. కొందరిలో భయాందోళనవల్ల ప్యానిక్ డిజార్డర్ తలెత్తుతుందని తెలిపారు. ఆందోళన తగ్గడానికి ఒక మాత్ర రాసిచ్చారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహా ఇచ్చారు. ఇంటికి వచ్చిన తరువాత ఎంత అడిగినా తన భయానికి కారణం చెప్పలేదు. ఆమె స్నేహితులను ఆరా తీస్తే అసలు విషయం తెలిసింది. వారి క్లాస్ టీచరు రోజు అందరిని చితక బాదుతుందని తెలిపారు. మా పాప ఒక్కోసారి దెబ్బలకు భయపడివణికి పోతుందని చెప్పారు. ఆ మధ్య పాప క్రిందపడి చేయిమణి కట్టువద్ద దెబ్బతగిలింది. బాగా నొప్పి వేస్తుంటే డాక్టరు చికిత్స చేసి అక్కడ బ్యాండేజి కట్టి పంపించారు. టీచర్లు చూసు కోకుండా దెబ్బపైనే బెత్తంతో కొట్టిందట. పాప విపరీతంగా నొప్పి వేయడంతో వెక్కి వెక్కి ఏడ్చిందట మరొక రోజు టీచరు ఒక అబ్బాయిని కొట్టినపుడు అతని వేలు చిట్లిపోయి రక్తం కారిందట. అది చూసిన అమ్మాయి వణికిపోయిదట. అప్పుడప్పుడు టీచర్ కొడుతుందని ఇంటిలో చెప్పినా మేము సరిగా పట్టించుకోలేదు. సహజంగా పిల్లలు చెప్పిన మాట వినకపోయినా, సరిగా చదవక పోయినా టీచర్లు కొడుతుంటారు. అలాగే మా పాపు టీచరు కొట్టి ఉంటుందని సరి పెట్టుకున్నాము. ఇప్పుడు ఆ టీచరు నిర్వాకంపై స్కూలు యాజమాన్యానికి ఫిర్యాదు చేయాలా! వద్దా? అని ఆలోచిస్తున్నాము. ఫిర్యాదుచేస్తే ఆమె మరింత కక్షపెంచుకుంటుందని భయపడుతున్నాము. కాబట్టి దీనిపై మాకు మార్గ దర్శనం చేయండి.కాగా సైకాలజిస్టు కౌన్సెలింగ్ చేస్తే భయం తగ్గుతుందా అన్న అనుమానం ఉంది. మేము చెప్పిన మాట లేక సైకాలజిస్టు కూడా చెపుతారు? అలాంటప్పుడు మా మాటలు వినని పాప సైకాలజిస్టు మాటలు విని ఎలా మారుతుందో అర్థం కావడం లేదు. కాబట్టి ఈ మానసిక సమస్య మీద మాకు సరైన అవగాహన కల్పించండి. **- ఒక సోదరి, కర్నూలు**



**జవాబు :** అమ్మా మీ అమ్మాయి విపరీత భయాందోళనలకు గురవతున్నదని అర్థమవుతున్నది. ఇలా భయాందోళనల వల్ల చాలా తక్కువ మందిలో ప్యానిక్ డిజార్డర్ తలెత్తుతుంటుంది దీనికి భయాందోళన రుగ్మతగా చెప్పవచ్చు. ఒక విధంగా చెప్పాలంటే దీనికి తీవ్రమైన ఒత్తిడి సమస్యగా చూడవచ్చు. అతి తక్కువ మందిలో ఒత్తిడి ఎక్కువయినప్పుడు ఇలాంటి సమస్యలు వస్తాయి. అయితే సహజంగా ఒత్తిడి పెరిగినప్పుడు శ్వాస సమస్యలు రావడం చేతులు, కాళ్ళు చెమట పట్టడం, పెదాలు తడారిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. కొందరిలో ఒత్తిడి డిప్రెషన్‌కు దారి తీస్తుంది. అతి కొద్ది మందిలో ఒత్తిడి వల్ల వాంతులు విరేచనాలు కూడ అవుతుంటాయి. తలనొప్పి, ఒంటి నొప్పులు కూడ కొందరిలో వస్తుంటాయి. కొన్ని ఒత్తిడి లక్షణాలను మనవారు దిష్టిదోషంగా భావించి దిష్టి తీస్తుంటారు. దిష్టి తీయగానే చాల మంది స్వస్తత పొందుతుంటారు. సహజంగా ఉపశమనం పొందితే ఒత్తిడి తగ్గిపోతుంది. ఒత్తిడికి గురైన సమయంలో ఇష్టమైన వారితో గడపినా మనసు డైవర్ట్ అయినా, శారీరక వ్యాయామం చేసిన ఉపశమనం కలుగుతుంది. మనలో ప్రతికూల భావాలు, స్పందనలు కలిగినపుడు ఒత్తిడికి కారణమైన అడ్రినలిన్, కార్టిసాల్, ఇతర హార్మోన్లు విడుదల అవుతాయి. రక్తంలో కలిసిన ఆ రసాయనాలు జీవ రసాయన చర్యల ద్వారా (మెటబాలిజం) బయటికి వెళ్ళిపోతాయి. ఉపశమనం, సంతోషం, ఆనందం కలిగించే పరిసరాలు కల్పిస్తే సానుకూల రసాయనాలు విడుదలై ఒత్తిడి కలిగించే రసాయనాలు ప్రభావం తగ్గిస్తాయి. ఆత్మ విశ్వాసం, ధైర్యం, తట్టుకునే శక్తి వాస్తవిక దృక్పథం ఉన్న వారిలో ఒత్తిడి స్థాయి స్వల్పంగా ఉంటుంది. చాలా వరకు వివేకం కల్పించి, ధైర్యం కలిగించే మాటలు చెపితే మనిషిలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. సమస్య నుంచి బయటపడేమార్గాలు సూచిస్తే నమ్మకం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. వాస్తవిక దృక్పథం వల్ల తట్టుకునే శక్తి పెరుగుతుంది. కాబట్టి కౌన్సెలింగ్ సమయంలో సైకాలజిస్టు చెప్పేమాటల ద్వారా ఒత్తిడి సమస్యలు నయమవుతాయి. దీనినే ఒక విధంగా చెప్పాలంటే మాటల చికిత్స అంటారు. దీనిని కొంత శాస్త్రీయ పరిజ్ఞానం, సృజనాత్మక శక్తి, భావవ్యక్తీకరణ నైపుణ్యం అవసరం ఉంటుంది. కాబట్టి అందరి మాటలు ఒకేలా పనిచేస్తాయని చెప్పలేము. ఇక మీ అమ్మాయిని టీచర్ ఎక్కువగా కొడుతున్న విషయం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళడం మంచిది. కొందరు టీచర్ల నైపుణ్యాలు, ఓర్పు, సహనం లేకపోవడం వల్ల పిల్లలను తీవ్రంగా బాదుతుంటారు అలాంటి వారికి కూడ కౌన్సెలింగ్, శిక్షణ చాల అవసరం. ❑



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

వ్యధ

# మహిమలు కోరని మమతలు

ఆధ్యాత్మికం

**లౌకికపరమైన** కోరికతో గాని, ఆధ్యాత్మికపరంగా కాని సాయిబాబాను చేరిన వారెందరో ఉన్నారు. ఈ రెంటికి భిన్నంగా వ్రేళ్ళమీద లెక్కింప కల్గినటువంటి వారున్నా లేకపోలేదు. ఉదాహరణ: గణపతిరావు కోతే పాటిల్ శ్రీమతి బయాజీబాయి కుమారుడు తాత్యాకోతే పాటిల్. తన బాల్యం నుండి సాయిబాబాతో మమతానుబంధం ఉండేది. సాయి దృష్టిలో బయజా అక్క (సోదరి), తాత్యా సోదరి కుమారుడు. షిరిడీలో ఎవరికీ లేనంత స్వేచ్ఛ సాయిపైనున్నాయి అతనికి, కోరికలు కోరినట్టు కానరాదు. సాయిబాబాతో తన బాల్యం నుండి నిద్రించేవారు ద్వారకామాయిలో. సాయి తాత్యాలు మేనమామ, మనల్లుని వలె ప్రవర్తించేవారు. షిరిడీలోని భక్తులు అనేక పనులను తాత్యా ద్వారా చేయించేవారు. తాత్యాతోనే చావడి ఉత్సవం అన్నట్లుండేది. సాయి భుజంపై జలతారు శాలువా వేసి చావడికి తీసుకుపోయేవాడు తాత్యా ఒక చేతితో సాయి ఎడమ చేతిని, మరోచేతితో లాంతరు పట్టుకుని, చావడిలో మొదట తాత్యా చిలుంపీల్చిన తరవాతనే సాయి పీల్చేవారు. నన్ను కనిపెట్టుకొని ఉండు, నీ ఇష్టమొచ్చిన చోటుకు వెళ్ళు. కానీ, రాత్రి ఏదో వేళలో ఒకసారి వచ్చి, నా గురించి విచారించు అనే వారు తాత్యతో సాయి. ఎంతటి ప్రేమ వారిది. ఆ లోకనాథుని గూర్చి రాత్రి వచ్చి విచారించవలసిన పని



ఏమిటి? సాయి సామాన్య మానవునిలా నటించటంతప్ప. సాయిబాబా షిరిడి విడచి వెళ్లిపోతుంటే, బుజ్జగించి మరల షిరిడీలో ఉంచటం, సాయిచేత పాత కఫ్నీని మార్పించి కొత్త కఫ్నీని ధరింప చేయటం. సాయికి విపరీతమైన కోపం వచ్చేటప్పుడు శాంతపరచటం, ఇలాంటి ఎన్నో చేయగల ఏకైక వ్యక్తి తాత్యా. సాయిని సాయిగానే ప్రేమించే వాడు. మేనల్లుడు కూడా తక్కువ తిన్నాడా! అంతకు రెట్టింపు కోపం ప్రదర్శించే వాడు. సాయిబాబాను దైవంగా కాదు, మమతానురాగాలుగల వ్యక్తిగా ఒక్కక్షణం ఆయనను వీక్షిద్దాం! అంతటి ప్రేమమూర్తి తన మేనల్లుని కోసం తన జీవితాన్ని తృణ ప్రాయంగా వదులుకున్నాడు! మానవప్రేమ ఎలా ఉండగలదో సాయి చూపాడు. సాయి భౌతికంగా కనుమరుగైనా, సాయి భక్తులకు సేవచేస్తూ తాత్యా మార్చి 12, 1945న సాయికి చేరువైనాడు.

**- యం.పి.సాయినాథ్**




# ₹ 2,900 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శంకుస్థాపన

**గురువారం, 13 జులై 2023 | 11:30 గం.ల.కు | తారక రామ స్టేడియం, తిరుపతి**

## నాయుడుపేట – తూర్పు కనుపూర్ సెక్షన్

(పొడవు: 35 కి.మీ., **NH-71** | వ్యయం: ₹ 1399 కోట్లు)

## చిల్లకూరు క్రాస్ – కృష్ణపట్నం పోర్ట్ సౌత్ గేట్ సెక్షన్ వయా తూర్పు కనుపూర్

(పొడవు: 36 కి.మీ., **NH-516 W** | వ్యయం: ₹ 909 కోట్లు)

## తమ్మినపట్నం – నారికెళ్లపల్లె సెక్షన్ మరియు ఇపూరు నుండి కృష్ణపట్నం పోర్ట్ వరకు డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు పొడిగింపు

(పొడవు: 16 కి.మీ., **NH-516W & NH-67** | వ్యయం: ₹ 610 కోట్లు)

- కృష్ణపట్నం పోర్టుకు అంతరాయంలేని మరియు సురక్షితమైన అనుసంధానం
- నేషనల్ మాస్టర్ ప్లాన్ నోడ్లకు, ఇండస్ట్రియల్ నోడ్లకు మరియు నెల్లూరు SEZ కు వేగవంతమైన అనుసంధానం
- తిరుపతిలో గల శ్రీ బాలాజీ క్షేత్రము మరియు శ్రీ కాళహస్తిలో గల శివ క్షేత్రము వంటి ధార్మిక ప్రదేశములను సందర్శించే భక్తులకు మరింత సౌకర్యం
- నేలపట్టు పక్షి అభయారణ్యం మరియు శ్రీ హరికోటలోని షార్ వంటి పర్యాటక ప్రదేశములను అనుసంధానించడం ద్వారా పర్యాటక అభివృద్ధి
- పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాల కల్పన.

CBC 37107/15/0020/2324

# నితిన్ గడ్కరి

కేంద్ర మంత్రివర్యులు, రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారులు

**వారి అమృత హస్తాల మీదుగా**

**వీరి ఘనమైన సమక్షంలో**

**జనరల్ (డా.) వి.కె. సింగ్ (రిటైర్డ్)**
కేంద్ర సహాయ మంత్రివర్యులు
రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మరియు పౌర విమానయానం

**దాడిశెట్టి రామలింగేశ్వర రావు**
రహదారులు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

**పార్లమెంటు సభ్యులు**

**బీద మస్తాన్ రావు | వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి | మద్దిల గురుమూర్తి**

www.morth.nic.in | www.facebook.com/MoRTHIndia | www.twitter.com/MoRTHIndia

FASTag
- Saving invaluable time of approx 40 crore hours per year • Saving fuel of approx 35 crore liters per year
- Ecological conservation by producing less carbondioxide of approx 10 lacs ton per year

Use FASTag... and contribute to the nation...

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.